ఆదివారం
గత సాంప్రదాయాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
25-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 175, పేజీలు : 10+4 వెల : 6.50

మద్యంతాగి కారు నడిపిన మహిళా మంత్రి.. రాజీనామా 5లో

జ్ఞానవాపి మసీదులో సర్వేపై 26 దాకా సుప్రీం స్టే

# అమరావతి అందరిదీ..

- పేదల ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం సాధించిన ఘనవిజయం
- ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిఎం జగన్
- రూ. 1,829.57 కోట్లతో నిర్మాణం
- పేదలకు పక్కాగృహాకల్పనలో ఏపి దేశంలోనే ఫస్ట్



సోమవారం గుంటూరు జిల్లా కృష్ణాయపాలెం లేఅవుట్లకు భూమి పూజ చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్ర ఉన్నంత వరకు అమరావతిలో 50.793 మంది పేదలకు ఇళ్ళ నిర్మాణ శంకుస్థాపన ఘట్టం నిలిచి ఉంటుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. పెత్తందారులపై సుదీర్ఘ పోరాటంలో పేదలు సాధించిన ఘన విజయమిద న్నారు. ప్రజలు, న్యాయం, దైవం మన పక్షాన నిలిచార న్నారు. ఎవ్వరెన్ని కుట్రులు, కుతంత్రాలు చేసినా, అనుకున్నట్లుగా అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసామన్నారు. ఇప్పుడు గృహ నిర్మాణ పత్రాలు ఇస్తున్నామ న్నారు. అమరావతి పెత్తందారుల పరం చేయాలనే శక్తులకు అడ్డకట్టపడిందన్నారు. కేవలం చంద్రబాబు బినామీ, ఎక్కడో విదేశాల్లో ఉండే పెట్టుబడుదారులకు, పెత్తందారులకు మాత్రమే సొంతం చేయాలనే ప్రయత్నాలు చెల్లవన్నారు. అమరావతిలో ఆర్-5 జోన్‌లో 50,793మందికి పైగా ఇళ్ల స్థలాలతో పాటు, నిర్మాణ హక్కు కల్పించామన్నారు. రాజధాని నేటి నుంచి సామాజిక అమరావతిగా ఆవరించింద న్నారు. పెత్తందారులపై ప్రభుత్వం వెనుకంజ వేయక పోరాటం చేయడం ద్వారా అమరావతిలో పట్టాలు పంపిణి, ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సాధ్య మైందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పెత్తందా రులపై పేదల విజయానికి చిహ్నంగా సామాజిక అమరావతి ఏర్పడిందన్నారు. ఎపి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఈడబ్ల్యుఎస్ లేఅవుట్లులో రూ.1,829.57 కోట్ల వ్యయంతో ఇళ్లు నిర్మిస్తామన్నారు. 45 సామాజిక మౌలిక వసతుల ప్రాజెక్టులకు గుంటూరు జిల్లాలో కృష్ణాయపాలెం లేఅవుట్ల వద్ద సోమవారం సిఎం జగన్ భూమి చేసారు. ఈ కార్యక్రమా నికి ముందు సిఎం జగన్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి భారీ పైలాన్‌ను ఆవిష్కరించారు. తరువాత గృహనిర్మాణానికి శంకుస్థాపన చేసారు. జగనన్న నమునా ఇంటిని పరిశీలించారు. ఇక్కడ కొంత మంది లబ్దిదారులకు ≫2



## రాష్ట్రమంతటా ముసురు

### పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఉపతల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో కోస్తా, ఉత్తరాంధ్ర, రాయల సీమలో వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని వలన సముద్రంలోను, నదుల్లోను వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలో సాధారణ స్థాయి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల భారీవర్షాలు పడ్డాయి. రాష్ట్రమంతటా ముసురు వాతా వరణం నెలకుంది. పలు ప్రాంతాల్లో నిరవధికంగా ముసురు వాతావరణం ఉంది. సన్నటి జల్లులతో వానలు కురుస్తున్నాయి. మరో వారం పాటు ఈ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. రానున్న 48గంటల్లో కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. రాయలసీమలో ≫2



## ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి

### 9 లక్షల 28వేల 218 క్యూసెక్కుల వరద సముద్రంలోకి

**ధవళేశ్వరం,జులై 24, (ప్రభాతవార్త):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అఖండ గోదావరి వరద ఉధృతి గత నాలుగు రోజులుగా నిలకడగా కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, దుమ్ముగూడెం, భద్రాచలంలో నది నీటి వర్షాలు ప్రస్తుతం నెమ్మదిగా తగ్గుతున్నట్లు ఇక్కడికి సమాచారం అందుతుంది. అయితే ప్రస్తుతం గోదావరి ఎగువ పరవాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా కుండపోత వర్షం కురుస్తోంది. రాబోయే 48 గంటల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న సమయంలో సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు గోదావరికి మరల పెద్ద ఎత్తున వరద వచ్చే సూచనలు ఉన్నాయంటూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి బేసిన్ ఏరియాలో కూడా ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తుండటంతో భద్రాచలంలో ప్రస్తుతం తగ్గుతూ వస్తున్న నది నీటిమట్టం మరో 12 గంటల్లో పెరిగే అవకాశం కనిస్తోంది. గోదావరి ప్రస్తుత వరదల సీజన్ మొదలైన తర్వాత గత 23న ఉదయం 10గంటల సమయంలో 43.60 అడుగులుకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి పెరిగింది. ఈ సీజన్‌లో అత్యధిక నీటిమట్టం ఇదే. ఈ రోజు సోమవారం సాయంత్రం 6గంటలకు 36.8 అడుగులుగా నమోదైంది. సోమవారం ఉదయం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద తొమ్మిది లక్షల 12వేల 324 క్యూసెక్కులు సముద్రంలోకి నేరుగా ప్రవహించింది. సాయంత్రం ఏడుగంటల సమయంలో పదివేలక్యూసెక్కులు పెరిగి 9,28, ≫2

## పోలవరం తొలిదశ పూర్తికి

# రూ.12,911 కోట్లు

### విడుదల చేస్తున్నట్లు రాజ్యసభలో వెల్లడించిన కేంద్రమంత్రి బిశ్వేశ్వర్ తుడు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు తొలి దశలో మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అదనంగా రూ.12,911 కోట్లు విడుదల చేస్తున్నట్లు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. ఇందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం ఆమోదం తెలిపినట్లు తెలిపారు.

రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వ కంగా జవాబు ఇచ్చారు. పోలవం ప్రాజెక్ట్ తొలిదశ కింద చేపట్టిన నిర్మాణాల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేసేందుకు రూ.10,911.15కోట్లు, వరదల కార ణంగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మత్తులు కోసం మరో రూ.రెండువేల కోట్లు విడుదల చేయడానికి తమకు అభ్యంతరం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తెలిపిం దన్నారు.

పోలవరం నిధులకు సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాన్ని సవరిస్తూ కేంద్రమంత్రివర్గం తాజా ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉందని మంత్రి వివరించారు,. పోలవరం తొలిదశలో నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సవరించిన అంచనాల ప్రకారం రూ.17,144 కోట్ల అవసరం ఉంటుందని ఏపీ ప్రభుత్వం గత జూన్ 5న తమకు ప్రతిపాదనలు సమర్పించిందని మంత్రి తెలిపారు. వీటిని త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వం ఆమోదం పొందేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. 2024 జూన్ నాటికి ప్రాజెక్టు నిర్మించాలని తొలుత నిర ్ణయించామన్నారు. 2020, 2022లో వరదల వల్ల నిర్మాణ పనులు ఆలస్యమైనట్లు కేంద్రమంత్రి తెలిపారు.



## పార్లమెంటును కుదిపేస్తున్న మణిపూర్

### మళ్లీ ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ, జులై24:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తుండటంతో ఈ వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనిపై చర్చకు తాము సిద్ధమేనని కేంద్రం ప్రకటించినప్పటికీ చర్చకు ముందే ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు పట్టు బడుతున్నాయి. సోమవారం పార్లమెంట్ సమావే శాలు ప్రారంభం కాగానే విపక్ష పార్టీలు లోక్‌సభలో ప్లకార్డులతో దర్శనమిచ్చాయి. ఇండియా ఫర్ మణిపుర్, మణిపుర్‌పై ప్రధాని ప్రకటన చేయాలి అంటూ వారు నిరసన వ్యక్తంచేశారు. ఈ ఆందోళ నల మధ్యే ఉభయసభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. రూల్ 176 కింద చర్చ జరపాలని 11 నోటీసులు, రూల్ 267 కింద చర్చ జరపాలని 27 నోటీసులు అందాయని రాజ్యసభ చైర్మన్ జగదీస్ ధన్‌ఖడ్ వెల్లడించారు.

అలాగే పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చెలరేగిన ≫2

## ఇండొనేసియాలో ఘోర ప్రమాదం 5లో

### పడవ బోల్తాపడి 15మంది దుర్మరణం



భారీ వర్షానికి రోడ్డు అప్రోచ్ కొట్టుకుపోయిన దృశ్యం

## ప్రమాదపు అంచుల్లో కల్లేరు వద్ద ఎన్‌హెచ్ 326

### భారీ వర్షానికి కొట్టుకుపోయిన అప్రోచ్

**చింతూరు, జులై 24 ప్రభాతవార్త :** ఎపి-ఒడిశాను కలిపే ఎన్.హెచ్ 326 చింతూరు మండలం కల్లేరు సమీపంలో ప్రమాదపుటంచుల్లో ఉంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఎపి నుండి చింతూరు మండలం కల్లేరు మీదుగా ఒడిశాను కలిపే జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై నుంచి వరద భారీగా పారడంతో రోడ్డు అప్రోచ్ కొట్టుకొని పోవటంతో పాటు రోడ్డు కిందభాగం సైతం కోతకు గురైంది. చింతూరు నుంచి 8 కిలోమీటర్లు ఉండే ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రెండు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఈ రహదారి నిర్మాణ సమయంలో చేసిన చిన్న పొరపాటుకు ప్రతి ఏడాది మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది. రోడ్డు దెబ్బతిన్న ప్రాంతంలో చిన్న కాలువ ఉంది. ఆ కాలువలోకి వచ్చే వరద నీరు పక్కనే ఉన్న శబరి నదిలోకి కలవాల్సి ఉండగా అక్కడ చిన్న కల్వర్టు మాత్రమే నిర్మించారు. వరద నీటి డిచార్జికి కల్వర్టు కెపాసిటి సరిపోక వరదనీరు రోడ్డును ముంచెత్తి మరి శబరి నదిలోకి పారుతుంది. దాంతో రోడ్డు అప్రోచ్‌తో పాటు రోడ్డు సైతం దిబ్బతింటుంది. 2012-13 మధ్యలో ఆ రోడ్డు నిర్మాణ సమయంలోనే భారీ వర్షాలకు ≫2

## సిబిఐ కోర్టులో రహస్య సాక్షి వాంగ్మూలం

### వివేకా హత్యకేసు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ ఓవైపు సాగుతుండగానే మరో వైపు ఈ కేసుకు సంబంధించి గత జూన్ నెల 30వ తేదీన నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని వివ రాలు బయటకు రావడం కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటికే ఈ ఛార్జిషీట్‌లో వివేకా తనయ డాక్టర్ సునీత రెడ్డి, ఆమె సోదరి షర్మిల, సునీత రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డిల వాంగ్మూలం వెలుగు చూడడం తెలిసిందే. దీంతో పాటు వివేకా హత్యకు కడప ఎంపి అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారని సిబిఐ వెల్లడించిన విషయం సైతం వెలుగు చూడడం విదితమే. ఇక తాజాగా సోమవారం నాడు వివేకా హత్య కేసులో రహస్య సాక్షి వాంగ్మూలం బయటకు వచ్చింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ సందర్భంగా రహస్య సాక్షిగా వున్న పులివెందుల వైసిపి నేత కొమ్మ శివ చంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు రహస్య సాక్షిగా చెబుతూ కోర్టుకు సమర్పించారు. ఈఏడాది ఏప్రిల్ 26వతేదీన హైదరాబాద్‌లో సిబిఐ అధికారులకు శివచంద్రా రెడ్డి వాంగ్మూలం ఇచ్చారు. కడప ఎంపిగా అవినాష్‌రెడ్డి పోటీ చేయరని, విజ యమ్మ లేదా షర్మిల పోటీ చేస్తారని వివేకా తనతో చెప్పారని శివచంద్రా రెడ్డి సి బిఐ అధికారులకు ఇచ్చి వాంగ్మూలంలోవుంది. 2018 అక్టో బర్ ఒకటవ తేదీన వివేకా తన ఇంటికి ≫2

# పెరిగిన పన్నుల బాదుడు



సోమవారం చీమకుర్తి బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకష్

### జగన్ హయాంలో ఏ రంగంలోను ప్రజలు సుఖంగా లేరు..

### కలెక్షన్ కింగ్‌గా మారిన సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు

### వర్షంలోనే పర్యటించిన లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాబోయే ఎన్నికల్లో సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తరిమి కొట్టాలని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం పాదయాత్ర నేత నారా లోకేష్ కోరారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో సోమవారం సాయంత్రం జరిగిన పాదయాత్ర బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ పాలనలో అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ ఆరోపించారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలను 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలను మూడుసార్లు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పలు పర్యాయాలు వైఎస్సార్సీ పాలనలో పెంచినట్లు లోకేష్ పేర్కొన్నారు. ఇంటి పన్ను, చెత్తపన్ను తదితర బాదుడే వైఎస్సార్సీ పాలనలో చోటు చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు సంపూర్ణ మద్య పాన నిషేధం అమలు చేస్తానని తెలిపి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని అన్నారు. మహిళలకు మహాశక్తి పథకాన్ని రాబోవు ఎన్నికల అనంతరం టిడిపి అధికారంలోకి రాగానేఅమలు చేస్తామన్నారు.

18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఒక కుటుంబంలో ఎంత మంది ఉన్నా విద్యబోధన చేసే వారికి ఒక్కొక్కరికి రూ.15వేలు, ప్రతి సంవత్సరం ఉచితంగా మూడు గ్యాస్‌సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం తదితరవి అమలు చేయనున్నట్లు నారా లోకేష్ తెలిపారు. అంతే కాకుండా టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షలమందికి ఉద్యోగాలు, డీఎస్సీ ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీ పాలనలో హత్యలు, అత్యాచారాలు అధిక మయ్యాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమ న్నారు. ఎన్నికల ముందు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టేందుకు జగన్ ≫2

## మణిపూర్ పోలీసులకు కొత్త చిక్కులు 5లో



ఇళ్ల నిర్మాణ పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్న సిఎం జగన్

# పెరిగిన పన్నుల బాదుడు

హామీలు ఇచ్చి పంద సంక్షేమ పథకాలను తదుపరి కట్ చేశారని అన్నారు. ముఖ్యంగా తాడిపర్రులో దళిత సీపీ ఆనందరావు వైఎస్సార్సీపీ నేతల ఒత్తిళ్లకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు ఇస్తామన్నారు. అదే విధంగా ఫిట్‌మెంట్ కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. పోలీసు వేతనాల పెండింగ్ వేతనాలు, వారి సమస్యలను కూడా సత్వరమే పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు, రామతీర్థం, గుండ్లకమ్మ ప్రాజెక్టులను సత్వరమే పనులను చేపట్టి ప్రారంభిస్తామన్నారు. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రపంచంలోనే ఫేమస్ అని అన్నారు. ముఖ్యంగా ఆయా గ్రానైట్ సమస్యల వారు నేడు వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాము అధికారంలోకి రాగానే వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రకాశం పంతులు జన్మించిన సంతనూతలపాడు నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేపట్టడం ఒక వరంగా భావిస్తున్నానని అన్నారు. బాబాయిని హత్య చేసి, తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను సీఎం దూరం పెట్టారని అన్నారు. రాష్ట్రంలో వైకాపాలో అవినీతి అధికంగా పెరిగిపోయిందన్నారు. క్యాస్ట్ జగన్ మారిపోయారని అన్నారు. తాను నేటి వరకు 2700 కిలో మీటర్ల పాదయాత్రను 164 రోజుల్లో చేపట్టానని, ఈ పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారంలోకి రాగానే సత్వరమే పరిష్కరిస్తానని అన్నారు. ఆగిపోయిన ఒంగోలు డెయిరిని పునరుద్ధరిస్తామని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జగన్ చేసిందేమి లేదని అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో అభివృద్ధి కన్నా అవినీతే అధికంగా పెరిగిపోయిందన్నారు.

**కలెక్షన్ కింగ్‌గా మారిన ఎమ్మెల్యే సుధాకర్‌బాబు:**

సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు కలెక్షన్ కింగ్‌గా మారిపోయారని మాజీ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. అంతే కాకుండా ప్రతి పనికి డబ్బులను వసూళ్లు చేయడం మరింత దారుణమని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబు నాలుగేళ్ల కాలంలో రూ.50కోట్లకు పైగా దోచుకున్నారని వాపోయారు. గుండ్లకమ్మ, ఇసుక, తదితర వాటిల్లో దోపిడి పెరిగిపోయిందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో తప్పక టిడిపి ఘన విజయంసాధించనున్నట్లు మాజీ మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షంలో కూడా ప్రజలు లోకేష్ పాదయాత్రకు వేలాదిగా తరలివచ్చారు. పలు ప్రాంతాల్లో పాదయాత్రలో లోకేష్‌కు స్వాగతం పలికేందుకు మహిళలు, ప్రజలు పూలతో గజమాలతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బీఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వెనుకబడినట్లు ఆరోపించారు. నియోజకవర్గంలో ఐదు రోజులపాటు నారా లోకేష్ పర్యటన చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. సుబాబుల్, జామాయిల్ రైతులకు వైఎస్సార్సీపీ పాలనలో గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిడిపి పాలనలో అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపు అనంతరం సుబాబుల్, జామాయిల్‌లకు గిట్టుబాటు ధరలు చేపట్టి, ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేపట్టి తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# అమరావతి అందరిదీ..

≫ గృహనిర్మాణానికి సంబంధించి అనుమతి పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ పేద అక్కచెల్లెమ్మలకు ఒక గూడు ఏర్పడాలని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్న కృత నిశ్చయంతో అర్హులకున్న అభిమానంతో పేదల పక్షాన నిలబడ్డామన్నారు. సీఆర్డీఏ పరిధిలోని 50,793 మంది పేద అక్కచెల్లెమ్మలకు మే నెల్లోనే ఉచితంగా ఇళ్ల పట్టాలు అందించామన్నారు. వారికి ఈ రోజు ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. సీఆర్డీఏ పరిధిలో 1,402.58 ఎకరాల్లో 25 లేవుట్లలో ఇళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 50,793 పేద అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కటి కనీసంగా రూ.5లక్షల నుండి రూ.10లక్షల వరకు విలువ కలిగిన ఇళ్ల ఉచితంగా పంపిణీ చేసినట్లు అవుతుందన్నారు, స్థలం విలువతో కలుపు తన అక్కచెల్లెమ్మలకు మంచి ఆస్తిగా లభిస్తుందన్నారు. అమరావతి లేఅవుట్లలో రూ.1,371.41 కోట్ల వ్యయంతో ఉచితంగా ఇళ్ల, మౌలిక వసతుల కల్పనకు మరో రూ.384.41 కోట్లు వ్యయం చేసామన్నారు. గజం స్థలం రూ.15వేల నుంచి రూ20వేల వరకు ఉంటున్నారు. ఈ ఖరీదైన ప్రాంతంలో పేదలకు సెంటు భూమి ఇస్తే రూ. 10లక్షలకు పైగానే ఆస్తినిచ్చినట్లు అవుతుందన్నారు. అర్హతగా వారు కొంత పరిష్కారమవుతాయన్నారు. అందుకే ఇక్కడ పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వకూడదని రాక్షసులు లాంటి ప్రతిపక్షాలు అడ్డువచ్చాయన్నారు. ప్రభుత్వం ఇవ్వడు పేదలకు నిర్మించి ఇస్తుంది సామాజిక న్యాయదేవోపాలు అన్నారు. ఇక్కడ చేసిన 25లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నవరత్నాలు పథకాల అమలుకు శ్రీకారంచుడుతున్నామని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న లేఅవుట్లలో రూ.32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా, విద్యుత్తు, ఇంటర్నెట్, డ్రైనేజీ, సీసీరోడ్ రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పించడం జరుగుతుందన్నారు. అక్కచెల్లెమ్మలను సాధికారత కల్పించడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడాలేని 71,811 ఎకరాల్లో 30.65లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా రూ.76,625 కోట్ల మార్కెట్ విలువ ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషను అందిస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.57,376 కోట్ల వ్యయంతో 21.25లక్షల ఇళ్ళు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేద అక్క చెల్లెమ్మల చేతుల్లో రూ.రెండు లక్ష కోట్లు నుంచి రూ.మూడు లక్షల కోట్ల సంపదను పెట్టామన్నారు. అర్హులను అభిమానిస్తూ రాష్ట్రంలో శరవేగంగా ఇళ్ళ నిర్మాణాలు చేస్తున్నాయమన్నారు. అమరావతి లేఅవుట్లో యూనిట్కు రూ.1,80లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తున్నారని, మరో వైపు పావలా వడ్డీకి రూ.35వేలు చొప్పున బ్యాంకు రుణం అందిస్తున్నామన్నారు. అమరావతిలో లబ్ధిదారులు మూడవ ఆప్షన్ ఇళ్ళు నిర్మించి ఇవ్వమని కోరారన్నారు. వారికి అదే రీతిలో ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని, మురికివాడలు ఏర్పడతాయని కొన్ని దుష్టశక్తులు వాదించాయన్నారు. కోర్టులను ఆశ్రయించి భంగపడ్డాయన్నారు. అమరావతి అందరిదన్నారు. పెత్తందారులపై ప్రజలు సాధించిన ఘన విజయానికి నిదర్శనమన్నారు. అమరావతిలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక సమతుల్యత ఏర్పడుతుందన్నారు. చుట్టూమన్నారు. పేదలకు పక్కా గృహాల కల్పనలో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు.

ఎన్నికలు వస్తున్నాయి, ఇక చంద్రబాబు మోసపూరిత మాటలు చెప్పాడన్నారు. అమలు కాని మేనిఫెస్టో ప్రచారంలోకి తెస్తాడని జగన్ అన్నారు. నరకాసురుడినైనా నమ్మండి, చంద్రబాబును మాత్రం నమ్మొద్దన్నారు. తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు. దేవుని దయ వల్ల, ప్రజల చల్లని దీవెన వల్లన ఎన్నికల మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసామన్నారు. పేదవాడికి స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం చదువుల గజదొంగల ముఠా అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు. సంక్షేమ పథకాల వల్ల పేదలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారన్నారు. ఇది చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ఇతర దుష్టుల కంటగింపుగా మారి విష ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఆయన హయంలో పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఇళ్ల స్థలాల విషయంలోనూ ప్రజలను మోసం చేసారన్నారు. 2014-2019 వరకు ఒక్క పట్టా కూడా ఇవ్వలేదన్నారు. తన హయంలో చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేసారన్నారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మళ్ళీ ప్రజలపై ప్రేమ చూపడానికి బాబు సిద్ధమవుతున్నాడన్నారు. ఇదేళ్ళ తన పాలనలో దోచుకో, పంచుకో, తినుకో అనే పాలసీని మాత్రమే చంద్రబాబు ముఠా అను సరించిందన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లో పేద కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేస్తోందన్నారు. పేదలు ఆర్థికంగా పరిపుష్టంకావాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. అమరావతిలో పట్టాలు వచ్చిన పేదలందరికి ఇళ్ళ స్థలాలు కట్టించి ఇస్తా_మన్నారు, ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, వైద్యశాఖా మంత్రి విడుదల రజనీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ నందిగం సురేష్, మంగళగిరి, ఎంఎల్ఏ ఆళ్లరామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్. ఎంఎల్సీ పోతుల సునీత, ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను. ఎంఎల్ఏ మల్లాది విష్ణువర్దన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును గౌరవ సూచకంగా కలుసుకున్న ఐఎఫ్ఎస్ ప్రొబేషనర్లు

# తెలంగాణలో 2.10 లక్షల ఎకరాల్లో పంట నష్టం

## వరద ముంపులో పొలాలు, కొట్టుకు పోయిన వరి నాట్లు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** రుతుపవనాలు, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతలకు కన్నీటిని మిగుల్చుతున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వరద ముంపునకు గురయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. తెలంగాణలో ఇప్పటి వరకూ సుమారు 60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. ప్రధానంగా మొక్కల దశలో ఉన్న పంటలు వర్షాలకు నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లడం, రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయడం, చెరువులు అలుగుపారడం వంటి వాటితో పంట పొలాలను వరద నీరు చుట్టుముట్టింది. కొన్ని చోట్ల కాలువలకు గండ్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, నారాయణ్‌పేట్, కామారెడ్డి, ఆసిఫాబాద్, మెదక్, సిద్దిపేట్, నిర్మల్ తదిర జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. ఆయా జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద నీటికి వివిధ ప్రాంతాల్లో వరి నాట్లు కాస్తా కొట్టుకుపోయాయి. చేలల్లో నీరు నిలిచి వరి, పత్తి, మిర్చి, సోయా, మొక్కజొన్న, కూరగాయలు తదితర మొక్కలు కుళ్లిపోతున్నాయి. కంది, సోయాచిక్కుడు చేలు నీటిపాలయ్యాయి. నదులు, వాగులు, వంకలు, చెరువులు, కుంటలకు ఆనుకుని ఉన్న వ్యవసాయ క్షేత్రాలు దెబ్బతిన్నాయి. అంతేకాకుండా వరద ప్రవాహానికి పంట పొలాల్లో ఇసుకు మేటలు వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏకధాటిగా కురిసిన వర్షాలతో పంటల పొలాల్లో విత్తన విత్తనాలు సైతం వర్షాలకు కొట్టుకుపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 70 వేల ఎకరాల్లో పత్తి, సోయా, పెసర, వరి, కూరగాయలు వంటి పంటలు వరద నీటి పాలయ్యాయి. పత్తి, సోయా, పెసర చేలు మునిగిపోవడంతో రైతులు పంట నష్టాలను అంచనా వేయాలని కోరుతున్నారు. ఇదే జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వరదలు పత్తి, సోయా మొక్కలను ప్రభావితం చేసేలా పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి.

ప్రధానంగా జిల్లాలోని ఇంద్రవెల్లి, నసూర్, గడేగూడ, ఆదిలాబాద్, కెరమెరి, జైనూర్, సిరికొండ, లింగపూర్, సిర్పూర్, బోత్ మండలాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి.

ఉట్నూరు మండలం హీరాపూర్ పరిధిలో 200 ఎకరాల పత్తి, సోయా పంటలు నీట మునిగాయి. అలాగే భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో వాగులు, వంకలు పొర్లడంతో పెసర, కంది, సోయా, పత్తి తదితర పంటలు నీట మునిగాయి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 143586
2nd Prize Rs.7000/- 31590
3rd Prize Rs.3500/-
17228 31640 33624 34520 42063
65540 68982 72677 92044 94397
4th Prize Rs.200/-
1504 1953 3164 3486 3757 4424 5563
6749 7940 7948
5th Prize Rs.100/-
0028 2092 3037 3828 4467 7383 7584
9493 9744 9921
6th Prize Rs.50/-
0023 1264 2716 4400 5501 7404 9329
0123 1354 2809 4451 5546 7915 9428
0262 1552 2844 4472 5756 8007 9522
0446 1609 2911 4614 5805 8064 9551
0593 1755 3041 4857 5872 8079 9585
0703 1977 3181 4925 5931 8370 9703
0780 2071 3191 4969 6226 8638 9735
0816 2121 3323 5046 6324 8798 9777
0821 2132 3349 5057 6453 8811 9799
0934 2312 3766 5225 6513 8839 9999
0945 2321 3797 5252 6531 8845
0962 2341 3812 5411 6832 8867
1135 2406 3863 5480 6915 8896
1203 2597 4119 5486 6975 8949
1218 2612 4287 5495 7287 9206

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 149327
2nd Prize Rs.7000/- 18285
3rd Prize Rs.3500/-
05933 07403 18038 39486 39855
43777 45054 45779 83557 87226
4th Prize Rs.200/-
3839 3852 4000 4995 6062 6070 6525
8480 8497 9818
5th Prize Rs.100/-
2401 3390 6006 6471 6932 7694 7762
7770 8517 9796
6th Prize Rs.50/-
0012 1635 2891 4147 5767 7224 8546
0031 1725 2938 4264 5772 7227 8676
0100 1811 2957 4653 5817 7448 8841
0139 1961 3087 4687 6064 7665 8937
0231 2074 3269 4725 6182 7703 8968
0287 2156 3435 4750 6461 7715 9019
0342 2179 3538 4798 6721 7862 9045
0657 2269 3552 4818 6748 7880 9107
0664 2483 3656 4933 6820 7900 9207
0708 2569 3706 5180 6860 7908 9812
0710 2689 3759 5194 6880 8110
1303 2701 3781 5251 6912 8203
1357 2705 3834 5339 7001 8303
1367 2769 3949 5410 7154 8438
1430 2776 4049 5691 7209 8527

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 825300
2nd Prize Rs.7000/- 56040
3rd Prize Rs.3500/-
08177 18694 22857 32799 52543
67949 69935 83289 95665 98507
4th Prize Rs.200/-
2145 2303 2604 2759 4870 5980 7741
7878 8786 9820
5th Prize Rs.100/-
1834 2839 3187 3663 3669 5847 8406
8444 8711 8896
6th Prize Rs.50/-
0022 1776 3157 4852 6210 7797 8551
0128 1861 3274 4897 6241 7845 8602
0322 2065 3383 5045 6333 7870 8631
0438 2164 3454 5216 6361 8083 8791
0480 2233 3564 5257 6420 8173 8809
0508 2300 3752 5340 6499 8242 8864
0545 2327 3765 5473 6562 8261 9035
0951 2396 4053 5494 6621 8275 9737
1175 2412 4212 5651 6859 8349 9793
1223 2462 4463 5747 6948 8390 9953
1463 2474 4529 5856 6985 8416
1490 2515 4650 6002 7196 8435
1541 2535 4659 6024 7509 8452
1561 2831 4743 6134 7535 8463
1580 2844 4798 6176 7664 8520

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 279148
2nd Prize Rs.7000/- 39695
3rd Prize Rs.3500/-
02051 06738 15509 24134 47050
48896 59551 70835 79759 87512
4th Prize Rs.200/-
1836 2258 3099 3654 4822 4833 6579
7667 8635 8868
5th Prize Rs.100/-
0933 1668 3221 5280 5939 6052 6292
6322 6735 9927
6th Prize Rs.50/-
0031 1304 2602 4278 5674 7349 8971
0089 1363 2611 4299 5761 7509 9021
0109 1394 2865 4364 5819 7583 9032
0139 1498 2944 4370 5888 7721 9119
0156 1600 3136 4483 5904 7740 9261
0186 1664 3372 4527 5953 7842 9617
0291 1775 3374 4568 6063 7909 9663
0414 1816 3386 4977 6148 7929 9682
0452 1876 3564 5096 6559 7943 9768
0519 1905 3591 5307 6655 8074 9976
0522 2038 3660 5370 6687 8168
0661 2111 3771 5420 6720 8406
1034 2175 3992 5461 6854 8560
1041 2519 4018 5539 7094 8637
1118 2600 4175 5596 7330 8954

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 782695
2nd Prize Rs.7000/- 39165
3rd Prize Rs.3500/-
12852 22097 34098 55606 61339
64170 65383 67158 69830 99429
4th Prize Rs.200/-
0358 1570 1750 2159 3428 3889 5307
6148 6620 8640
5th Prize Rs.100/-
1762 3218 3621 4146 4426 5114 5596
7020 7769 7982
6th Prize Rs.50/-
0189 1926 2905 4678 6591 7999 9449
0257 2011 2919 4692 6616 8199 9555
0604 2181 2971 4808 6687 8219 9617
0653 2211 2979 4830 6765 8225 9639
0694 2218 3333 4861 6807 8261 9659
0746 2257 3363 4942 7108 8317 9787
0839 2318 3485 4952 7220 8446 9811
1236 2346 3613 5058 7286 8574 9837
1506 2560 3634 5172 7392 8759 9904
1519 2567 3646 5218 7448 8901 9980
1532 2598 3873 5577 7525 9181
1667 2706 3892 5760 7661 9265
1668 2750 4114 6053 7791 9319
1683 2883 4481 6366 7963 9360
1687 2903 4659 6512 7993 9370

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 612634
2nd Prize Rs.7000/- 70804
3rd Prize Rs.3500/-
02219 03063 38961 40912 58789
72525 77449 80021 81073 96330
4th Prize Rs.200/-
0339 1012 1984 2856 3447 4016 7126
7670 8829 9794
5th Prize Rs.100/-
0274 0287 0901 2948 2968 3540 3936
4244 6276 8035
6th Prize Rs.50/-
0182 1253 2379 3886 5230 7812 9031
0307 1263 2401 3890 5489 7872 9210
0361 1381 2498 3897 5681 7907 9423
0559 1470 2583 3955 5713 8025 9436
0583 1533 2635 4223 5735 8182 9686
0597 1594 2757 4301 5858 8300 9770
0622 1620 2922 4352 6002 8385 9778
0661 1704 2927 4450 6363 8417 9827
0693 1891 3244 4526 6464 8447 9862
0815 1892 3282 4548 7042 8531 9977
0834 1954 3369 4778 7219 8570
0847 2109 3378 4898 7403 8884
1054 2137 3506 4964 7464 8920
1161 2345 3674 5112 7606 8980
1236 2371 3782 5114 7713 9027

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 638937
2nd Prize Rs.7000/- 08654
3rd Prize Rs.3500/-
06500 07045 16477 20108 23977
55709 64475 73775 88587 98838
4th Prize Rs.200/-
0344 1945 4103 4761 6193 6637 7146
7296 9296 9705
5th Prize Rs.100/-
0856 1487 2920 5618 5839 7366 8014
8692 9008 9266
6th Prize Rs.50/-
0012 0879 2522 3699 5414 7500 8662
0050 0889 2558 3803 5773 7521 8764
0112 1068 2602 3852 5806 7534 8792
0147 1281 2687 4398 5869 7543 9011
0231 1342 2743 4493 5878 7548 9061
0287 1939 2971 4591 5950 7734 9228
0313 1947 2990 4723 6026 7827 9362
0318 2032 3094 4779 6123 8020 9514
0354 2062 3218 4911 6192 8064 9553
0406 2068 3373 4947 6221 8224 9801
0499 2121 3441 5019 6665 8233
0571 2186 3474 5065 6897 8426
0642 2228 3586 5220 7037 8435
0688 2376 3644 5240 7429 8489
0831 2436 3669 5347 7463 8562

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 136592
2nd Prize Rs.7000/- 70556
3rd Prize Rs.3500/-
09759 25793 27329 32274 34761
50053 53383 61728 77141 78284
4th Prize Rs.200/-
0887 0936 1661 3477 4012 4129 6803
7184 7837 8116
5th Prize Rs.100/-
0182 1333 2547 2565 2639 3438 4876
6808 8130 8313
6th Prize Rs.50/-
0149 1526 2979 3997 6160 7196 9123
0273 1604 2980 4213 6362 7299 9151
0280 1824 2990 4242 6590 7371 9251
0406 2022 3026 4258 6702 7408 9685
0423 2108 3225 4477 6710 7421 9830
0584 2112 3237 4800 6716 7532 9879
0724 2194 3322 4818 6783 7696 9889
0729 2225 3392 5012 6796 7757 9903
0773 2319 3488 5041 6893 7786 9955
0826 2390 3584 5060 6941 7960 9979
0881 2548 3673 5318 6977 8060
1030 2727 3750 5399 7132 8161
1165 2734 3918 5476 7170 8211
1401 2741 3925 6129 7177 8337
1478 2858 3973 6142 7194 8833

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 838147
2nd Prize Rs.7000/- 24891
3rd Prize Rs.3500/-
01992 02894 10034 26973 44360
67256 79387 81551 85019 91126
4th Prize Rs.200/-
1509 2809 4057 4579 5875 6954 9047
9194 9200 9636
5th Prize Rs.100/-
2878 3851 6941 7467 7729 7900 8624
9407 9758 9775
6th Prize Rs.50/-
0009 1710 3099 4365 5665 7118 8117
0113 2063 3121 4378 5695 7123 8394
0410 2099 3361 4390 5700 7182 8618
0411 2168 3394 4474 5731 7232 8860
0426 2269 3507 4501 5881 7262 9430
0460 2381 3613 4520 5932 7348 9553
0801 2392 3793 4566 5968 7469 9588
0855 2417 3843 4751 6177 7572 9625
0882 2423 3900 4806 6284 7620 9683
0995 2437 4088 5054 6325 7625 9918
1065 2666 4142 5141 6328 7666
1094 2719 4156 5357 6530 7816
1140 2782 4188 5427 6737 7924
1205 2800 4258 5440 6873 8036
1390 2801 4266 5567 6903 8091

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 957613
2nd Prize Rs.7000/- 43347
3rd Prize Rs.3500/-
09683 12140 44947 46473 48090
60869 64371 85796 87210 96083
4th Prize Rs.200/-
0316 2472 2548 5762 6115 6371 8010
8516 8684 8823
5th Prize Rs.100/-
0403 2008 4129 4606 5553 6484 6533
7184 7219 8021
6th Prize Rs.50/-
0338 1429 2517 3843 5726 6701 8381
0386 1432 2571 3865 5730 6843 8563
0421 1519 2622 3981 5788 7024 8757
0486 1592 2700 4145 5791 7050 8952
0515 1636 2728 4209 6026 7202 8983
0580 1709 2751 4222 6077 7253 9306
0625 1720 2852 4577 6164 7309 9572
0697 1765 2887 4621 6224 7347 9688
0799 1832 3004 4681 6292 7396 9760
0843 1885 3191 4790 6460 7681 9871
0978 1932 3420 4988 6518 7783
1075 2035 3453 5132 6530 7838
1172 2298 3570 5278 6538 8056
1189 2439 3759 5305 6561 8212
1305 2467 3774 5515 6582 8303

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 913960
2nd Prize Rs.7000/- 79911
3rd Prize Rs.3500/-
13226 24441 35519 46313 57220
68135 68710 79416 81323 92612
4th Prize Rs.200/-
0235 0258 1698 1832 2276 4633 6430
7769 7801 8532
5th Prize Rs.100/-
0081 1087 1096 2553 4396 5355 6248
8777 8797 9756
6th Prize Rs.50/-
0052 1039 2751 4892 5957 7636 8987
0156 1193 3158 5089 6039 7688 9044
0211 1233 3177 5154 6074 7712 9181
0215 1433 3317 5159 6282 7843 9274
0348 1578 3343 5229 6383 7979 9344
0379 1594 3377 5244 6601 8042 9377
0406 1623 3520 5580 6629 8197 9389
0608 1694 3865 5593 6643 8317 9426
0813 1763 3934 5642 6681 8407 9723
0820 1786 4238 5647 6717 8418 9941
0838 1811 4316 5764 6744 8455
0899 1812 4330 5765 6899 8566
0996 1823 4403 5889 7121 8740
1003 1910 4476 5915 7307 8752
1014 1925 4582 5950 7328 8977

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 256876
2nd Prize Rs.7000/- 45123
3rd Prize Rs.3500/-
12766 23321 23801 34595 45620
56367 67749 78558 89718 91514
4th Prize Rs.200/-
0312 2676 3017 3154 3170 4568 4761
6215 8568 9192
5th Prize Rs.100/-
0897 1048 2663 3499 6389 6677 8261
9115 9369 9711
6th Prize Rs.50/-
0057 0988 3102 5054 6719 7527 9547
0105 1136 3113 5081 6727 7571 9620
0161 1383 3503 5271 6809 7579 9629
0195 1701 3520 5511 6815 8238 9678
0228 1778 3616 5534 6842 8328 9736
0260 1854 3891 5879 6899 8684 9787
0395 1896 3928 5995 6950 8708 9844
0457 1918 4103 6006 6953 8727 9898
0468 2013 4441 6113 7010 8733 9936
0544 2110 4528 6203 7147 9083 9982
0676 2260 4611 6226 7148 9127
0690 2271 4763 6549 7169 9235
0697 2356 4788 6561 7234 9249
0836 2532 4909 6573 7274 9401
0847 2647 4986 6619 7387 9451

# రహస్య సాక్షి వాంగ్మూలం

≫ వచ్చారని, వైకాపాను వీడవద్దని తనను కోరారని, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలతో కలిసి పనిచేయలేనని వివేకా తనతో చెప్పారని శివచంద్ర రెడ్డి తన వాంగ్మూలంలో వెల్లడించారు. అవినాష్ రెడ్డికి జమ్మల మడుగు ఎంఎల్ఏ టికెట్ ఇ వ్వను న్నట్లు వివేకా తనకు చెప్పారని, దీనిపై జగన్‌తో మాట్లాడినట్లు ఆయన తనకు చెప్పినట్లు శివచంద్రా రెడ్డి తెలిపారు. తాను 2018 అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వై కాపా సింహాద్రిపురం మండల కన్వీనర్‌గా వున్నానని, 2018 అక్టోబర్ రెండవ తేదీన తెలుగు దేశంలో చేరారని ఆయన తెలిపారు. తిరిగి 2020 జూన్ నెలలో తెలుగు దేశం పార్టీని వీడి వైకాపాలో చేరారని శివచంద్రా రెడ్డి తన వాంగ్మూలంలో తెలిపారు.

2019 డిసెంబర్ ఏడవ తేదీన శివచంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు అధికారికంగా రికార్డు చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన మరోసారి శివచంద్రా రెడ్డిని విచారించి జూన్ 30వ తేదీన నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు ఛార్జిషీట్ రూపంలో సమర్పించారు. కాగా తాను సిట్‌కు ఇచ్చిన వాంగ్మూలంపై కట్టుబడి వుంటానని శివచంద్రా రెడ్డి తెలిపారు.

# 29న హైదరాబాద్‌కు అమిత్‌షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై24:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 29న హైదరాబాద్ రానున్నారు. పార్టీలోని వివిధ విభాగాల నేతలతో ఆయన సమావేశం కానున్నారు. సంస్థాగత అంశాలపై సమీక్షించనున్నారు. కిషన్‌రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమిత్‌షా మొదటిసారి తెలంగాణకు వస్తున్నారు. ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆయన పర్యటనను బిజెపి శ్రేణులు వినియోగించనున్నారు. మరోవైపు ఈనెల 29న జరిగే అమిత్ షా టూర్‌లో మార్పులు జరిగినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రమంతటా ముసురు

≫ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. వాయవ్య బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి తరువాత అల్పపీడనంగా మారే అవకాశం ఉందని విజయవాడ (అమరావతి) వాతావరణ శాఖ పేర్కొంది. విజయనగరం, పార్వతీపురం మన్యం, విజయవాడనగర పరిసరాల్లో, శ్రీకాకుళం జిల్లా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. విజయవాడ నగరంలో అంతగా వాన ప్రభావం లేదు, అయితే మంగువాతావరణంలో జల్లులు పడుతున్నాయి. ఈ సాయంత్రానికి భారీ వానలు పడే అవకాశం ఉందంటున్నారు. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, శ్రీసత్యసాయి, అనంతరపురం జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. వానలు గోదావరికి వరద ఉధృతి ఉంది. కృష్ణా నదికి క్రమంగా వరద తీవ్రత ఉంది. ఈ పరిస్థితుల్లో మత్యకారులను అధికారులు నదుల్లో వేటకు అనుమతించడం లేదు,

# ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి

≫ 218 క్యూసెక్కులు వరద సముద్రంలోకి నేరుగా ప్రవహిస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరంలో సోమవారం ఉదయం నది నీటిమట్టం 9.750 మీటర్లు కాగా సాయంత్రానికి 10.730 మీటర్లుగా నమోదైంది. పేరూరులో 14.560 నుంచి 13.940కి తగ్గింది. అదేవిధంగా దుమ్ముగూడెంలో 11.750 నుంచి 10.460కి, భద్రాచలంలో 41.90 నుంచి 36.80 , కూనవరంలో 18పాయింట్ 00 నుంచి 17.40కి తగ్గుతోంది. ఇక పోలవరం కాఫర్ డ్యాం దగ్గ్గర 33.060 నుంచి 32.930కి తగ్గింది. డౌన్ స్ట్రీమ్ డిశ్చార్జ్ 9లక్షల 32వేల సున్నా 44 నుంచి 9లక్షల 45వేల 079 క్యూసెక్కులకు తగ్గ్గింది. డెల్టా కాలువలకు 11,400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆయకట్టు ప్రాంతమంతా భారీగా వర్షాలు కురుస్తుండటంతో డెల్టా కాలువలను మూసివేయాలని రైతాంగం ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కల్లేరు వద్ద ఎన్‌హెచ్ 326

≫ ఒకసారి రోడ్డు కొట్టుకొని పోయింది. అయినా దానికి తాత్కలిక మరమ్మత్తులు చేసి మమ అనిపించారు. నేటికి ఆ పరిస్థితి అలనే కొనసాగుతుంది. ఆ ప్రాంతంలో పెద్ద కల్వర్టు నిర్మించడంతో పాటు తక్షణం మరమ్మత్తులు చేయకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఏదేని వాహనదారులు రోడ్డు బావుందని ఆదమరిచారా అంతే సంగతులు. సో అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**ఒడిశా బస్సుకు తప్పిన ముప్పు, 40 మంది ప్రయాణికులు క్షేమం**

ఒడిశా నుంచి హైద్రాబాద్ వెళ్లే గుప్తా ట్రావెల్స్‌కు చెందిన బస్సు తెల్లవారుజామున ఒడిశా నుంచి హైద్రాబాద్‌కు వెళ్తుంది. చింతూరు మండలం కల్లేరు నుంచి ఎన్.హెచ్ 326పై ప్రయాణిస్తుండగా రెండు ప్రాంతాల్లో రోడ్డు నీటమునిగి ఉంది. అయినా డ్రైవర్ ధైర్యం చేసి వరదను దాటే ప్రయత్నం చేయగా కుయుగూరు వాగు వద్ద బస్సు పక్కకు ఒరిగింది. దాంతో ఆహాకారాలు చేసిన ప్రయాణికులు వెంటనే బస్సు దిగి సురక్షితంగా బయటపడ్డారు. తెల్లవారిన తరువాత జేసిబి సహాయంలో బస్సును బయటకు తీశారు.

## వారం - వర్జ్యం

25-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
సప్తమి ఉ.09-44; చిత్త రా.07-54
వర్జ్యం రా.01-42 ల 03-21
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**సింహం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**కన్య:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**తుల:** రుణాలు లభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** సమస్యలు తీరి మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** శ్రమ అధికం. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. ఉద్యోగులకు ఆర్థిక లాభం.

**కుంభం:** ధన యోగం. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలన సూచనలున్నాయి.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇక కాషన్‌డిపాజిట్ సులభతరం!



## యుపిఐ విధానంలో డిపాజిట్‌కు గది ఖాళీచేసిన వెంటనే రిఫండ్

### క్రెడిట్, డెబిట్‌కార్డుతో చెల్లిస్తే 72గంటల్లో తిరిగి చెల్లింపు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదుల కు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచారణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్దరించారు. అప్పట్లో నగదును స్వీకరించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు.

భక్తులు తిరుమలకు వస్తే సిఆర్ఒ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్ డిపాజిట్‌ను క్రెడిట్, డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమఅవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణాలతో చాలారోజులు సమయం పడుతుండటం, భక్తులనుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్ డిపాజిట్ రీఫండ్‌కోసం కొంతమంది భక్తులకు 20 రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్ర నాథ్, భాస్కర్‌తో కలసి ఐటి విభాగంతో సమీక్షించారు.

**యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:**
గదుల కాషన్‌డిపాజిట్ ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికారులు నూతనవిధానం అమలుచేశారు. భక్తులు తమ తమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్లవద్ద ఈవిధానంలో నగదుచెల్లించేలా మార్గం సుగమం చేశారు.

నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతం మంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేస్తున్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50,100,500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు.

వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్ డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.



## వెంకన్న బ్రహ్మోత్సవాలకు ముందే.. ఆగస్టులో

# రెండు రోజులు గరుడసేవ

### భక్తులకు మహద్భాగ్యం

**తిరుమల, జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా అవతరించి భక్తులను కటాక్షిస్తున్నట్లు కోట్లాదిమంది హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఏడుకొండలవాడికి ఏడాదిలో జరిపించే ఉత్సవాల్లో బ్రహ్మోత్సవాల్లో గరువసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ వాహనసేవరోజు ఏకంగా 3లక్షలమంది పైగా భక్తులు దేశం నలుమూలల నుండి తిరుమలకుచేరుకుని వీక్షించి ఆనందపరవశులవుతారు. భక్తుల నుంచి వచ్చిన స్పందన, కోరిక మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం గత ఐదేళ్ల నుంచి ప్రతినెలా పౌర్ణమి రోజు ఘడియల్లో గరుడసేవ నిర్వహించి భక్తులకు మోక్షం కలిగిస్తున్నారు. ఇప్పుడు రానున్న ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరుమలలో టిటిడి అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే అదేనెలలో 21వతేదీ సోమవారం గరుడపంచమి పురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు. ఒకేనెలలో దేవదేవుడు వడ్డీకాసుల వేంకటేశ్వరుడు తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని విశేషాభరణాల అలంకృతుడై ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

## పవన్ కల్యాణ్‌పై విజయవాడ సివిల్ కోర్టులో కేసు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఓ మహిళా వలంటీర్ క్రిమినల్ డిఫమేషన్ కేసును వేసారు.ఆయన తన వ్యాఖ్యలతో తమను మానసికంగా వేధించారంటూ విజయవాడ నగరానికి చెందిన మహిళా వలంటీరు స్థానిక సివిల్ కోర్టును ఆశ్రయించారు.న్యాయస్థానం ఆమె పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. వలంటీర్లుగా తాము ఆడవారి డేటాను సేకరించామని, డేటాను చోరీ చేసామని పవన్ వ్యాఖ్యానించారన్నారని ఇవి పూర్తిగా ఆధార రహితమే కాకుండా తమ మనోభావాలను దెబ్బతీసే రీతిలో ఉన్నాయని మహిళా వలంటీర్ తన పిటిషన్‌లో స్పష్టం చేసారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వ్యక్తిగతంగా తనను బాధించాయన్నారు. ఉమెన్ ట్రాఫికింగ్ అంటూ తప్పుడు ఆరోపణలు చేసారన్నారు.సేవ చేస్తోన్న తమపై నిందలు వేసిన పవన్‌ను చట్టపరంగా శిక్షించాలని పిటిషనర్ డిమాండ్ చేసారు.ఇదే అంశంపై పిటిషనర్ మీడియాతో మాట్లాడుతూ పస్తుతానికి తాను మాత్రమే పరువు నష్టం పిటిషన్ కోర్టులో దాఖలు చేసినట్లు తెలిపారు.తనను చూసి మిగతా వారు ముందుకు వస్తారన్నారు.

వలంటీర్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను బార్ అసోసియేషన్ ఆమెకు అండగా ఉంటుందని పవన్‌పై పరువు నష్టం దావా వేసిన న్యాయవాది తెలిపారు.వారాహి యాత్ర సందర్భంగా ఏలూరులో పవన్ కల్యాణ్ చేసిన వలంటీరు వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదంగా మారాయి.ఆయనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు ఆందోళన చేసారు.కొందరు ఆయనపై ఆయా పోలీసు స్టేషన్లలో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదయ్యాయి.ఈ క్రమంలో ఆయనపై పరువు నష్టం కేసు దాఖలైంది.



## తిరుమల మొదటి ఘాట్‌లో

# ఆగని ప్రమాదాలు

### లోయలోకి దూసుకెళ్లిన కారు

**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో యాత్రికుల వాహనాలు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నాయి. వాహనాల డ్రైవర్లు అవగాహన లేక ఘాట్‌లో దిగే సమయంలో వేగంగా వాహనాలు నడపడం, మలుపుల వద్ద అనుభవం లేక నియంత్రించలేకపోతుండటంతో వరుసగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అదుపుతప్పి కొండ గోడను ఢీ కొట్టడమో, రోడ్డుపక్కన రైలింగ్‌లను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోవడం, ఇంకా ఏకంగా ఘాట్‌లో రోడ్డుకు పక్కన చిన్నపాటి లోయల్లోకి వాహనాలు దూసుకెళ్లడం బోల్తాపడటం జరిగిపోతోంది. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఓ యాత్రికుల కారు మొదటిఘాట్‌లో 6వ మలుపు వద్ద అదుపుతప్పి చిన్నపాటి లోయలోకి బోల్తా పడింది. అదృష్టం వశాత్తు పెద్దప్రమాదం తప్పింది. లేకుంటే ఇంకా కొంతముందుకు వచ్చిఉన్నా భారీ లోయలోకి దూసుకెళ్లేది. సమాచారం అందుకున్న అలిపిరి విజిలెన్స్ అధికారులు సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రోడ్డుపైకి తీసుకువచ్చారు. లోయలోపడిన కారును క్రేన్ సాయంతో అలిపిరి తరలించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల,జులై 24 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసిన తరువాత తాజాగా సోమవారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. ఉదయం 7గంటలకు వైకుంఠంలో 20కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శ నానికి 10 గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా వరుసగా కురుస్తున్న వర్షాలకు తోడు వాతావరణంలో మార్పు రావడంతో కలియుగవైకుంఠం తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. ఇటీవల వర్షాలు కురుస్తుండంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. మూడురోజులుగా మోస్తరువాన కురుస్తుండటంతో సూర్యునిప్రభావం కనిపించడంలేదు. దీంతో తిరుమలలో చలితీవ్రత పెరిగింది. భక్తులుచాలామంది మధ్యాహ్నం 3 గంటల తరువాత గదులనుంచి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం కనిపిస్తోంది.

## మంత్రి చెల్లుబోయిన, బోస్ వ్యాఖ్యలు వ్యక్తిగతం

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఆలమూరు, జులై 24 ప్రభాతవార్త :** మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలక్రిష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుబాష్ చంద్రబోస్‌ల మధ్య జరుగుతూన్న వివాదాన్ని త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో గత కొన్ని రోజులుగా సీట్లు, పోటీచెసేస్థానాల్లో ఇరువురి మధ్య వివాదం జరుగుతూంది. ఈ వివాదంపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుమాట్లాడుతూ త్వరలో సమస్యకు ముగింపు పలుకుతామని జిల్లాల ఇన్‌చార్జులు మిధున్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డిలతో సమావేశమైనానని ఈ విషయంపై చర్చించటం జరిగిందని అన్నారు. సిఎం జగన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటనకు వచ్చినప్పుడు అయన ద ృష్టికి తీసుకెళ్తామని ఇన్‌చార్జులు తెలిపారని తోట త్రిమూర్తులు తెలిపారు.

## సిఎం జగన్ సంకల్పం ముందు

# దుష్ట శక్తుల కుట్రలు నిలవలేదు

### మంత్రి ఆదిమూలపు సురేష్



**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్ సంకల్పం ముందు దుష్టశక్తుల కుట్రలు నిలవలేదని పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యానించారు.అమరావతి ప్రాంతంలో పేదలకు సొంతింటి కల నేరవేరబోతుందని తెలిపారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇళ్లను ఇస్తుంటే, రైతుల ముసుగులో వాటిని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించారన్నారు.ఇది అత్యంత దుర్మార్గమన్నారు.రూ.రెండు నుంచి రూ.మూడు లక్షల ఆస్తిని ఇళ్ల స్థలాల రూపంలో పేదమహిళల చేతిలో ముఖ్యమంత్రి జగన్ పెట్టడం గొప్ప చరిత్ర అన్నారు.న్యాయస్థానాలు కుడా పేదల పక్షాన నిలిచి, ఇళ్ల పట్టాలు ఇవ్వటానికి ఆమోదం తెలిపిందన్నారు.సెంటు భూమిలో ఇల్లు కట్టి ఇస్తామంటే, చంద్రబాబు అవహేళన చేసారని విమర్శించారు.సెంటు భూమిలో సమాధులు కట్టుకోమని పేదలను చంద్రబాబు అవమానించారని విరుచుకుపడ్డారు.పెత్తందార్లు ఉన్న చోట పేదలు ఉండకూడదని చంద్రబాబు నీచపు ఆలోచనన్నారు.ఆరు నెలల్లో పేదల ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని హామీని ఇచ్చారు,షీయర్‌వాల్ టెక్నాలజీ ద్వారా ఇళ్ళ నిర్మాణాలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.అన్ని వసతులతో జగనన్న ఊర్లు త్వరలోనే రానున్నాయన్నారు. రాజధానిలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేసి తీరుతామని మంత్రి సురేష్ ఉద్ఘాటించారు.దీనిపై రైతులు సుప్రీం కోర్టు వెళ్తే, తాము కుడా వెళ్తామని సవాల్ చేసారు. హైకోర్టు తీర్పు ఎలా వచ్చినా, నిర్మాణాలకు అడ్డంకి ఉండదని ధీమా వ్యక్తం చేసారు. రాబోయే 5,6 నెలల్లో 50 వేల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు.అంతకు ముందు మంత్రి ఇదే అంశం కీలకంగా వెంకటాయపాలెంలో జగనన్న ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలోను ప్రసంగించారు.

## భూగర్భ విద్యుత్ కేబుల్ సాంకేతిక పరీక్ష విజయవంతం

### పరిశీలించిన నాగార్జున్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా రూ.15కోట్లతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు మొదటి దశ పూర్తి అయ్యింది.ఈ పనుల పరిస్థితిని సోమవారం ఎపిఇఆర్‌సి చైర్మెన్ జస్టిస్ సివి నాగార్జున్‌రెడ్డి పరిశీలించారు. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభమైన పనులు ఫిబ్రవరిలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకే పూర్తి చేసి ప్రారంభించాలనిశాసనసభ్యుడు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులను కోరారు.అయితే పనుల నిర్వహణ ఆలస్యం జరుగుతుంది.మొదటి విడత పనులు 11కెవి లైన్‌కు సంబంధించినవి పూర్తి అయ్యాయి.

**పనులు,ప్రయోగం సక్సెస్:**
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సమయంలో రథోత్సవం సందర్భంగా రథానికి విద్యుత్ వైర్లు తగలటం ఉత్సవానికి అవాంతరం ఏర్పడింది. దాంతో 2020 బ్రహ్మోత్సవాల్లో ఓ చిన్న సంఘటన చోటు చేసుకోవటంతో శాసనసభ్యుడు ఇటు దేవస్థానం అటు విద్యుత్‌శాఖ అధికారులతో చర్చించారు. పైఅధికారులను ఒప్పించారు. రూ.15కోట్లతో నాలుగు మాడ వీధులతో పాటు అనుబంధ వీధుల్లో కూడా భూగర్భ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసారు.ఈ పనులను త్వరితంగా పూర్తి చేయాలని పలుమార్లు ఎంఎల్ఏ అభ్యర్థించారు. సోమవారంసాంకేతిక పరీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటుచేసిన నియంత్రికలు, భూగర్భ కేబుల్‌ల సామర్థ్యాలను సాంకేతికలను నాగార్జున్‌రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. కేబుల్ పనులను త్వరగాపూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.

**వైర్లు,స్థంభాల తొలగింపు:**
ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి పలుసూచనలు చేస్తూ ప్రస్తుతం విద్యుత్ దీపాలు రోడ్డుకు ఇరువైపుల ఉన్నాయని వాటిని తొలగించాల్సి ఉందని స్థానిక పర్యవేక్షకులు నాగార్జున్‌రెడ్డికి వివరించారు. ఇక స్థంభాలు తొలగించి కొత్తగా విద్యుత్ దీపాలను అమర్చాల్సి ఉందన్నారు.శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి అభ్యర్థనతో ప్రయోగాత్మకంగా పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఈకేబుల్ వ్యవస్థను అత్యాధునిక పద్ధతిలోచేపట్టినట్లు వివరించారు.దీని వలను ప్రజలకు ఎలాంటి అంతరాయం లేదన్నారు. రాబోవు రోజుల్లో నాలుగుమాడావీధుల్లో విద్యుత్ లైన్లు పైన కనబడవన్నారు.పట్టణంలోని ప్రదాన వీధుల్లోకూడా ఏర్పాటు చేయటానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని నాగార్జున్‌రెడ్డి వివరించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం నిత్యకళ్యాణం, పచ్చతోరణం



**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ఓ వైపు వరుణుడు కరుణించి వర్షం కురిపిస్తుండగా అదేరీతిలో భక్తులు కూడా హాజరయ్యారు. ఉదయం నుంచి ఆలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపు నిత్యకళ్యాణం, మరో వైపు మృత్యుంజయ అభిషేకాలతో కళ కళ లాడింది. సోమవారం పలువురు విఐపిలు రావటంతో పాలకులు బిజీగా కనబడ్డారు. శ్రీకాళహస్తి పైపుల పరిశ్రమకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ కండేవాల, రిటైర్డ్ హైకోర్టు జడ్జి ఎపి ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషనర్ నాగార్జున్ రెడ్డి, బళ్లారి మాజీ శాసనసభ్యుడు గాలి సోమశేఖర్‌రెడ్డి తదిరులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అందరికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాటు చేసారు.

**ఎనలేని అనుభూతి:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచు గడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకల్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవానికి విశేష స్పందనవచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవీతపూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయినికి ప్రత్యేకాలంకారాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలునిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుం జయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలురకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణాలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులుఅధికసంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**రికార్డు స్థాయంలో పూజలు: అభిషేకాలు**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 25వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆలయంలో రికార్డు స్థాయిలో పూజలు జరిపించుకున్నారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 170 మందిని అనుమ తించారు. దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనం చేసుకున్నారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 58 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 6 జరిగినట్లు తెలిపారు. అర్చనలు 103, గోపూజలు 72 కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 4390 జరిగినట్లు తెలిపారు. కాగా కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు 1815 మంది కొనుగోలు చేసి దర్శించుకున్నారు.

## జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సమ్మాన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న డా॥జమాల్‌ఖాన్

**చింతూరు జులై 24 ప్రభాతవార్త :** చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డా॥జమాల్ ఖాన్‌కు ఢిల్లీ వేదికమీద అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీ కేంద్రంగా నిర్వహిస్తున్న 3వ ప్రపంచస్థాయి మహాసభలో డా॥జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సన్మాన్ అవార్డు అందజేశారు.పాలిస్టిక్ మెడిసిన్ రిసెర్చ్ ఫౌండేషన ఆధ్వర్యంలో వరల్డ్ కాంగ్రేస్ ట్రెడిషనల్ మెడిసిన్ మహాసభలో ఢిల్లీలో డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగాయి.ఈ సభకు ప్రపంచ నలుమూలల నుండి సాంప్రదాయ వైద్యులు పెద్ద ఎత్తున హాజరైనారు. హెచ్‌యంఆర్ఎఫ్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ దీపక్ రౌత్ ,వరల్డ్ వైస్ చైర్మెన్ డా॥సుభాని ,పిహెచ్‌సిసి ఫౌండర్ ,డైరెక్టర్ ఆఫ్ జనరల్ ప్రొఫేసర్ డా॥పియస్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సాంప్రదాయ వైద్య మహాసభలకు ముఖ్య అతిధులుగా నేపాల్ దేశానికి చెందిన డా॥రామ్ ఆధర్ యాదవ్ (హెల్త్‌మినిస్ట్రీ), అనంత వీరధర్ మినిస్ట్రీ ఆఫ్ ఆయుషి, సిబిలోహియా, టెక్నికల్ అడ్వయిజర్ వ్యవహరించారు.

ఈ సభలకు యూకె, బంగ్లాదేశ్, నేపాల్, ఆస్ట్రేలియా, మలేషియా, సింగపూర్, శ్రీలంక, ఫిలిపియన్స్,కెనడా,ఇండోనేషియా తదితర దేశాల నుండి 600 మంది హాజరైనారు.ఇంత పెద్ద వేదికపై చింతూరుకు చెందిన ఆఫ్రిన్ ఆయుర్వేద క్లినిక్ వైద్యుడు డా॥జమాల్‌ఖాన్‌కు అవార్డు అందజేసిన సన్మానించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఏన్‌యులో అల్లూరి విగ్రహం ఏర్పాటు

### ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి: విసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై24, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజుకు వర్సిటీ ఘన నివాళులు అర్పించింది. ప్రత్యేక వస్తువులతో ఏర్పాటు చేసిన అల్లూరి విగ్రహాన్ని సోమవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్, రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షులు పి.విజయ బాబు, అల్లూరి వారసులు అల్లూరి శ్రీరామరాజులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ఆర్కిటెక్చర్ కళాశాలప్రిన్సిపాల్ ఆచార్య ఇ.శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ యువతరానికి స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నేటి వర్తమాన కాలంలో విద్యార్థులు స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్నికణంగా ఉన్న అల్లూరిని ఆదర్శంగా తీసుకుని దేశంకోసం సేవ చేయాలన్నారు. ఏఎన్‌యును విద్యావిషయక,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ఇటువంటి దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను నేటితరానికి తెలియజెప్పేలా విగ్రహాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అల్లూరి సీతారామ రాజు వారసులు అల్లూరి శ్రీరామరాజు గౌరవ అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి దేశం కోసం చేసిన సేవలు అజరామరం అని, ఆయన వారసులుగా ఉన్న తమ జీవితాలు ఎంతోపుణ్యం చేసుకున్నాయని పేర్కొన్నారు. వీసిఆచార్య పి.రాజ శేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, పాటుగా వివిధ సేవా రంగాలలో కూడాభాగస్వాములుగా నిలుస్తుందన్నారు.



అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న విసి రాజశేఖర్, విజయబాబు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 190 టు 191/టిఓ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 20.07.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం పరిధిలోని 2 పనులు చేయుటకు అంచనా విలువ : రూ.14.62 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు తీసుకొను ఆఖరి తేది: 28.07.2023, మ.3గం. వరకు. వివరాలు : www.apeprocurement.gov.in. ఫోన్: 8074658111.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం.
DIPR.No.10298/CL/Advt/1/1/2022-23 తేది: 24.07.2023

వార్త

సామాన్యులకు కష్టమైన దానిని సులువుగా చేయడం సామర్థ్యం. సమర్థులకు అసాధ్యమైన దానినిచేయడం మేధ.

- అమియెల్

# అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి!

కాలం ఎవరికీ ఎప్పుడూ ఒకేతీరుగా ఉండదు. మిట్టపల్లాలు, చీకటివెలుగు, కష్టసుఖాలు ఎన్నో ఉంటాయి. అందుకే అన్నారు ఓ కవి 'ఇంతేరా ఈ జీవితం తిరిగే రంగుల రాట్నం కలిమి నిలువదు, లేమి నిలువదు కలకాలం ఒక రీతి గడవదు'. దేశంలో కరవుకాటకాలు కొత్తకాదు. ఎన్నో కరవులను దేశరైతాంగం ఎదుర్కొన్నది. మరెన్నో వరద బీభత్సాలను చవిచూసింది. ఇలాంటి ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొంటూ జీవనయానాన్ని రైతాంగం నెట్టుకుంటూ వస్తున్నది. ఎందుకోఏమోకానీ ప్రకృతి రైతులపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది. ఈ పరిస్థితులను రైతులు తట్టుకోలేకపోతున్నారు. ఎప్పుడు వర్షాలు వస్తాయో, ఎప్పుడు ఆగిపోతాయో, ఎక్కడ కుంభవృష్టి కురుస్తుందో తెలియని పరిస్థితి. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలో కురుస్తాయని వాతావరణశాఖ అధికారుల అంచనాలు తలకిందులయ్యాయనే చెప్పొచ్చు. రోహిణికార్తె మేనెలలో ఆరంభంకావాల్సిన వర్షాలు జులై మధ్యనాటికి కానీ జాడకన్పించలేదు. కానీ గత వారం రోజులుగా వర్షాలు ఒక్కసారిగా విడవకుండా కురుస్తున్నాయి. ఈ వర్షాలతో పంటలకు కొంతమేలు చేకూర్చిందని రైతులు ఆనందపడినా అలాగే కొనసాగుతుండడం మరో ఐదారు రోజులపాటు వర్షాలు విజృంభించే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఎడతెరిపిలేని వర్షాలతో పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు అర్థంకావడం లేదు. ఇటు తెలంగాణాలోకానీ,అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా భారీ ఎత్తున పత్తిసాగు చేశారు. ఈ అధిక వర్షాలతో పత్తిపంట పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. మొలకెత్తిన చేలల్లో అవసరానికి మించి నీరు నిలిచి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పత్తేకాదు కంది, సోయా వంటి మెట్టపంటలు చేతికి వచ్చే పరిస్థితుల్లో లేవని మరొకసారి విత్తుకోవాల్సిన అవసరం ఉందని శాస్త్రజ్ఞులు సలహాలిస్తున్నారు. తెలంగాణా వరకు తీసుకున్నా ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు దాదాపు అరవైలక్షల ఎకరాల వరకు పంటలు సాగు అయ్యాయి. వాస్తవంగా ఈ సీజన్‌లో మొత్తం సాగు విస్తీర్ణం కోటి ఇరవైఐదు లక్షల ఎకరాలు కాగా అందులో నలభైఆరు శాతం పంటలు మాత్రమే సాగు అయ్యాయి. పత్తిసాగు దాదాపు యాభై లక్షలకుపైగా సాగు చేయాలనే లక్ష్యంకాగా ఇప్పటి వరకు సుమారు నలభైలక్షల ఎకరాలుసాగు అయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి.ఇక వరి సాగు యాభై లక్షల ఎకరాలకుపైగా లక్ష్యంగా నిర్ణయిస్తే ఇప్పటివరకు కేవలం ఎనిమిది లక్షల ఎకరాల వరకే నాట్లుపడ్డాయి. ఇక పప్పుధాన్యాల లక్ష్యం తొమ్మిదిన్నర లక్షల ఎకరాలు కాగా అందులో ఇప్పటికీ సగంవరకు కూడా సాగు కాలేదు. వేసిన పంటలు కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాలతో మురిగిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.ఇంకొకపక్క వానల వల్ల రకరకాల తెగుళ్లు సోకే అవకాశాలున్నాయి. పొరుగు రాష్ట్రాల పరిస్థితి కూడా ఇందుకు విరుద్ధంగా లేదనే చెప్పొచ్చు. సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధిచెందినా, మరెన్నో కొత్త విషయాలు కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నాడు. వానరాకడ ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు, వరదలకు సంబంధించి నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం అందించలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్యదేశాల్లో కొంతమేరకైనా వానరాకడ, పోకడ గురించి ముందస్తుగా సమాచారం అందించడం, మనదేశంలో మాత్రం వాతావరణశాఖ అందించే సమాచారం కొన్ని సందర్భాల్లో వారిని నవ్వులపాలు చేస్తున్నది. వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతాంగమే. మిగిలిన వర్గాలపై ఈ వదలని వానలు, తుఫాన్‌లు ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది మాత్రం వ్యవసాయరంగానికే. ఇలా వ్యవసాయరంగంపై పడిన ప్రకృతి సహాయనిరాకరణ వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడకతప్పదు. ప్రస్తుతం అటు ఉత్తర భారతదేశంలో వరదలు అతలాకుతలం చేస్తుండగా ఇక్కడ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రైతాంగం ఆందోళన చెందుతున్నది. వ్యవసాయరంగానికి అదునుపదును అనేది ముఖ్యం.ఇప్పుడు వానాకాలానికి సంబంధించినంత వరకు అదును దాటిపోయిందనే చెప్పొచ్చు.ఆలస్యమయ్యేకొద్దీ ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం ఎక్కువ అవుతుంది. అవసరం మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచినట్లు అధికారగణం పేర్కొంటున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఈసారి కూడా నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులను దగాచేశాయి. వీటివల్ల రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఏపుగా పెరుగుతున్నా పంట పండే సమయానికి పూత,కాయ రాకుండా పోతుందనే అనుమానం రైతులకు నిద్రలేకుండా చేస్తున్నది. నకిలీ, నాసిరకం అమ్మేవారిపై పాలకులు కూడా అంతకఠినంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది.చట్టం కూడా లోపభూయిష్టంగా ఉంది.కొత్త చట్టానికి రూపకల్పన చేసినా,దాన్ని కేంద్ర పెద్దలు అటకెక్కించారు. సమస్యల వలయంలో కూరుకొని నష్టాల ఊబిలో కూరుకుపోతున్న రైతుల్లో ఆత్మవిశ్వాసం కల్పించాలి. రైతు కన్నీరు దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.



చార్లెస్ కాలెబ్ కాల్టన్

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

## ప్రజావాక్కు

### పెరిగిన బియ్యం ధరలు

బియ్యం రేటు వింటేనే గుండె గుబేల్మంటోంది. గుండెల్లో దడ పుట్టించేలా తెలుగురాష్ట్రాల్లో బియ్యంధరలు పెరిగిపోయాయి. పదులుకాదు, వందలు కాదు ఏకంగా వేలల్లో ధరలు పెరగడంతో ప్రజలు హాహాకారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇవే పరిస్థితి ఇంకొంతకాలం కొనసాగితే బియ్యం కొనలేని పేద, మధ్య తరగతి ప్రజలు పస్తులతో కాలం గడపాల్సిన దుస్థితి వచ్చినా రావచ్చు. ఏరోజుకారోజు బియ్యం ధరలు పెరుగుతుండడంతో బియ్యం వ్యాపారస్తులు చెలరేగిపోతున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి ప్రజలపై అధికధరలభారాన్ని నెట్టేస్తున్నారు. డిమాండ్ కంటే తక్కువ బియ్యం సరఫరా చేయడం ద్వారా కృత్రిమ కొరతను చూపిస్తున్నారు.అధికారులు తక్షణంస్పందించి మిల్లర్లు, వ్యాపారస్తులపై కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ప్రభుత్వం కూడా నిర్లక్ష్య పూరిత వైఖరి అవలంబిస్తోంది. ఎంతో ఆర్భాటంగా ధరల స్థిరీకరణ కోసం రూ.వేల కోట్ల నిధులు కేటాయించామని చెప్పిన ప్రభుత్వం బియ్యం ధరను స్థిరీకరించడానికి ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ధరల మోతతో ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### యువతకు ఉపాధి కల్పించాలి

మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు వెళ్లి ఉద్యోగాలుచేస్తూ అక్కడే ఉంటున్నారు.మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాట యోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన,మానప్రాణాలు పోగొట్టుకున్నారు. మరి నేడు విదేశాలకు వెళ్లి తెల్లదొరలకు సలామ్ చేస్తూ వారికి సేవ చేయడం మంచిదేనా?పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు ఆపివేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### కఠిన చర్యలు తీసుకోవాలి

ఓటర్ల జాబితా తనిఖీల్లో పలువురు బిఎల్‌ఓలు, వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులునిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువలను అధికారులు కాపాడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మాతృభాషలకు ప్రోత్సాహం

సిబిఎస్‌ఈ అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020కూడా బలంగా చెబుతుంది. నాణ్యమైన బహుభాషా పాఠ్యపుస్తకాలు లభ్యత కష్టమవుతున్న నేపథ్యంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి పిల్లలకు 22 భారతీయ భాషల్లో కొత్త పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో అన్ని భాషలకు మంచి గుర్తింపు ప్రోత్సాహం లభించడమే కాక భిన్నత్వంలో ఏకత్వానికి మరింత సహాయపడుతుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండు సంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది సుప్రీంకోర్టుఈవిషయం తెలిపినా తెలియనట్టుప్రభుత్వం ఉంది. ఇదిన్యాయపరమైన అంశం. ఈ సమస్యకు పరిష్కారమెప్పుడు.

-సి.శేఖర్, పాలమూరు

### కఠినంగా శిక్షించాలి

మణిపూర్‌లో మహిళలపై జరిగిన దారుణ సంఘటనలు దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. చట్టాల్లోని లొసుగులు, కేసుల దీర్ఘకాలిక విచారణ వలన నిందితులు సులువుగా తప్పించుకుంటున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలుసైతం ఉపన్యాసాలు ఇవ్వడంతప్ప బాధితులకు ఎలాంటిన్యాయం చేయడంలేదు. నిందితులకు తక్షణం ఉరిశిక్ష లాంటి కఠిన శిక్షలు విధిస్తేనే ఇలాంటి దారుణాలు తగ్గుముఖం పడతాయి.శిక్షలు లేని చట్టాలు ఎన్ని ఉన్నా ప్రయోజనం ఉండదు.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతుపక్షపాతి ప్రభుత్వం అంటే ఇదేనా?

**వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతిక తను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందియడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది.**

చిట్టెడి కృష్ణారెడ్డి

ఆకలి తీర్చే అన్నదాతకు ఆకాశం కేసి చూడడం ఆగలేదు, పండించిన పంటలకు సరైన గిట్టుబాటు రావడం లేదు. పంటల భూములు సారం ఎంతుంది? ఏ పంట వేస్తే దిగుబడి వస్తుంది అని సూచనలు ఇచ్చే అధికార యంత్రాంగం అందుబాటులో లేకపోయింది. విత్తనాల ధరలు ఆకాశాన్ని అంటిపాయే. పంటలకు పట్టిన తెగుళ్లు, చీడపురుగు నివారణకు ఏ క్రిమిసంహారక మందులు వాడితే తగ్గిపోతాయో సూచనలు చేసే వ్యవసాయ నిపుణులు గ్రామగ్రామాన అందుబాటులో లేకపాయే.పండిన పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురాలేదు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్‌లో పండిన పంటలను అమ్మడానికి వ్యవసాయ హబ్బులు రాలేదు. అమ్మకానికి పంటల మార్పిడి ద్వారా వచ్చే ప్రయోజనాలను విడమర్చి చెప్పే వ్యవసాయ అధికారం అందుబాటులో లేకపాయే. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూసుడు తప్పులేదు. పెట్టుబడి కోసం రైతు భరోసా ఇచ్చినా అది సరిపోక ప్రైవేట్ వ్యక్తులపై ఆధారపడవలసిన అవసరం భారీగా పెరిగింది. ప్రతి సంవత్సరం బ్యాంకుల్లో తక్కువ వడ్డీ రేటుకు అప్పుతెచ్చుకొని, పంట పండిన వెంటనే ఆ రుణాన్ని తీర్చి మిగిలిన ఆ చిన్న ఆదాయంతో ఎంతో సంబరపడే రైతుకు, అప్పుల కుప్ప నిండుగా ఎప్పుడూ ఉండేటట్టు ప్రభుత్వమే చేసింది. రుణమాఫీల పేరుతో ఆశ కల్పించి, అవి సకాలంలో మాఫీ చేయకపోవడంతో తీసుకున్న అప్పులు కొండంతైపోయాయి. చక్రవడ్డీ, బారువడ్డీలు కలిపి రైతులకు ఆర్థిక భారం తడిసి మోపడయింది. రైతులను రుణ ఎగవేతదారులుగా ప్రభుత్వం చేసింది. రైతుబంధు బ్యాంకులకు బాకీలను తీర్చే బంధువైపోయింది. బ్యాంకులు రుణాలకు సంబంధించిన అకౌంట్‌లో ఏ ఇతర మార్గాల ద్వారా అకౌంట్‌లో డబ్బులు జమ అయినప్పుడు, వడ్డీ కింద వాటిని తీసుకోవడం జరుగుతుంది. దానితో రైతులు బ్యాంకింగ్ సదుపాయానికి మరింత దూరంగా వెళ్తున్నారు. ఈ పరిస్థితి కూడా రైతులను మరింత సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తుంది. సాగునీటి ప్రాజెక్టు పుణ్యమో లేక క్రమం తప్పకుండా వచ్చిన రుతువులతో సమృద్ధిగా వర్షాలు పడడంతోనో, సాగు విస్తీర్ణం పెరిగి ఉత్పత్తి పెరిగినా, ఉత్పత్తి పెరిగిన స్థాయిలో రైతుల ఆదాయాలు పెరగకపాయే. సమస్యలు తీరకపాయే.మరి రైతు రాజ్యం ఎలా అవుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో అమ్మినప్పుడు నేరుగా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో వేస్తున్నారు. కానీ పంట అమ్మిన తర్వాత దాదాపుగా నెల నుంచి రెండు నెలలు సమయం తీసుకోవడంతో రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి పంట అమ్మిన ఒకటి, రెండు రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేసినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. రైతులు పండిన ధాన్యాన్ని తూకం వేసే సమయంలో ఆ ధాన్యంలో తేమ ఉంది అని లేదా తాలు ఎక్కువగా ఉందని అనే నెపంతో రెండు నుంచి మూడు కేజీలు తరుగు కింద తీసివేస్తున్నారు. అంతేకాకుండా ఖాళీబస్తా బరువు పేరుతో మరొక కేజీని తీసి వేస్తున్నారు. ప్రభుత్వ నిర్వహణలో జరుగుతున్న మార్కెట్లను సైతం ఇలాంటివి యధేచ్ఛగా జరగడంతో సరైన మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతుకు ఈ తరుగు పేరుతో నిరంతరం దోపిడీ జరుగుతూనే ఉంది. చాలా మార్కెట్లో తూకం కొలతల్లో కూడా హెచ్చుతగ్గుల వల్ల రైతులు నష్టపోతున్నారు. గంటెడు భూమి కూడా సాగు చేయని భూస్వాములకి రైతుబంధు నిర్విఘ్నంగా ఇస్తున్న ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయడంలేదు. రాష్ట్రంలో ఎక్కువ శాతం భూములు కౌలు రైతుల చేతనే సాగు చేయబడుతున్నాయనేది అందరికి తెలిసిన అంశమే. కానీ కౌలు రైతుల సమస్యలను పరిష్కారంకోసం ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ వేసి, వారిని గుర్తించే విధివిధానాలు రూపొందించి, కౌలు రైతులకు ఆర్థిక సాయం చేయవలసిన అవసరంఉంది. భూస్వాములకు భూయాజమాన్య హక్కులపై ఎటువంటి ఇబ్బంది ఉండదనేభరోసా కల్పించిన రోజు కౌలు వీలునామాలు భూస్వాములు, కౌలురైతుల మధ్య స్వచ్ఛందంగా జరగడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువుల పంపిణీ ప్రభుత్వం చేస్తుందని ప్రకటించినప్పటికీ, ఆ హామీ నేటికీ కార్యాచరణ దాల్చలేదు. ఆ దిశగా ఎటువంటి ప్రయత్నం సాగడం లేదు. నేడు నాణ్యమైన విత్తనాల పేరుతో రైతులు అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఒకప్పుడు వారు పండించిన పంటల్లోనే మేలు రకమైన గింజలను విత్తనాలుగా వాడేటటువంటి పరిస్థితి ఉండేది. తద్వారా విత్తనాలకు అయ్యే ఖర్చు వారి మొత్తం ఉత్పత్తి వ్యయం లేకుండా ఉండేది. గొర్రెలు, మేకలు, పశుపోషణను లాభదాయకంగా చేయడానికి అవసరమైన ప్రోత్సాహకాలను ఇచ్చినట్లయితే మాంసం, పాల ఉత్పత్తులకు ఎటువంటి డోకా ఉండదు. దానితోపాటు వీటి ద్వారా సహజమైన ఎరువుల లభ్యం అవుతాయి కాబట్టి నేల సారవంతమైనదిగా ఉండటానికి అవకాశం ఉంటుంది. కావున ఇటువంటి అంశాలపైన అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉంది. తద్వారా పంట ఖర్చు తగ్గి, దిగుబడి పెరగడంతోపాటు ఆదాయం పెరుగుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా భారీ సాంకేతిక అభివృద్ధి, అవకాశాలు ప్రజల జీవితాలను మార్చేశాయి. అయితే ఈ అవకాశాలు వ్యవసాయరంగానికి గణనీయమైన ప్రయోజనం చేకూర్చలేదు. ప్రధానంగా వ్యవసాయంలో ఉత్పత్తి కేంద్రీకృత కార్యక్రమాల కోసం ఏర్పాటు చేయబడ్డాయి. ఉత్పత్తి- కేంద్రీకృత మౌలిక సదుపాయాల నుండి మార్కెట్ కేంద్రీకృత మౌలికసదుపాయాలకు మారడం, చిన్న,సన్నకారు రైతులకు మార్కెట్ యాక్సెస్ కల్పించడం అవసరం. ఇది సరైన సమయంలో సరైన మార్పు, రైతులు దీనికోసం ఎదురు చూస్తున్నారు. నేల ఆమ్లత్వం, పోషకస్థాయి, చారిత్రక దిగుబడి, ఒక క్షేత్రంలోని వాతావరణ వైవిధ్యాలను మెరుగ్గా విశ్లేషించడానికి కొత్త సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. అలాగే రైతులు వేసిన పంటలు అనివార్య కారణాల వల్ల నష్టపోయినట్లయితే వారికి పంట బీమా సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లయితే రైతులు ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన ఫసల్‌బీమా యోజనా లాంటి కార్యక్రమాన్ని అన్నిరాష్ట్రాలు కూడా తీసుకురావాల్సిన అవసరం ఉంది. వర్షాలపై ఆధారపడి ఎక్కువగా పంటలు వేసే తెలంగాణ ప్రాంతంలో పంటబీమా రైతుకు ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉంటుంది. రైతుల అందరి పంట బీమాలను రాష్ట్రప్రభుత్వం చెల్లించి, పంట బీమాపై పూర్తిస్థాయి అవగాహను ప్రతి రైతుకు వచ్చే విధంగా వివిధ కార్యక్రమాలు చేయాలి. వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతికతను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందియడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. ●



# దేశ ఆర్థిక పరిపుష్టికి మధ్యతరగతి బాసట!

బి. మధుపాళీ

భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తికానున్న తరుణాన దేశ జనాభాలో 2047 నాటికి మధ్య తరగతి వర్గాల జనాభా 102 కోట్లకు చేరుతుందని, నాటి దేశ జనాభా 166 కోట్లలో 61శాతం మిడిల్ క్లాస్ వర్గాలు ఉంటారని 'పీపుల్స్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ క్లాస్ (ప్రైస్)' అనే సంస్థ విడుదల చేసిన 'ది రైజ్ ఆఫ్ ఇండియాస్ మిడిల్ క్లాస్' అనబడే నివేదిక స్పష్టం చేస్తున్నది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతావని ఆర్థిక వ్యవస్థ సన్మార్గంలో రూపాంతరం చెందుతున్నదని, 2047 వరకు సాలీనా సగటున 6-7 శాతం అభివృద్ధి రేటు నమోదు అవుతుందని వివరించారు. ప్రైస్ సంస్థ 2014, 2016, 2021లో నిర్వహించిన సర్వేలో రెండు లక్షల కుటుంబాల వివరాలను పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ అధ్యయనం చేశారు.సాలీనా ఐదునుంచి 30లక్షల ఆదాయం నమోదు చేసిన కుటుంబాలను మధ్యతరగతి (మిడిల్ క్లాస్)గా వర్గీకరించారు. మధ్యతరగతిలో 5-15 లక్షల వార్షిక ఆదాయ కుటుంబాలను 'సీకర్స్'గా, 15-30 లక్షల ఆదాయ కుటుంబాలను 'స్ట్రైవర్స్'గా విభజించారు. ధనవంతుల్లో 30-50 లక్షల వార్షిక కుటుంబ ఆదాయం పొందే వర్గాన్ని 'నియర్ రిచ్' అని 1-2 కోట్ల ఆదాయం పొందే కుటుంబాలను 'షీర్ రిచ్' అని, 2 కోట్లకుపైగా ఆదాయం పొందుతున్న కుటుంబాలను 'సూపర్‌రిచ్' అంటూ వర్గీకరించారు. అత్యల్ప ఆదాయం పొందుతున్నవర్గాల్లో సాలీనా 1.25 లక్షల కన్న తక్కువ ఆదాయ కుటుంబాలను 'డెస్టి ట్యూట్స్' గా 1.25-5 లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలను 'ఆస్పైరర్స్'గా విభజించారు. దేశ ఆర్థిక రాజకీయ సంస్కరణలు ఫలిస్తే 2047 నాటికి అల్పాదాయ డెస్టిట్యూట్స్, ఆస్పైరర్స్ వర్గాల కుటుంబాలు గణనీయంగా తగ్గుతూ మధ్య తరగతి /సంపన్న కుటుంబాలు పెరుగుతాయని విశ్లేషించారు. 2047 నాటికి భారత కుటుంబ సగటు వార్షిక ఆదాయం 20 లక్షల వరకు చేరవచ్చనే శుభవార్తను వెల్లడించింది. 2016-21 మధ్యకాలంలో సంపన్నుల అభివృద్ధి రేటు 10 శాతం, మధ్య తరగతి వృద్ధిరేటు 4-7.5శాతం,పేదల్లో అభివృద్ధి రేటు 0.6 శాతం ఉంటుందని తేల్చింది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు క్రమంగా పెరగడం తప్పదని గ్రామీణ కుటుంబాలు ఉన్నత ఆదాయ వర్గాలకు చేరడం, పేదలు మధ్య తరగతి వర్గంలోకి, మధ్య తరగతి వర్గాలు ధనవంతుల వర్గంలోకి మారుతారని వివరించింది. 2016-21 మధ్యకాలంలో పట్టణాల్లో పేద కుటుంబాలు 7.6 శాతం పెరగనున్నట్లు అంచనా వేసింది. సంపన్న వర్గాలు పట్టణాల్లో, పేదలు గ్రామీణ భారతంలో విస్తరించారని తెలుస్తున్నది.ధనవంతుల కుటుంబాల్లో డిగ్రీ పొందిన యువత, నిరుపేదల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నారని నివేదిక స్పష్టం చేస్తున్నది. పేదల్లో 15శాతం పూర్తి నిరక్షరాస్యులు, 37శాతం మంది ప్రాథమిక పాఠశాల విద్య పొందిన బడుగులు ఉన్నట్లు తెలుస్తున్నది. విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆదాయం కూడా పెరుగుతున్నట్లు అధ్యయనం స్పష్టం చేసింది. ప్రైవేట్ ఉద్యోగాలు,స్వయం ఉపాధి పొందుతున్నవారిలో మధ్య తరగతి, సంపన్నవర్గాల యువత, అధికంగా ఉన్నట్లు విదితం అవుతున్నది. 2021లో పేదలు యేడాదికి సగటున 82,300 రూపాయలు ఖర్చు చేస్తున్నారని, సంపన్నుల 25రెట్లు అధికంగా రూ. 20.47 లక్షల వరకు వెచ్చిస్తున్నారని తెలుస్తున్నది. పేద వర్గాలు తమ ఆదాయంలో 67 శాతం కనీస అవసరాలకు, ముఖ్యంగా ఆహార పదార్థాల కొనుగోలుకు, మధ్యతరగతి వర్గాలు 51 శాతం, సంపన్నులు 44 శాతం ఖర్చు చేస్తున్నారని తెలిపింది. సంపన్నుల అధికంగా విలాసవంతమైన జీవన విధానాలకు (విహార యాత్రలు, ఆధునిక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఉన్నత విద్య లాంటి) తమ ఆదాయంలో 50 శాతం ఖర్చు చేస్తున్నారని అర్థం అవుతున్నది. దేశంలో మధ్యతరగతి వర్గాల ద్వారా ఆదాయం, వ్యయం, పొదుపు లాంటివి అధికంగా జరుగుతూ దేశ ఆర్థిక గమనానికి దోహదపడుతున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల కుటుంబాలకు విద్యుత్ అందుబాటు క్రమంగా పెరుగుతున్నదని, సురక్షిత తాగునీటి లభ్యతలో మధ్యతరగతి/ సంపన్నులకు మాత్రమే లభిస్తున్నదని, పేదలు వెనుకబడి ఉన్నారని తెలుస్తున్నది. 2021లో 30 శాతంపేద కుటుంబాలకు కుళాయి నీరు లభ్యం అవుతున్నదని, 50 శాతం కుటుంబాలు టాయిలెట్స్‌కు నల్లా నీటి సౌకర్యానికి దూరంగా ఉన్నాయని తేల్చింది. డిజిటల్ అనుసంధానంలో అసమానతలు గణనీయంగా తగ్గుతున్నాయని, 85 శాతం పేదలకు సెల్‌ఫోన్ సౌకర్యం అందుతున్నట్లు, 39 శాతం పేదలు ఇంటర్నెట్ కూడా వినియోగిస్తున్నారని, 90 శాతానికిపైగా పేద కుటుంబాలు సీలింగ్ ఫ్యాన్లను వాడుతున్నారని తెలుస్తున్నది. ●

# హద్దుల్లేని హామీలతో ఖజానాపై పెనుభారం

ఎం. ముకేశ్ వీరంటి

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడినట్లు కనిపిస్తుంది. ఒకపక్క పాత పథకాలకు నిధులు లేమి, మరోపక్క కొత్త పథకాలకి నిధుల కూర్పు ఉద్యోగులకు జీతాలు, కొత్త ఉద్యోగులకు వేతనాల సర్దుబాటు, పెన్షనర్లకు పెన్షన్లు వెరసి ఒకేసారి ఖజానాపై భారం పడటంతో ప్రభుత్వ ఖజానా ఖాళీగా కనిపిస్తుండడంతో ప్రభుత్వపెద్దలకు మింగుడుపడటం లేదు. మొన్నటివరకు వర్షాలు లేక ఇబ్బందులను ఎదుర్కొన్న రైతులు పుష్కలంగా పడిన వర్షాలకు ఏరువాక సిద్ధం చేసుకుంటున్నారు. ముందస్తుగానే రైతుబంధు అందించినా గత సంవత్సరం నుంచి రైతులకు మాదిరిగా ఈయేడాది రైతుబంధు ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడేలా ఐదు ఎకరాల వరకుసాగుకు సహాయం చేస్తే బాగుండేది కానీ పథకం ప్రారంభంలో 50 ఎకరాల వరకు ఉన్న ఏమి పర్వాలేదని ధరణిలో భూస్వాములకు వ్యవసాయం చేయని వారికీ అధిక భూమిని కౌలుకు ఇచ్చిన వారికి అధికార పార్టీ నాయకులకు ఈ పథకం లబ్ధి చూకూరడంతో అసలు రైతులు సంధికాలంలో సందిగ్ధంలో పడ్డారు. ఇప్పటి వరకు కౌలు రైతులకు అందించలేదు. పోడు రైతులకు రైతుబంధు ఇస్తామన్న హామీ నేటికీ కొన్ని జిల్లాల్లో అమలు కాలేదు. ఈ పథకం కింద 2023 జూన్ 26న పదకొండో విడత రైతుబంధు పెట్టుబడిసాయం రైతుల ఖాతాల్లోకి పంపిణీ ప్రారంభమయింది. రైతులు, భూ విస్తీర్ణం పెరగడంతో ఈ సీజన్‌లో రైతుబంధు కోసం రూ. 7,720.90 కోట్లు ఖర్చు చేసి 1.54 కోట్ల ఎకరాలకు గానూ 70 లక్షల మంది రైతులకు రైతుబంధు అందించింది. అలాగే 1.5 లక్షల మంది పోడురైతులకు చెందిన నాలుగు లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు సాయం అందించామని లెక్కలు చెపుతున్నా ఇంకా బ్యాంక్‌లో జమ కానీ రైతులు చాలా మందే కనిపిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం ఐదు ఎకరాల లోపల ఉన్నవారికి జమ అయ్యాయని మిగిలిన వారికి జమ కాలేదని ఇదేనిర్ణయం మొదలు తీసుకుంటే ఖజానాకు కొంచెం వెసులుబాటు దొరికేది. దీనితో ఈ పథకాన్ని వచ్చే యేడాది నుంచి కొంచెం కఠినతరం చేస్తారా అనే అనుమానాలు రాకమానడం లేదు. ఎన్నికలకోసమే ప్రారంభమైన ఈ పథకం నిజంగా దళిత సంక్షేమానికి పనికి వస్తుందనుకుంటే నిజం పొరపాటే. ఈ పథకం హుజురాబాద్ ఎన్నికలవేళ ప్రారంభించి ప్రభుత్వం ప్రెస్టేజ్‌గా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి పదిలక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఆర్థిక సాధికారతకు పరిపుష్టికి దోహదపడుతున్నమని చెప్పుకుంటున్న ఈ పథకంలో లోపభూయిష్టత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.నిజంగా ఈపథకం దళిత ఉన్నతికిఇస్తే దళితబంధు కంటే ముందు దళితులకుమూడు ఎకరాల భూమి ఇవ్వాలి. దీనివల్ల దళిత కుటుంబాలకు శాశ్వత



స్థిర ఆస్తి కలిపించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అవేవీ పట్టించుకోని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి ఇప్పుడు ఉన్న పళంగా ఖజానాపై ఈ పథకంలో భారం మోపాయి. రాష్ట్రంలో 2023 మార్చి 9 ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగినతెలంగాణ మంత్రివర్గం సమావేశంతో రెండవ విడత కింద 1,30,000 కుటుంబాలకు దళితబంధు పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో దళితబంధు వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయం జరిగింది. 1,30,000 వేల కుటుంబాలకు 10 లక్షల చొప్పున 13వేల కోట్లుఉన్న పళంగా కావాలి. దీనితో ఎన్నికల వేళ ఈ పథకానికి ప్రభుత్వం నిధులు కొరత కనిపిస్తుంది. సమాజంలో ఓట్ల శాతంలో అధిక మొత్తంలో ఉన్నా బిసిలలలో ఇతర కులవృత్తుల వారి ఓట్లను ఆకర్షించడానికి ముఖ్యమంత్రి బిసి బంధు ప్రవేశపెట్టారు. ప్రతి బిసి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించగానే జూన్ 20వ తేదీ కటాఫ్ డేట్ నిర్ణయించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలపై చిలుకు అప్లికేషన్లు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు. కానీ ఒక బిసి మంత్రి గంగుల కమలాకర్ నియోజకవర్గం అయిన కరీంనగర్‌లో మాత్రమే ఈపథకం కేవలం ఒక 15మందికి ఇచ్చి మిగిలిన వారికీ నిధుల లేమి కొరతను చూపిస్తున్నారు. ఎన్నికలవేళ వరకు ఎలాగైనా పూర్తిస్థాయిలో అందరికి ఇవ్వాలని ప్రభుత్వం ఇతర మార్గాలు అన్వేషిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నా గొల్ల కుర్మలను ఆదుకోవడం లక్ష్యంగా ఏర్పడిన రెండవ విడత గొర్రెల పంపిణీలో కేంద్ర రంగ సంస్థ ఎన్ జాతీయ సహకార సంస్థ రుణసహాయం నిలిపివేయడంతో గొర్రెల పంపిణీ ఆగిపోయింది. రెండో విడతలో రూ.6085 కోట్లతో లబ్ధిదారులకు 75 లక్షల గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలనేది లక్ష్యం కానీ ఎన్సీడీసీ నుంచి 4,500 కోట్ల రుణం కోరింది. మిగిలిన రూపాయలు 1585 కోట్లకు లబ్ధిదారులకు జమచేస్తూ కొనుగోలుకు వెచ్చించాలని ప్రణాళిక.కానీ ఎన్సీడీసీ మొదట్లో హామీఇచ్చి ప్రస్తుతం చేతులు ఎత్తివేయడంతో గొర్రెల పంపిణీలో జాప్యం జరుగుతుంది. సెప్టెంబర్ నెలాఖరులోగా ఏదోవిధంగా పంపిణీచేసి ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారు. ఇవేకాకుండా నెలవారీగా ఇవ్వాల్సిన నిధులు కార్యాలయాల భత్యాలు రెండు పడకగదులు ఇండ్ల నిర్మాణం, ఆసరా పెన్షన్లు ఉపకారవేతనాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పల్లె ప్రగతి, పంచాయతీ, ఉద్యోగుల సమ్మె, నివారణ రానున్న ఎన్నికల్లో రైతులు ఎదురు చూసే రుణమాఫీ లాంటి పథకాలకు నిధులు సేకరించడం ప్రభుత్వం వద్ద ఉన్నా ప్రధాన కర్తవ్యం. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం అసలే లోటు బడ్జెట్లో ఉండి ఎన్నికల సమీపిస్తున్న కొలది ప్రతిపక్ష పార్టీలు ఇస్తున్న హామీలకు దీటుగా మరిన్ని హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.రాష్ట్రంలో మిగులు బడ్జెట్‌గా ఉన్న ఖజానా నేడు మూడు లక్షల కోట్ల అప్పుగా ఉందని దేశ ఆర్థిక విత్తమంత్రి సెలవిచ్చారు. ముందు ముందు ఈ అప్పు మరింత పెరిగి ప్రజలు రుణగ్రస్తులుగా మారడంతోపాటు ఖజానా లోటును పూడ్చడం దుస్సాహసంగా మారనుంది. రాష్ట్ర ప్రభుత్వం ముందు గా ఆలోచించకుండా అలవికాని హామీలను ఇచ్చి నేడు ఖజానాపై పెనుభారం మోపుతోంది. దీనితో ప్రజలకు అటు ప్రభుత్వానికి అప్పుల కుప్పగా మారుతుంది. ●

# జీరో ఎఫ్ఐఆర్‌తో మణిపూర్ పోలీసులకు కొత్త చిక్కులు



## దర్యాప్తు చేయాలంటే భయం భయం

**న్యూఢిల్లీ, జులై24:** గత కొన్ని నెలలుగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్ల కుంపటి మండుతూనే ఉంది. ఈ క్రమంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానమే దీనిని సుమోటోగా తీసుకుని విచారించింది. మరోవైపు ఇప్పటివరకు మొత్తం 7గురు మహిళలపై లైంగికదాడి జరిగినట్లు అక్కడి వర్గాలు చెబుతున్నాయి.కాగా వివిధ నేరాలపై ఆ రాష్ట్రంలో నమోదైన జీరో ఎఫ్ఐఆర్‌లు అక్కడి పోలీసులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 6000కు పైగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు అక్కడి పోలీసు అధికారులు చెబుతున్నారు. వీటిని దర్యాప్తు చేసేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపాల్సి ఉండగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే నమోదు చేసుకుంటారు. దాన్ని ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ అంటారు. ఇది నేరం ఎక్కడ జరిగితే ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేస్తే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఆ తరువాత ఆ స్టేషన్ అధికారులే ఆ కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కి బదలీ చేస్తారు. నిర్భయ కేసు తరువాత వచ్చిన అనేక చట్టపరమైన మార్పుల్లో ఇదొకటి. జస్టిస్ వర్మ కమిటీ నివేదిక ఆధారంగా క్రిమినల్ లా నవరణ చట్టం 2013లో ఈ జీరో ఎఫ్ఐఆర్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. మణిపూర్ అల్లర్లలో దాదాపు 50 వేల మంది నిరాశ్రయులైనట్లు అంచనా. దీంతో తమకు జరిగిన అన్యాయంపై వారంతా వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. వాటిని పరిశీలించిన అధికారులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు కేసును బదిలీ చేయాల్సి ఉంటుంది. ఇటీవల కుకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలను మైతేయ్ వర్గానికి చెందిన కొందరు లైంగికంగా వేధించారు. ఈ ఘటన మైతేయ్ తెగ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తౌబాల్ జిల్లాలో చోటు చేసుకుంది. దీంతో అక్కడ కేసు నమోదు చేసేందుకు భయపడిన కుకీ తెగకు చెందిన బాధితులు సైకుల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాదాపు నెల రోజుల తర్వాత కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఇదే తరహా ఘటన ఇంఫాల్‌లోను చోటు చేసుకోగా సైకుల్ పోలీస్‌స్టేషన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదైంది. కేవలం ఈ ఒక్క పోలీస్ స్టేషన్‌లోనే 202 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు పోలీసులు చెబుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఆయా తెగల ప్రజలు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారు. స్థానికంగా ఫిర్యాదు చేసేందుకు వెళితే అక్కడ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తెగవారు అడ్డుకోవడమే దీనికి కారణమని తెలుస్తోంది. దీంతో తమ తెగ ఎక్కువగా నివసిస్తున్న ప్రాంత పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్‌లను నమోదుచేస్తున్నారు. మరావం ద్పుర్ పోలీస్‌స్టేషన్‌లో 1,700 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాజధాని ఇంఫాల్ పరిసర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలోనే అత్యధికంగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు సమాచారం. వీటిలో ఎక్కువ ఎఫ్ఐఆర్‌లు మైతేయ్ తెగకు చెందిన వారే దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులపై దర్యాప్తు చేయడం పోలీసులకు ఓ సవాలుగా మారుతోంది. ఈ రెండు తెగలకు చెందిన వారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను విచారించేందుకు పోలీసులు కూడా వెనకడుగు వేస్తున్నారు. దర్యాప్తు కోసం వారి ఇళ్లకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఒక తెగకు చెందిన పోలీసులు వస్తేనే వాళ్లు కూడా అనుమతిస్తున్నారు. లేదంటే దాడికి దిగుతున్నారు. దీంతో ఎఫ్ఐఆర్‌లో పేరు ఉన్న వారిని ఫోన్ ద్వారా కాంటాక్ట్ చేసి స్టేషన్ రప్పించి మాట్లాడుతున్నారు. దీంతో దర్యాప్తులో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని పోలీసు అధికారులు చెబుతున్నారు. మరోవైపు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఎక్కడోఒకచోట ధర్నాలు, ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో వారిని అదుపు చేసే హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా చూసేందుకే సమయం సరిపోతోందని, జీరో ఎఫ్ఐఆర్‌లపై దర్యాప్తు చేసేందుకు సమయం సరిపోవడం లేదని పోలీసులు చెబుతున్నారు.

# జ్ఞానవాపి మసీదులో సర్వేపై 26 దాకా 'సుప్రీం'స్టే



**న్యూఢిల్లీ, జులై 24:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. వారణాసి కోర్టు ఇచ్చిన ఈ సర్వే ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. రెండు రోజుల పాటు అంటే జులై 26 సాయంత్రం 5 గంటల వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి సర్వే చేపట్టరాదని ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి కోర్టు గత వారం కీలక తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం సోమవారం సర్వే ప్రారంభించింది. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వారణాసి కోర్టు సర్వే ఆదేశాలపై స్టే విధించాలని కోరింది. ఈ పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా ధర్మాసనం విచారణ జరుపుతూ సర్వే సమయంలో మసీదు ప్రాంగణంలో పురావస్తు అధికారులు తవ్వకాలు చేపడతారా? అని కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనికి కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ఒక్క ఇటుకనూ తొలగించట్లేదు. అలాంటి ప్రణాళిక కూడా లేదు. ప్రస్తుతానికి అక్కడకేవలం కొలతలు, ఫొటోగ్రఫీ, రాడార్ ప్రక్రియ మాత్రమే కొనసాగుతోంది. ఇది మసీదు నిర్మాణాలపై ఎలాంటి ప్రభావం చూపించదు' అని కోర్టుకు తెలిపారు. మసీదు ప్రాంగణంలో నిర్మాణాల తొలగింపు లేదా తవ్వకాలు చేపట్టట్లేదని ఎస్‌జి పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సిజెఐ ధర్మాసనం, సర్వేపై స్టే విధించింది. జులై 26 వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి శాస్త్రీయ సర్వే చేపట్టరాదని స్పష్టం చేసింది. వారణాసి కోర్టు ఆదేశాలపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతినిచ్చింది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మితమైందని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించి నిర్ధారించాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని కీలక తీర్పు వెలువరించింది. అయితే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతరపద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది.

# సూడాన్ విమానాశ్రయం వద్ద కూలిన విమానం

## నలుగురు సైనిక సిబ్బంది సహా 9 మంది మృత్యువాత

**ఖర్టోమ్(సూడాన్), జులై 24:** పోర్టు సూడాన్ విమానాశ్రయం వద్ద విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు సైనిక సిబ్బందిసహా తొమ్మిది మంది మరణించినట్లు సైన్యం తెలిపింది. ఆదివారం నాటికి సూడాన్ సైన్యానికి, పారా మిలిటరీకి మధ్య కొనసాగుతున్న యుద్ధం 100వ రోజుకు చేరుకుంది. విమానంలో తలెత్తిన సాంకేతిక కారణంగా వల్ల పోర్టు సూడాన్ విమా నాశ్రయంలో ప్రయాణికులతో వెళుతోన్న అంటోనోవ్ విమానం సోమవారం కూలిపోయిన ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో నలుగురు సైనిక సిబ్బంది కూడా ఉన్నారని సూడానీస్ సైన్యం ఆన్‌లైన్‌లో పోస్టు చేసింది. ఈ ప్రమాదంలో ఒక శిశువు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడని సైన్యం తెలిపింది. సూడాన్ సైన్యం, పారా మిలిటరీకి చెందిన రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య గత ఏప్రిల్ 15న యుద్ధం మొదలైందని, ఆ రోజు డార్‌ఫుర్ ప్రాంతంలో రాకెట్ల దాడిలో కనీసం 16 మంది మృత్యువాత పడ్డారని అల్‌జజీరా పేర్కొన్నది. ఈ యుద్ధం దక్షిణ దార్‌ఫుర్‌లోని న్యాలా రాజధాని వద్ద మొదలైందని స్థానిక లాయర్ల సంఘం తెలిపింది. అంతేకాకుండా.. ఈ యుద్ధంలో స్నిపర్స్ పశ్చిమ డార్‌ఫుర్ ప్రజలను,చాద్‌కు సమీపంలోని రాజధాని ఎల్-జెనెయినాను లక్ష్యంగా చేసుకున్నారు. దాంతో భీతావహులైన వేలాది మంది ప్రజలు సరిహద్దుల గుండా పారిపోతున్నారని అల్‌జజీరా తెలిపింది. పశ్చిమ డార్‌ఫుర్ ప్రాంతం నుంచి వేలాది మంది ప్రజలు సరిహద్దులకు సమీపంలో ఉన్న చాద్‌లోకి పారిపోతూనే ఉన్నారు. అయితే చాద్‌కు చేరుకున్న శరణార్థులతో ఘర్షణ చోటుచేకుని పెద్ద ఎత్తున హింస పెరగడాన్ని తాము గమనించామని డార్‌ఫుర్ బార్ అసోసియేషన్ పేర్కొన్నది. సూడానీస్ నగరమైన ఓమ్‌దుర్మాన్‌లో నివాస ప్రాంతంలో జరిగిన వైమానిక దాడుల్లో డజన్ల కొద్దీ మరిణించారని, దాంతో సూడాన్ యుద్ధం అంచున ఉన్నట్లయిందని రెండు వారాల క్రితం ఐక్యరాజ్య సమితి హెచ్చరించిందని సిఎన్ఎన్ తెలిపింది. అలాగే ఈ నెల 8న జరిగిన వైమానిక దాడిలో 22 మంది ప్రాణాలు కోల్పోగా చాలా మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపారు. దేశంలో సూడాన్ సైన్యానికి ప్రత్యర్థి సైనిక దళాలకు మధ్య అంతర్గత పోరు నెలల తరబడి కొనసాగుతున్నది. రాజధాని నగరం ఖర్తోమ్ తర్వాత ఉన్న ఓమ్‌డూర్మాన్‌లోని నివాస ప్రాంతాలపై చోటుచేసుకున్న దాడి కారణంగా లెక్కలేనంత మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలియజేసింది. సౌదీ అరేబియాలో బుర్హాన్, దాగ్లో ప్రతినిధుల మధ్య సంధి విషయమై చర్చలు కొనసాగుతున్నాయి. అయితే సంధి విషయమై తమకు ఎటువంటి సమాచారం లేదని సూడాన్ ప్రభుత్వం తోసిపుచ్చింది.



# అమెరికా నౌకాదళానికి మొదటి మహిళా చీఫ్

**వాషింగ్టన్, జులై 24:** అమెరికా నావికా దళానికి నూతన అధిపతిగా అధ్యక్షుడు జో బైడెన్ లీసా ఫ్రాంచెట్టి పేరును ప్రతిపాదించారు. ఒకవేళ యుఎస్ సెనేట్ గనుక బైడెన్ ప్రతిపాదనను సమర్థిస్తే, అడ్మిరల్ లీసా ఫ్రాంచెట్టి అమెరికా నావికా దళాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి మహిళగా చరిత్ర సృష్టిస్తారు. జో బైడెన్ ప్రతిపాదన అయితే చేశారు కానీ అందుకు యుఎస్ సెనేట్ ఆమోదించాల్సిన అవసరముంది. అధికార యంత్రాంగాన్ని నియమించడంలో అమెరికా కాంగ్రెస్‌కు భారత పార్లమెంటు కంటే విశేష అధికారాలుంటాయి. కాకపోతే ఈ ప్రతిపాదనకు రిపబ్లికన్లు కూడా మద్దతు తెలపాల్సి ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ, లీసా ఫ్రాంచెట్టి గత 38సంవత్సరాలుగా ఆమె స్వీకరించిన ప్రతి పదవికి వన్నె తీసుకొస్తూ అమెరికా నావికా దళానికి విశేష సేవలందించారు. ప్రస్తుతం ఆమె అమెరికా నావికా దళానికి వైస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. లీసా అమెరికా నౌకాదళంలో ఫోర్‌స్టార్ అడ్మిరల్‌గా నియమించబడిన రెండో అధికారి.

ఒకవేళ ఆమె నియామకంపై సెనెట్లో గ్రీన్ సిగ్నల్ వస్తే అమెరికా నావీకి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన తొట్టతొలి మహిళగా నిలు స్తారన్నారు. రిపబ్లికన్లకు అమెరికా నౌకాదళం పేరు ప్రఖ్యాతలు గురించి, దాని సామర్థ్యం గురించి పరిజ్ఞానం ఉందనే అనుకుంటున్నాను. దేశఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేసే విధంగా తొలి మహిళా అడ్మిరల్ నిర్ణయాన్ని వారు ఆమోదిస్తారని అనుకుంటున్నానని అన్నారు.



లీసా ఫ్రాంచెట్టి

# కిమ్‌ను అదుపు చేసేందుకు మరో అణు జలాంతర్గామి రాక!

**సియోల్, జులై 24:** రోజుల వ్యవధిలోనే అమెరికాకు చెందిన రెండో అణుశక్తి జలాంతర్గామి దక్షిణ కొరియాలో లంగరేసింది. లాస్ ఏంజెల్స్ శ్రేణికి చెందిన యుఎస్ఎస్ అన్నాపోలిస్ జలాంతర్గామి జిజు ద్వీపంలో ఆగింది. ఉత్తరకొరియా క్రూయిజ్ క్షిపణి ప్రయోగాలు నిర్వహించిన కొన్ని గంటల్లోనే అమెరికా అణు జలాంతర్గామి ప్రత్యక్షం కావడం విశేషం. శత్రువుల నౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేయడానికి అమెరికా ఈ సబ్‌మెరైన్‌ను వాడుతుంది. యుఎస్ఎస్ అన్నాపోలీస్‌లో ఓ న్యూక్లియర్ రియాక్టర్ కూడా ఉంది. తాజాగా జిజు ద్వీపం నుంచి ఈ సబ్‌మెరైన్‌కు అవసరమైన నిత్యావసరాలను సేకరిస్తోంది. కానీ ఉత్తరకొరియా మాత్రం అమెరికా నౌకాదళం దక్షిణి కొరిచాకు శిక్షణ ఇస్తోందని, అందుకే ఈ జలాంతర్గామి వచ్చిందని అనుమానిస్తోంది. వారం క్రితం అమెరికా అణు క్షిపణులను ప్రయోగించే సామర్థ్యమున్న జలాంతర్గామి యుఎస్ఎస్ కెంటకీ, బుసాన్ రేవుకు వచ్చిన విషయం విదితమే. ఈ పరిణాం ఇక్కడ ఉద్రిక్తతను మరింత పెంచింది. ఈ అంశమే తాము దక్షిణ కొరియాపై అణుదాడి చేయడానికి కారణం కావచ్చని ఉత్తరకొరియా రక్షణ మంత్రి హెచ్చరికలు జారీచేశారు. 1980ల తర్వాత ఒక ఎస్ఎస్‌బిఎన్ ఆ ప్రాంతానికి రావడం ఇదే తొలిసారి. ఓ అమెరికా సబ్ మెరైన్ దక్షిణ కొరియా జాలాల్లోకి గత వారం వచ్చింది. ఇది జరిగిన వారంలోపే మరో అణుశక్తి జలాంతర్గామి రావడం విశేషం. ఉత్తరకొరియాలోకి చొరబడి అక్కడి దళాలకు దొరికిపోయిన అమెరికా సైనికుడు ట్రావిస్ కింగ్ అప్పగింతపై చర్చలు మొదలయ్యాయి. యునైటెడ్‌నేషనల్స్ కమాండ్, ఉత్తరకొరియా ఈ చర్చలు చేపట్టాయి. ఈ విషయాన్ని అమెరికా నేతృత్వంలోని మల్టీనేషనల్ కమాండ్ వెల్లడించింది. కొరియా యుద్ధం సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యవస్థ ద్వారా ఈ చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. తాము సైనికుడి భద్రతపై ఆందోళన చెందుతున్నట్లు అమెరికా పేర్కొంది.




# అర్ధరాత్రి భార్య, మేనల్లుడిని చంపి.. గన్‌తో కాల్చుకున్న ఎసిపి



**పుణె, జులై 24:** మహారాష్ట్రలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ పోలీస్ అధికారి తన భార్య, మేనల్లుడిని సర్వీస్ రివాల్వర్‌తో కాల్చి, అనంతరం తనను తాను కాల్చుకుని చనిపో యాడు. ఈ ఘటన పుణెలో చోటు చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, అమరావతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ భరత్ గైక్వాడ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకున్నారు. అంతకంటే ముందు తన భార్య మోని(44), మేనల్లుడు దీపక్(35)లను తుపాకీతో కాల్చి చంపాడు.

సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. అయితే గైక్వాడ్ భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుణెలో ఉంటున్నారు. గైక్వాడ్ అమరావతి ఎసిపిగా విధులు నిర్వహించి ఇంటికి వచ్చిన తర్వాతే ఇలా జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. మరోవైపు ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించి, ఆ ముగ్గురినీ జూపిటర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారు చనిపోయి నట్లు వైద్యులు తెలిపారు. కాగా కాల్పులపై కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.


# కెనడాలో భారతీయ విద్యార్థిపై దాడి..చికిత్స పొందుతూ మృతి



**టొరంటో, జులై 24:** కెనడాలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఓ భారతీయ విద్యార్థి మృతి చెందాడు. గుర్‌విందర్ నాథ్ (24) ఒంటారియో ప్రావిన్స్‌లో పిజ్జా డెలివరీబాయ్‌గా పని చేస్తున్నాడు. జులై 9న మిస్సిసాగా ప్రాంత్రంలో పిజ్జా డెలివరీ చేసేందుకు వెళ్లిన గుర్‌విందర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి, అతడి వాహనాన్ని దొంగిలించారని పలు సంస్థలు తెలిపాయి. ఈ దాడిలో గుర్‌విందర్ తల, శరీర భాగాల్లో తీవ్ర గాయాలు కావడంతో అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జులై 14న మృతి చెందినట్లు టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తెలిపింది.' గుర్‌విందర్ మృతి ఎంతో బాధాకరం. అతడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాం' అని టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ సిద్ధార్థ్ నాథ్ ప్రకటించారు. గుర్‌విందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక పోలీస్ అధికారి ఫిల్ కింగ్ తెలిపారు.' గుర్‌విందర్ నుంచి వాహనాన్ని దొంగిలించాలనే ప్రణాళికతోనే నిందితులు పిజ్జా ఆర్డర్ చేసి నట్లు విచారణలో వెల్లడైంది. దాడి అనంతరం నింది తుల్లో ఒక వ్యక్తి గుర్‌విందర్ వాహనాన్ని తీసుకుని అక్కడినుంచి పరారైనట్లు గుర్తించాం. దాడి జరిగిన ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నిందితుడు వాహనాన్ని విడిచి వెళ్లాడు. ప్రస్తుతం వాహనాన్ని ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించాం. నిందితుల్ని త్వరలోనే పట్టుకుంటాం' అని ఫిల్ కింగ్ తెలిపారు. జులై 27న గుర్‌విందర్ మృతదేహాన్ని భారత్‌కు తరలించనున్నారు. ప్రస్తుతం చివరి సెమిస్టర్ పరీక్షల కోసం గుర్‌విందర్ కెనడాలో ఉన్నాడని, చదువు పూర్తి కాగానే సొంతంగా పిజ్జా ఔట్‌లెట్ ఓపెన్ చేయాలని కలలు ఉన్నాడని, అంతలోనే ఇలా జరగడం ఎంతో బాధాకరమని అతడి స్నేహితులు తెలిపారు. గుర్‌విందర్‌పై దాడిని ఖండిస్తూ, అతడికి నివాళిగా సుమారు 200 మంది భారతీయ విద్యార్థులు మిస్సిసాగాలో క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు.


# ఇండోనేసియాలో ఘోర ప్రమాదం

## పడవ బోల్తా పడి 15 మంది దుర్మరణం



**జకార్తా, జులై24:** ఇండోనేషియాలోని సులవెసి ద్వీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడంతో ఓ పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 15 మంది దుర్మరణం చెందారు. ఈ బోటు ఆగ్నేయ సులవెసి ప్రావిన్స్‌లో లాంటో గ్రామం నుంచి మరో గ్రామానికి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. చెక్కతో చేసిన ఈ బోటులో కేవలం 20 మంది ప్రయాణికులు మాత్రమే వెళ్లగలరు. కానీ బోటు నిర్వాహకులు దాదాపు 50 మంది వరకు ప్రయాణికులను ఎక్కించినట్లు అధికారులు తెలిపారు. దీంతో బయల్దేరిన కాసేపటికే పడవ బోల్తా పడింది. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో 15 మంది మృతదేహాలను గుర్తించారు. నీటిలో పడిపోయిన ఆరుగురిని సహాయక సిబ్బంది కాపాడగా మరో 27 మంది ఈదుకుంటూ బయటకు రాగలిగారు. ఇండోనేషియా 17 వేలకు పైగా దీవుల సముదాయం. ఇక్కడ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి ఫెర్రీలు, పడవలనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే భద్రతా ప్రమాణాలు సరిగా పాటించకపోవడం, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతుంటాయి. 2018లోసామర్థ్యానికి మించి ఓ పడవలో 200 మంది ప్రయాణించడంతో అది బోల్తా పడింది. ఆ ఘటనలో 167 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రష్యా ఆక్రమణ నుంచి సగం భూభాగానికి విముక్తి: అమెరికా విదేశాంగ మంత్రి




**వాషింగ్టన్, జులై 24:** యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని చాలా భూభాగాన్ని రష్యా ఆక్రమించుకొంది. అయితే రష్యా ఆధీనంలో ఉన్న సగం భూభాగాన్ని ఉక్రెయిన్ తిరిగి సొంతం చేసుకున్నట్లు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ వెల్లడించారు. ఓ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.' ఉక్రెయిన్ నుంచి రష్యా ఇప్పటి వరకు ఆక్రమించిన సగం భూభాగాన్ని విడిపించుకోగలిగింది. ఆ భూభాగాన్ని తిరిగి దక్కించుకునేందుకు ఉక్రెయిన్ ఎంతో శ్రమించింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ ఎదురుదాడి ఇలానే కొనసాగుతుంది. ఇది రోజులు, వారాల్లో ముగిసేది కాదు. చాలా నెలల పాటు కొనసాగవచ్చు. ఉక్రెయిన్ దక్షిణాన ఉన్న కొన్ని గ్రామాలతో పాటు తూర్పున శిథిలమైన బఖ్ముత్ నగరం చుట్టూ ఉన్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది' అని అన్నారు. అమెరికా తయారు చేసిన ఎఫ్-16 యుద్ధ విమానాలను ఉక్రెయిన్ పొందుతుందా? అని అడిగిన ప్రశ్నకు ఆంటోనీ స్పందిస్తూ ఎఫ్-16 యుద్ధ విమానాలు ఉక్రెయిన్‌కు అందుతాయని నమ్ముతున్నాను. కానీ అవి చేరే లోపు వారి పైలట్లు సరైన శిక్షణ పొంది, వాటిని సమర్థంగా వినియోగించుకోవడానికి సిద్ధంకావడం ముఖ్యం' అని తెలిపారు. ఆగస్టులో 11 దేశాల సంకీర్ణ కూటమి ఉక్రెయిన్ పైలట్‌లకు డెన్మార్క్‌లో ఎఫ్-16 యుద్ధ విమానాలను నడిపేందుకు శిక్షణ ఇవ్వనుంది. రొమేనియాలో కూడా ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఎఫ్-16 యుద్ధ విమానాల కోసం ఉక్రెయిన్ చాలా కాలం గా అమెరికాకు విజ్ఞప్తి చేస్తోంది. అయితే గత నెలలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవన్ తుది నిర్ణయం తీసుకోలేదు. యుద్ధ విమానాల పంపిణీ, శిక్షణకు కనీసం 18 నెలల సమయం పడుతుందని అమెరికా అధికారులు అంచనా వేశారు.

# ఆర్ఆర్‌టిఎస్‌కు రూ.415 కోట్లు ఇవ్వాల్సిందే: ఢిల్లీ సర్కార్‌కు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, జులై 24:** రీజనల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టిఎస్)కు రెండు నెలల్లో రూ. 415 కోట్లు చెల్లించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం గత మూడేళ్లలో ప్రకటనల కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేయగలిగినప్పుడు తప్పనిసరిగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సైతం నిధులు సమకూర్చవచ్చు అంటూ జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియా ధర్మాసనం మందలించింది. గత విచారణలో అయితే ఆర్ఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం నిధులను ఖర్చుచేయలేమని ఢిల్లీ ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు తెలిపింది. దీంతో ధర్మాసనం గత మూడేళ్లలో చేసిన ప్రకటనల జారీ కోసం చేసిన ఖర్చులకు సంబంధించిన వివరాలను రెండువారాల్లోగా ఇవ్వాలని గతంలో ఆప్ సర్కార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. రీజనల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ అనేది ఢిల్లీ, ఘజియాబాద్, మీరట్ నగరాలను కలుపుతూ నిర్మిస్తున్న రైలు కారిడార్. దీని పొడవు 82 కిలోమీటర్లు, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.31,632 కోట్లు, ఈ మార్గంలో సెమీ హైస్పీడ్ రైళ్లు నడవనున్నాయి. ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ర్యాపిడ్ ఎక్స్ ప్రాజెక్ట్ ఫేజ్ 1 కింద ఉన్న మూడు ర్యాపిడ్ రెడ్‌కారిడార్లలో ఇదీ ఒకటి. అయితే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించేందుకు ససేమిరా అనడంతో సుప్రీంకోర్టు మందలించింది.

# మద్యం తాగి కారు నడిపిన న్యూజిలాండ్ మహిళా మంత్రి రాజీనామా



**వెల్లింగ్టన్, జులై 24:** ఆమె ఓ దేశ న్యాయశాఖ మంత్రి. మద్యం తాగి కారు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి కారణం అయ్యారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బ్రీతింగ్ పరీక్ష నిర్వహించగా ఆమె మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను అరెస్టు చేయబోగా తీవ్రంగా ప్రతిఘటించారు. కానీ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. విషయం గుప్పుమనడంతో చివరికి పదవికి రాజీనామా చేశారు. ఈ ఘటన న్యూజిలాండ్‌లో చోటు చేసుకుంది. న్యూజిలాండ్ న్యాయశాఖ మంత్రి కిరి అలెన్‌ను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆమె పదవికి రాజీనామా చేశారు. మద్యం తాగి కారును అతివేగంగా నడిపారు. దీంతో ఓ పార్కింగ్‌లోని వాహనాలను ఆమె కారు ఢీకొంది. వెంటనే పోలీ సులు అక్కడకు చేరుకుని పరీక్షించగా ఆమె మద్యం తాగినట్లు తేలింది. దీనికి తోడు ఆమె అరెస్టుకు సహకరించ లేదు.చివరికి ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తరలించి నాలుగుగంటలపాటు ఉంచారు. తాజాగా ఆమె కోర్టులో కేసును ఎదు ర్కోవాల్సి ఉంది. ఈ కారణంగా మంత్రి సోమ వారం పదవికి రాజీనామా చేశారు.


మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటాన్ని ధరిస్తున్న ప్రజ్ఞ

# మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటం దక్కించుకున్న ప్రజ్ఞ పుల్లేటికుర్రులో హార్షాతిరేకాలు

**అంబాజీపేట,జూలై 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో విద్యాభ్యాసంతో పాటు, సంప్రదాయ నృత్యకళలు, ఫైన్ఆర్ట్స్, చదరంగం, ఫ్యాషన్ డిజైనింగ్‌లో తర్ఫీదు పొందిన కోనసీమ అమ్మాయి అయ్యగారి ప్రజ్ఞ మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటంను దక్కించుకోవడంతో కోనసీమ వాసులు హార్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. పోలెండ్ దేశంలో జరిగిన అందాల పోటీల్లో ప్రజ్ఞ మిస్ సుప్రనేషనల్ (అతీతజాతి) కిరీటాన్ని కైవశం చేసుకుంది. పోలెండ్‌లో ఈ నెల 14న జరిగిన మిస్ సుప్రనేషనల్ ఆసియా గ్రాండ్ ఫినాలేలో వివిద దేశాలనుండి 70 మంది పాల్గొనగా భారత్ తరుపున పాల్గొన్న ప్రజ్ఞ కిరీటం సాధించి దేశ ప్రతిష్టలు ఇనుమడింపజేసింది. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన ప్రజ్ఞకు చిన్నతనం నుండే అమ్మ, అమ్మమ్మలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు, ఆమె 7వ ఏటనుండే భరతనాట్యంలో శిక్షణ ఇప్పించారు. 10వ ఏటనుండే ఫ్యాషన్ డిజైనింగ్ చేయాలనే తపనను గుర్తించిన తండ్రి శ్రీనివాసరావు హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో చేర్పించారు. భరతనాట్యంలో దేశవ్యాప్తంగా 70 ప్రదర్శనలిచ్చి మరిన్ని పేరు ప్రతిష్ఠలు సంపాదించింది. ఆత్మరక్షణకోసం కరాటే, తన భావాలకు ప్రతిరూపమిచ్చే చిత్రకళ, ఫైన్ఆర్ట్స్, మేధస్సుకు మరింత పదునుపెట్టే చదరంగంలో కూడా ఎన్నో అవార్డులు గెలుచుకుంది. హైదరాబాద్ స్థిరపడిన ప్రజ్ఞ కుటుంబం సొంతూరు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు. దాదాపు 25 ఏళ్ళ క్రితమే ప్రజ్ఞ తండ్రి శ్రీనివాసరావు, తల్లి మాధవిలు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. శ్రీనివాసరావు సోదరి దేశరాజు పద్మ అమలాపురంలో ఉంటున్నారు. తనమేనకోడలు ప్రజ్ఞ మిస్ సుప్రనేషనల్ కిరీటం దక్కించుకోవడంతో సంతోషం వ్యక్తం చేసింది. అలాగే పుల్లేటికుర్రులోని అయ్యగారి కుటుంబాల్లో హార్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.


తెలంగాణ లిక్కర్ రవాణాచేస్తూ పట్టుబడిన ఎంఎల్ఏ వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ చిత్రాలను ప్రదర్శిస్తున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు

## అవినీతి అక్రమాల అడ్డా జగ్గయ్యపేట

### మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూలై 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు అదుపు లేకుండా పోయిందని, అవినీతికి అడ్డాగా జగ్గయ్యపేటకు మార్చివేశారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. జగ్గయ్యపేటలోని తన నివాసంలో సోమవారం రాజగోపాల్ మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాల నుండి గంజాయి వ్యాపారానికి జగ్గయ్యపేట కీలక అడ్డాగా మారిందన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గంజాయి వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోందన్నారు. అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేకుండా స్థానిక ఎంఎల్ఏ ప్రతిపక్ష నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తుండటం సిగ్గుచేటన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుండటంతో విద్యార్థులు, యువకులు గంజాయికి బానిసలవుతూ ఘర్షణలకు దిగుతున్న సంఘటనలు, దొంగతనాలకు పాల్పతున్న విషయాలు ఇక్కడి ప్రభుత్వ తీరుతెన్నులను సుస్పష్టం చేస్తున్నాయన్నారు. నాలుగు రోజుల క్రితం ఎంఎల్ఏ వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ తెలంగాణ నుండి అక్రమంగా లిక్కర్‌ను ఆంధ్రాలోకి తీసుకువస్తూ పట్టుబడ్డారన్నారు. ఈమేరకు పోలీసులు అరెస్ట్ చేసిన చిత్రాలను ప్రదర్శించారు. అలాగే గతంలో నల్గొండ జిల్లాలో ఇదే విధంగా పట్టుబడింది ఎవరో ఎవరి అనుచరులో ప్రజలకు తెలుసునన్నారు. ఓడిపోతామన్న భయంతో, టిక్కెట్ కూడా రాదన్న అసహనంతో తమపై ఆరోపణలు చేస్తున్న వారి గురించి నియోజకవర్గ ప్రజలు అవగాహన చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఏ పద్ధతి మార్చుకుని అక్రమాలను ఆపివేయాలని లేనిపక్షంలో ప్రజలే తగు రీతిలో బుద్ధి చెపుతారని అన్నారు. కాగా సమావేశంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, నాయకులు క్రి శేషగిరిరావు (చిన్నా), షేక్ సత్తార్, సయ్యద్ అన్వర్, వేదులపురి సైదేశ్వరరావు, మారేపల్లి శౌరి, షేక్ మదార్ సాహెబ్, వంకాయలపాటి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. గత 385 రోజులుగా పట్టణంలో కొనసాగిస్తున్న అన్నక్యాంటీన్‌లో సోమవారం 615 మంది క్షుద్బాధను తీర్చుకున్నారు.


రోడ్డుపైగల గుంటల్లో వరినాట్లు వేస్తూ నిరసన తెలుపుతున్న షేర్‌మహ్మద్‌పేట గ్రామ ప్రజలు

## షేర్‌మహ్మద్‌పేట గుంటల రోడ్డుపై వరినాట్లు

**జగ్గయ్యపేట, జూలై 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట-గండ్రాయి రోడ్డును నిర్మించాలని నినాదాలుచేస్తూ రోడ్డుపై పడిన గుంటల్లో సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ మహిళలు వరినాట్లువేసి తమ నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మండల, జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, గ్రామ మహిళలు మాట్లాడుతూ వర్షాకాలం వర్షాకాలం వచ్చిందంటే ఈరోడ్డుపై ప్రయాణించటం ప్రాణ సంకటంగా మారిందన్నారు. పాదచారులు, ద్విచక్ర వాహన దారులు బురద నీటితో నిండివున్న ఈరోడ్డు గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈరోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నా అధికారులు, పాలకుల్లో ఇంత వరకు చలనం రాలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగమణి తోపాటు దంతాల రాజేశ్వరి, దంతాల వెంకటేశ్వర్లు, కోట కృష్ణ, ఎస్.రామనాథం, సిమ్మసర్తి దుర్గ, నిర్మల, మేడ గురవమ్మ, నాగమ్మ, భూలక్ష్మి, పగిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ధర్మపురికి సోషల్ మీడియా బాధ్యతలు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌కు సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించాలని బిజెపి నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కమలం పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో సోషల్ మీడియా బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కెసిఆర్ సర్కార్ అవినీతిని ఎంపి అరవింద్ సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకుని వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది.

# అత్యాచారానికి గురై, అనుమానాస్పద పరిస్థితుల్లో బాలిక మృతి

## బాలిక కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాకారం అందించిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా పామర్రు మండలం నిబానుపూడికి చెందిన ఓ మైనర్ బాలిక అత్యాచారానికి గురై, అనంతరం అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందింది. నాలుగు రోజుల కితం స్కూల్‌కు వెళ్ళిన బాలిక శవమై కన్పించింది. తొమ్మిది తరగతి చదువుతున్న బాలిక ఈ నెల 20వ తేదిన స్కూల్‌కు వెళ్ళింది. అయితే ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఈ నెల 21న పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాలిక ఆచూకి కోసం గాలిస్తున్న పోలీసులు నాలుగు రోజుల తరువాత మువ్వమండలంలోని సూరసానిపల్లి వద్ద పంట కాల్వలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. దీంతో కేసును తీవ్రంగా తీసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. నిమ్మకూరు తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలికతో కొండిపర్రుకు చెందిన యువకుడు లోకేశ్‌తో ప్రేమలో ఉన్నట్లు గుర్తించారు. లోకేశ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతను తెలిపిన వివరాలతో కేసు మిస్టరీ వీడింది. అతడు ఈ నెల 20న బాలికను మాటలతో నమ్మించి తన బైక్‌పై ఉయ్యూరు రామచంద్ర లాడ్జికి తీసుకుని వెళ్ళాడు. లోకేశ్, అతనికి సోదరుడు వరుసయ్యే నరేంద్ర, లంకా రాజేష్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. తరువాత బాలికను మరుసటి రోజు గ్రామసమీపంలో వదిలివెళ్ళిపోయారు. అయితే బాలికను నిందితులు చంపారా?, తరువాత కాల్వలో పడేసారా? అనే అంశంపై స్పష్టత రాలేదు. నిందితులనుంచి ఈ వివరాలను పోలీసులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. బాలిక అత్యాచారం, మృతి ఘటనపై ఏపీ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. కమిషన్ చైర్మన్ ఈ అంశంపై విచారణకు ఆదేశించింది. సీఎం జగన్ సైతం బాలికపై అత్యాచారం, మృతి ఘటనను తీవ్రంగా తీసుకున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించింది. బాలిక కుటుంబానికి ఈ మొత్తానికి చెక్కును హోం మంత్రి తానేటి వనిత, గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, కలెక్టరు రాజాబాబులు అందజేసారు. బాదిత కుటుంబానికి మనో ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని, మైనర్‌బాలిక అత్యాచారానికి గురై మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు, ఇటువంటి పరిస్దితులు ఏ కుటుంబానికి రాకూడదన్నారు. దుర్మార్గంగా అత్యాచారానికి చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి తానేటి వనిత తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం. ఫోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు మంత్రి వివరించారు.

# పేదల అభ్యున్నతిని సహించలేని స్థితిలో విపక్షాలు: సిఎం జగన్



**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల అభ్యున్నతిని సహించలేని స్దితిలో విపక్షాలున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని భూములను పెత్తందారులకే అప్పగించాలనే లక్ష్యంతో వ్యవహరించారన్నారు. అక్కడ పేదలకు ఇళ్లు ఇస్తామంటే న్యాయస్దానాలను ఆశ్రయించారన్నారు. అన్నింటిని అధిగమించి ఇళ్ళు నిర్మిస్తున్నామన్నారు. ఈ విషయంలోనే పేదలకు మంచి చేయాలని చేపట్టిన ప్రతి పనిని చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు. అనుకూల శక్తులు, కనీస గుర్తింపు లేని సంఘాలు ప్రయత్నించాయన్నారు. అమరావతి జోన్-5 పరిధిలో పేదల ఇళ్ళకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా జరిగిన సభలో ఆయన విపక్షాల వైఖరిపై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం చేయని మంచిని నాలుగేళ్ళుగా చేసిన చూపించామన్నారు. మంచి చేస్తున్న మన ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు. అక్క చెల్లెమ్మల సాధికారతకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. పేదల పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదా?, పెత్తందారుల పిల్లలే ఇంగ్లీష మీడియం చదవాలా? అంటూ నిలదీసారు. పేదల శత్రువులపై పేదలు సాధించిన విజయం ఇదన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలందరికి ఈ రోజు మరిచిపోలేని రోజుగా పేర్కొన్నారు. ఎన్నో అవరోధాలను అధిగమించి ఇళ్ళు నిర్మిస్తున్నామన్నారు. ఇళ్ళు కట్టిస్తానంటూ గతంలో చంద్రబాబు మోసం చేసారని ఆరోపించారు. పేదవాడికి ఇల్లు రాకూడదని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. పేదలకు ఇల్లు రాకూడదనే వీరందరి కుట్ర అన్నారు. దీని కోసం సుప్రీంకోర్టుకు వెళ్ళి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్దితి మన రాష్ట్రంలోనే చూసామన్నారు. మరెక్కడా ఉండదంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా సంక్షేమ పథకాలు అమలులో ముందుకు సాగిపోతుమన్నారు. ప్రజలు, దేవుని దయ ఉన్నంత కాలం తాము అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం జగన్ సభా ప్రాంగణానికి వెళ్ళే సందర్భంలో పలువురు లబ్దిదారులను ఆయన పలుకరించారు.

దివ్యాంగుల సైతం సీఎం జగన్‌కు తమ విజ్ఞప్తులు అందచేసారు. సీఎం జగన్ తాడేపల్లి నుంచి వెంకటాయపాలెం హెలిప్యాడ్ దగ్గరదిగగానే పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆయనకు స్వాగతం పలికారు.

# తెలంగాణలో అధికారమే బిజెపి లక్ష్యం

## ● పార్టీ తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్

**హుస్నాబాద్, జులై 24, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో కాంగ్రెస్‌పార్టీ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇద్దరూ తోడుదొంగలేనని దొందూదొందేనని బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్వహణకమిటీ అధ్యక్షుల, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. సోమవారనాడు హుస్నాబాద్ పట్టణంలోని శుభంగార్డెన్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ఆత్మీయసమ్మేళన కార్యక్రమానికి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కుటుంబపాలనకు దోపిడీ విధానలకు స్వస్తిపలికేలా బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛమైన పాలనను తీసుకురావాలనే కసితో దేశంలోని ప్రధాని మోదీ సీరియస్‌గా యోచిస్తున్నారని రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ ఓటు వేస్తే అధి ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీకే వెళుతుందని రాజేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గద్దెను దింపడమే లక్ష్యంగా కమలం శ్రేణులు తీవ్రంగా కష్టించి పనిచేయాలని వరంగల్ సభావేదికపై నరేంద్రమోదీ, జెపినడ్డాలు పిలువునిచ్చిన విషయాన్ని రాజేందర్ ఊటంకించారు.

తెలంగాణ రాష్ట్రం బాగుకోసం తాను 14ఏళ్ళు కష్టించి పనిచేసినా అర్థంలేని ఆరోపణలో తనను ఇంటికి పంపారని బిఆర్ఎస్ పార్టీ తీరుపై ఈటెల రాజేందర్ దుమ్మెత్తిపోశారు. తమది రైతుల, సంక్షేమపాలన అని చెప్పుకునే కెసిఆర్ పేదలకోసం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి శిథిలావస్థకు చేరుకుంటున్నా అవి ఇంతవరకు పేదలకు అందించిన దాఖలాలు లేవని తీవ్రంగా మండిపడుతూ ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి రాగానే ఒక ఇంటిలో ఇద్దరు వృద్దులు ఉన్నా వారికి ఇరువురికి ఫించన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధరను అందిచాల్సిన ప్రభుత్వం మార్కెట్‌లో తరుగు పేరిట రైతాంగాన్ని దోచుకుతింటున్నారని మండిపడ్డారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం అసలు రైతుల రుణమాఫీని ఎందుకు ఇస్తలేదని ప్రశ్నించారు. ఈ మారు కూడా బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే పేదల బతుకులను ఆగం చేస్తాదని ప్రజలు గమనించి తగిన రీతిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఈటెల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్రకార్యవర్గసభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలొడ్డి పోరాడిన యువతకు ఉపాధి అవకాశాలు లేక అన్నమో రామచంద్రా అంటూ బిక్కచచ్చిపోతున్నారని యువతను ఆదుకునేందుకు తనకు హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలకోసం ముందస్తుగా వచ్చే మాసంలో జాబ్‌మేళాను నిర్వహిస్తానని సురేందర్‌రెడ్డి ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రతీ పేదింటి ఆడబిడ్డకు ఆడశిశువును జన్మిస్తే తాను స్వయంగా వారికి జెఎస్ఆర్ మహాలక్ష్మి కానుక పేరిట 5వేల 116 రూపాయలను డిపాజిట్ చేస్తానని ప్రకటించారు. అలాగే నియోజకవర్గంలోని జర్నలస్టులకు 20లక్షల రూపాయలను వెచ్చించి ప్రమాదభీమా సౌకర్యాన్ని కల్పిస్తానని జన్నపురెడ్డి సేరేందర్ ప్రకటించారు. అలాగే హుస్నాబాద్ ప్రాంతానికి గోదావరి నీటిని తెప్పించి ఆడబిడ్డల కాళ్ళు కడుగుతానని ప్రకటించుకున్న శాసనసభ్యులు సతీష్‌కుమార్ గౌరవెల్లి ప్రాజెక్టులోకి 8.4టిఎంసిల నీటిని నింపితేనే రాబోయే ఎన్నికల్లో నామినేషన్ వేయాలని లేనిపక్షంలో పోటీనుండి తప్పుకోవాలని సవాల్ విసిరారు. ఒకవేళ 8.4నీటిని గౌరవెల్లి ప్రాజెక్టులో నీటిని నింపితే తాను


హుస్నాబాద్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్

సతీష్‌కుమార్‌ను హీరోగా ప్రకటించి తాను శాసనసభకు రంగంలో ఉండనని ప్రకటించారు. అసలు నిజం చెప్పాలంటే వొడితెల సతీష్‌కుమార్ ఎలా స్థానికుడు అవుతాడో నిరూపించాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కోమటి సత్యనారాయణ, ఖమ్మం వెంకటేశం, లక్కిరెడ్డి తిరుమల, బత్తుల శంకర్‌బాబు, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, దొడ్డి శ్రీనివాస్, బొప్పిశెట్టి భీమేశ్వర్, ఆయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన చందా లింగయ్య దొర

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిమాణిక్‌రావు ఠాక్రేను ఆ పార్టీ మాజీ జడ్పీచైర్మన్ చందా లింగయ్య దొరసోమవారం కలిశారు. ఠాక్రేకు మర్యాద పూర్వకంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి లింగయ్య దొరసత్కారం చేశారు. పినపాక నియోజకవర్గంలోని సమకాలిన రాజకీయ పరిస్థితులు వివరించారు. ప్రజలు గత తొమ్మిది ఏళ్ళుగా నిర్లక్ష్యంకు గురవుతున్నారని ఠాక్రేకు వివరించారు. క్షేత్రస్థాయి సమస్యలపై కాంగ్రెస్ శ్రేణులు స్పందించి వారితో కలిసి పోవాలని ఈ సందర్భంగా ఠాక్రె ఆయనకు హితబోధ చేశారు. పినపాక నియోజకవర్గంటిపిసిసి సభ్యుడు డా. చందా సాంతోష్‌కుమార్‌ఆయన వెంట వున్నారు.

# థర్మల్ పవర్‌ప్లాంట్లకు సరిపడా బొగ్గు నిల్వలు

## బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** దేశంలోని థర్మల్ పవర్ ప్లాంట్లకు (టిపిపి) సరిపడా బొగ్గు లభ్యత ఉందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటి వరకూ 33.46 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వ ఉన్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఉన్న బొగ్గు నిల్వతో పోలిస్తే 28 శాతం ఎక్కువ.

గనుల నుండి అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉన్న బొగ్గు లభ్యత, రవాణా, నిల్వల తోపాటు, థర్మల్ పవర్ ప్లాంట్లలో గత ఏడాది 76.85 మిలియన్ టన్నులు ఉండగా, ఇప్పుడది 103 మిలియన్ టన్నులుగా ఉందని వివరించింది. ఇది గత ఏడాది కంటే 34 శాతం ఎక్కువ. ఈ నెలతో బొగ్గు ఉత్పత్తిని గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది.

దీంతో పాటు, అదనంగా, బొగ్గు కంపెనీలు ఎగువ సీమ్‌ల నుండి బొగ్గును వెలికితీయాలని ప్రణాళికలు వేశాయని వెల్లడించింది. ఫలితంగా ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ బొగ్గు ఉత్పత్తి గత సంవత్సరం 236.69 మిలియన్ టన్నుల నుండి 258.57 మిలియన్ టన్నులుగా ఉందని తెలిసింది. అదే సమయంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు బొగ్గు పంపకాలు 233 మిలియన్ టన్నులుగా ఉన్నాయని పేర్కొంది.

# కృష్ణానదికి వరద మొదలు

## జూరాల గరిష్ట నీటి మట్టానికి చేరిన 'భీమా'

## ఎస్సారెస్పీలో 63.109 గోదావరి టిఎంసిల నీరు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** గోదావరితో పాటు కృష్ణానదిలో జల రాశులు పరుగులు తీయడం ప్రారంభించింది. మహారాష్ట్ర కర్నాటక రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని కృష్ణాపరివాహక ప్రాంత రైతులు కూడా ఊపిరి తీసుకుంటున్నారు. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని గోదావరి ప్రాజెక్టులు జలకళ సంతరించుకొని రైతాంగంకు భరోసాను నింపింది. గోదావరి నదిపై తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తొలి ప్రాజెక్టు శ్రీరామాసాగర్ ప్రాజెక్టులోకి సోమవారం రాత్రి వరకు 63.109 టిఎంసిల నీరు వచ్చి చేరింది. సోమవారం ఉదయం 8 గంటలకు ఎస్సారెస్పీ కి 15777 క్యూసెక్కుల వరద మాత్రమే వస్తుండగా మధ్యాహ్నం వరకు అదనంగా 3,945 క్యూసె క్కులు వరద కూడా జతపడినది. మొత్తంగా ఎస్సారెస్పీకి ఎగువ నుంచి19722 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వస్తున్నది. ఈ ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 90.3టిఎంసిలు ఉంది. కడెం, స్వర్ణ, శ్రీపాద ఎల్లంపల్లి, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు జలకళతో సంతరించుకొని ఉన్నాయి. గోదావరికి తోడు ఇపుడు కృష్ణా నదికి కూడా నీటి జాడలు కపడుతున్నాయి. భీమ నుంచి వస్తున్న వరదతో జూరాల నిండుకుండాల మారింది. జెన్‌కో అధికారులు అక్కడ జల విద్యుదుద్పత్తి ప్రారంభించారు. తొమ్మిది యూనిట్ల ద్వారా కరెంటును తయారు చేస్తున్నారు. మరోవైపు కృష్ణపరివాహక ప్రాంత ప్రాజెక్టుల్లోకి నీరు చేరడంతో రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయి. ఆలమట్టి లోకి లక్ష క్యూసెక్కులకు పైగా వరదనీరు వస్తున్నది. ఆలమట్టిలో 55 టిఎంసిల నీరు ఇప్పటికే వచ్చిచేరింది అందులోకి మరో 45 టిఎంసిల వరకు నీరు వస్తే కిందకు నీటిని వదలుతారు. నిజామ్‌సాగర్‌లో 11.383 టిఎంసిల నీరు వచ్చి చేరింది. 17.802 టిఎంసిల గరిష్ఠ నీటి మట్టం ఈ ప్రాజెక్టుకు వుంది. సుమారు నెలపదిహేనురోజులు ఆలస్యంగా వర్షాలు కురిసినా దక్షిణ, ఉత్తర తెలంగాణ ప్రాంతం లోని భారీ, మధ్య, చిన్నతరహా ప్రాజెక్టులు నిండుతుండటంతో ఖరీఫ్ సీజన్‌పై రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితులు లేకుండా పోయింది. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాల్లోకి ఆగస్టు మొదటి వారం వరకు ఓ మోస్తారు వరదనీరు వస్తుందని ఆయకట్టురైతాంగం కోటి ఆశలతో ఆశిస్తున్నారు.

| సం. | ప్రాజెక్టు పేరు | గరిష్ట నీటిమట్టం (టిఎంసిలలో) | ప్రస్తుత నీటిమట్టం (టిఎంసిలలో) | ప్రాజెక్టులోకి వచ్చేవరద (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| 1. | అలమట్టి | 129.72 | 64.41 | 114445 |
| 2. | నారాయణపూర్ | 37.64 | 9.09 | 13675 |
| 3. | జూరాల | 9.66 | 8.15 | 26244 |
| 4. | తుంగభద్ర | 105.788 | 25.416 | 47294 |
| 5. | శ్రీశైలం | 215.81 | 34.24 | 6664 |
| 6. | నాగార్జున సాగర్ | 312,05 | 142.97 | 2682 |
| 7. | పులిచింతల | 45.77 | 18.73 | 8532 |
| 8. | శ్రీరామసాగర్ | 90.32 | 63.109 | 19773 |
| 9. | కడెం | 7.60 | 5.320 | 9477 |
| 10. | శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.54 | 47738 |
| 11. | ఎల్ఎండి | 24.07 | 12.3 | 2973 |
| 12. | సింగూర్ | 29.92 | 21.27 | 3047 |
| 13. | నిజామ్‌సాగర్ | 17.80 | 11.37 | 6230 |

### జూపార్కు గంధం చెట్ల నరికివేత కేసులో

## నలుగురు సెక్యూరిటీ గార్డులు తొలగింపు

**హైదరాబాద్ (చార్మినార్), జులై 24, ప్రభాతవార్త :** నెహ్రూ జూలాజికల్ పార్కులో ఈ నెల 20వ తేదీన గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి ఏడు గంధం చెట్లు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లిన సంఘటనలో జూపార్కులో విధులు నిర్వహిస్తున్న నలుగురు సెక్యూరిటీ గార్డులను జూ అధికారులు విధులు నుంచి తొలగించారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని ఏడు గంధం చెట్లను గుర్తు తెలియని దొంగలు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లిన విషయంవిధితమే. కాగా జూపార్కు క్యూరేటర్ ప్రశాంత్ బాజిరావు పాటిల్ జూపార్కులో పనిచేస్తున్న నలుగురు సెక్యూరిటీ గార్డులను విధినిర్వాహణలో ఆలసత్వం వహించినందుకు విధులు నుంచి తొలగించారు. జూపార్కులో గంధంచెట్లు నరికివేసిన కేసును పోలీసులు విచారి స్తున్నారు.

## డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** పోలీసు కొలువులకు ఎంపికైన అభ్యర్థులు జిఓ నంబర్ 46ను రద్దుచేయాలని కోరుతూ సోమవారం నాడు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు. లోకల్ అభ్యర్థులకు అన్యాయంగా వున్న ఈ జిఓ వల్ల అన్ని జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. 200మంది వరకు ఆందోళనకారులు డిజిపి కార్యాలయం వద్దకు వున్నట్లుండి తరలిరావడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# సమస్యలకు అర్ధవంతమైన పరిష్కారం దక్కాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జూలై 24 ప్రభాతవార్త :స్పందన దరఖాస్తులకు అర్ధవంతమైన పరిష్కారం చూపా లని సంబంధిత అధికార్లను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టరు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీ ఓపెన్ అవ్వని విధంగా ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి మన మీద నమ్మకంతో వారి సమస్యల పరిష్కారానికి వస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకుని అధికారులు త్వరితగతిన చక్కని పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి ప్రశాంతి అన్నారు.సోమవారం స్పందన ద్వారా 186 ధరఖాస్తులు అందాయి. వాటిలో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి.పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామం కోడిగట్టు. జగనన్న కాలనీ నివాసి. పి.మురళీ. ఇంటి పన్ను, మంచి నీళ్ళ ట్యాఫ్ పన్ను వెయ్యమని యంపిడివో, గ్రామ పంచాయతీ చుట్టూ తిరుగుతున్నను ఫలితం లేదు. నాకు న్యాయం చెయ్యండి. న్యూ జ్యోతి లెప్రసీ వెల్ఫేర్ అసోసియేషన్, భీమవరం పురపాలక సంఘం పరిధి, 7 వార్డు, గాంధీ నగర్ గునుపూడి కాలనీ సభ్యులు వంగూరి వీర్రాజు, జి రాము. కాలనీ దగ్గరలో చెరువు ఉంది. చెత్త చెదారం మురుగు నీరు మా ఇండ్లలో వస్తుంది. దుర్వాసన వలన దోమలు వలన మా పిల్లలు, మేము అనారోగ్యం పాలవుతున్నం. పరిశీలించి మాకు న్యాయం చేయండి.గణపవరం మండలం సరిపల్లి గ్రామం పోలుపర్తి సూర్యప్రకాశ రావు. నా పంట భూమి నాన్ అగ్రికల్చర్ భూమిగా నమోదయింది. అగ్రికల్చర్ భూమిగా మార్చి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించవలసిందిగా కోరినారు.ఆచంట మండలం అయోధ్య లంక మర్రిమూల నివాసి. కొప్పాడి రాంబాబు. నాకు ఉన్న 10 సెంట్లు కొబ్బరి తోట కలదు.పట్టాదారు పాసు బుక్ లో



నమోదు చేయించి న్యాయం చెయ్యగలరు. ఆకివీడు మండలం అజ్జమూరు గ్రామ నివాసి. బచ్చు కృష్ణారావు గ్రామ పంచాయితీ సాధారణ నిధులు దుర్వినియోగం అయ్యాయి. పంచాయతీ కార్యదర్శి ఎన్ని అర్జీలు పెట్టినా సరైన సమాధానం ఇవ్వడం లేదు. విచారణ చేయించండి.

# నిర్మాణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పద్ధతుల కోసం

## విస్తృత పరిశోధనలు : ముంబై ఐఐటి ప్రొఫెసర్



తాడేపల్లిగూడెం,జూలై24,ప్రభాతవార్త : నిర్మాణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పద్ధతులను తీసుకురావడానికి దేశంలో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని ముంబై ఐఐటి సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు డాక్టర్ ప్రకాష్ నంతగోపాలన్ తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లో ఆధునిక నిర్మాణ వస్తువులు, అభ్యాసాల ప్రస్తుత భవిష్యత్తు అవకాశాలు అనే అంశం పై వారం రోజులు పాటు (24 నుంచి 30 వరకు) నిర్వహించనున్న వర్క్‌షాప్ ను సోమవారం ప్రారంభించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని సెర్బ్-డిఎస్‌టి సహకారంతో ఏపీ నిట్ నిర్వహిస్తోంది. కార్యక్రమ కన్వీనర్ గా సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.భరణీ దరన్, కో ఆర్డినేటర్ గా డాక్టర్ ఎస్.ఎం.సుబాని వ్యవహరించారు. ముఖ్య అతిథి ప్రకాష్ నంతగోపాలన్ మాట్లాడుతూ త్రీడి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ ప్రాధాన్యత, ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. ఈ విధానం ద్వారా తక్కువ ఖర్చుతో కూడిన కాంక్రీట్ నిర్మాణాలను తయారుచేయవచ్చని వివరించారు. ఏపీ నిట్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ నిర్మాణ రంగంలో నిష్ణాతులైన నిపుణుల ఆలోచనలను ఒకరికొకరు పంచుకోవడానికి, నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకోవడానికి ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కె.శాస్త్రి, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి.సందీప్, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 25 మంది పరిశోధకులు పాల్గన్నారు.

# సచివాలయాల వ్యవస్థ ద్వారానే ప్రజలకు సంక్షేమాలు ఎమ్మెల్యే తలారి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలంలోని పి కన్నాపురం సచివాలయంలో సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు అర్హత ఉంటే చాలు సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు కులం,మతం, వర్గం, రాజకీయ పార్టీ చూడకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల్ని జగనన్న ప్రభుత్వం అందిస్తుందన్నారు.అలాగే అర్హత ఉండి లబ్ధి పొందని కుటుంబం అంటూ జగన్న ప్రభుత్వంలో ఉండకూడదని అనేదే జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. అలాగే ప్రజలకు సచివాలయ స్థాయిలోనే సమస్యల్ని పరిష్కరించి ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడటమే జగనన్న ప్రభుత్వం లక్ష్యం అందులో భాగంగానే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యల్ని తెలుసుకుని అధికారులు పరిష్కరించబోతున్నారు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా ఉచితంగా అందించబోతున్నారు.అర్హత ఉండి లబ్ధిపొందని వారు ఉంటే.వారికి అవసరమైన పత్రాలు అందించి వారి తరపున అధికారులే అన్నీ పూర్తి చేస్తారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల మండల యువనేత బొండాడ వెంకన్న బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ నెంబర్ చెలికాని రాజాబాబు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, సంద్రకుంట సర్పంచ్ గిరి,ఎమ్మార్వో సతీష్ ,ఎంపీడీవో సుబ్బరాయన్,హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, పి కన్నాపురం పార్టీ ప్రెసిడెంట్ దాసరి రాంబాబు,పోలీస్ శాఖ ఉన్నతాధికారులు,మండలం సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు,సొసైటీ ప్రెసిడెంట్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం :

## ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ వెల్లడి

ప్రభాతవార్త–ఏలూరు : గోదావరి వరద కారణంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో త్రాగునీటి ఎటువంటి కొరతా లేకుండా చర్యలు తీసుకున్నామని ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సత్యనారాయణ తెలిపారు. కుక్కునూరు మండలం దాచారం గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో తాగునీటికి ఎటువంటి కొరతా లేదని, వరద ముంపు ప్రభావం ప్రారంభం కాగానే, వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము,కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామాల ముంపు ప్రాంతాలకు చెందిన ప్రజలను శుక్రవారం దాచారం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. వెంటనే వారికి తాగునీరుకి ఎటువంటి కొరతా రాకుండా ఉండేలా శుక్రవారమే 50 వేల వాటర్ ప్యాకెట్లు సిద్ధం చేయడం జరిగిందని అంతేకాక రెండు హ్యాండ్ బోర్లు వేయడం జరిగిందన్నారు. వాటితోపాటు ట్యాంకర్ల ద్వారా కూడా ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని సత్యనారాయణ తెలియజేసారు. వరద ముంపు ప్రాంతాలలో ఎటువంటి తాగునీటి కొరత లేకుండా ఆర్ డబ్ల్యూఎస్ శాఖకు సిబ్బందితో నిరంతరం పరిశీలిస్తున్నామని సత్యనారాయణ తెలియజేసారు.

# ఎడతెరిపి లేకుండా.....

## ఏలూరు పశ్చిమ జిల్లాలో వర్షం - పొంగిన వాగులు వంకలు- నిలకడగా గోదావరి



ప్రభాతవార్త నరసాపురం : విజ్జేశ్వరం వద్ద 9.16 లక్షల క్యూసెక్కుల నీరు ను సముద్రంలోకి వదులుతున్నారు .ఇది 10 లక్షలు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు భద్రాచలం కూనవరం వద్ద కూడా గోదావరి నెమ్మదిగా మొదటి ప్రమాద హెచ్చరిక కు దగ్గరవుతోంది .ఏలూరు పశ్చిమ జిల్లాలో వర్షపాతం సోమవారం ఎక్కువగానే నమోదయింది. ఆదివారం కురిసిన వర్షంతో ముదినేపల్లి మండలం ముద్దయిపోయింది 10 సెంటీమీటర్ల పైగా వర్షపాతం ఇక్కడ నమోదయింది. కుక్కునూరు వేలేరుపాడు ప్రాంతాల్లో కూడా నాలుగు నుండి ఆరు సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. క్యాచ్ మెంట్ ఏరియాలో వర్షం జోరు పెరిగింది .ఉమ్మడి పశ్చిమ జిల్లాల్లో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది .ఒక మాదిరి నుండి భారీగా వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో జనజీవనం ఇబ్బంది కలిగింది కొన ఊపిరితో ఉన్న రహదారులపై ప్రయాణించటం ఊపిరి పోయేంత పని అయింది. చాలా బస్సులను డిపోలకే పరిమితం చేశారు .ఆటోలు కూడా అడప తడప తిరిగాయి .వర్షం మరో ఐదు రోజులు చెప్పడంతో ఎటువంటి విపత్తు వస్తుందోనని గోదావరి ఏ మేరకు పెరుగుతుందోనని జనం భయపడుతున్నారు. ఈ వారం గడిస్తే తప్ప వాతావరణ పరిస్థితి జనాన్ని ఒడ్డుకు చేర్చ దు .వర్షం వరద తోడైతే గోదావరి పరివాహక ప్రాంత ప్రజల జనజీవనం చెన్నాభిన్నమవుతుంది .దీంతో ప్రజలు రాబోయే విపత్తు ఏ స్థాయిలో ఉంటుందోనని అంచనాలు కడుతున్నారు వర్షాలు వరదల కారణంగా కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి.

# షాపుల ధ్వంసం పై మాధవ నాయుడు ఫైర్

## వైయస్సార్ విగ్రహం తొలగించాలని డిమాండ్

ప్రభాతవార్త నరసాపురం : జిల్లా కేంద్రం జంప్ అయినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఎమ్మెల్యే ముదునూరు ప్రసాద్ రాజు పై ఎప్పటికప్పుడు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఇటీవల వాటికి మరింత పదును పెట్టారు. అవకాశం దొరికినప్పుడల్లా విమర్శలు గుప్పిస్తున్నారు . సమస్యల పక్షాన నిలబడి ముదునూరిపై ఆరోపణలకు సిద్ధమవుతున్నారు .తాజాగా సోమవారం స్టీమర్ రోడ్ లోని ఆక్రమణల తొలగింపు విషయమై ఎమ్మెల్యే పైన కమీషనర్ పైన తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ముందు వైఎస్సార్ విగ్రహాన్ని సెంటర్లో తొలగించాలని లేనిపక్షంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని పక్కనే పెడతామని హెచ్చరించారు. అత్యంత దారుణంగా రోడ్డుకు అడ్డంగా నిర్మించిన వైయస్సార్ విగ్రహాన్ని వదిలిపెట్టి డ్రైనేజీ పేరుతో షాపు యజమానుల దుకాణాల ముందు భాగం నుండి లోపల ఐదారు అడుగులు స్థలాన్ని తీసుకోవడానికి షాపులను పగలు కొట్టడం బాధాకరమన్నారు.



వచ్చేది శ్రావణమాసం అని అసలే వ్యాపారాలు లేక జిల్లా కేంద్రం వెళ్లిపోయాక పూర్తిగా నాశనమైన మార్కెట్ను మరింత ధ్వంసం చేయడం సీజన్ ముందు వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే ఇంటి విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు .కమిషనర్ వెంకటేశ్వరరావు పూర్తిగా వైసిపి కార్యకర్తగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు . వ్యాపారస్తులకు నోటీసులు ఇవ్వకుండా షాపులు ఎలా ధ్వంసం చేస్తారని ప్రశ్నించారు. షాపుల రికార్డులను కమిషనర్ కి ఎందుకు ఇవ్వాలని నిలదీశారు . రస్తులతో పాటు తెలుగుదేశం నాయకులు కూడా ఆయన వెంట ఉన్నారు.

# క్షతగాత్రుల పాలిట “సంజీవని”గా మారిన అంబు”లెన్స్”



**ప్రభాతవార్త–ఏలూరు :** ఒక్క ఫోన్ చేస్తే చాలు... కుయ్ కుయ్ అనే మోతతో వెంటనే ఎంత దూరంలో ఉన్నా నిమిషాల వ్యవధిలో ఆగమేఘాలపై వచ్చేస్తాయి... రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారినిగాని, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారిని గాని, గర్భిణీలను సైతం హుటాహుటిన సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేరవేయడమే వాటి లక్ష్యం... ప్రకృతి విపత్తుల సమయంలో కూడా వీటి సేవలు తప్పనిసరి... మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సకాలంలో వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో దివంగత వైయస్.రాజశేఖర్ రెడ్డి ఆలోచనలో నుండి పుట్టిన మానస పుత్రికే ఆరోగ్యశ్రీ సేవలో ముఖ్య పాత్ర పోషిస్తున్న 108,104 అంబులెన్స్ లు... విలువ కట్టలేని ప్రాణాలను కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఈ అంబులెన్స్ సేవలను ఎంత కొనియాడిన తక్కువే అవుతుందని చెప్పవచ్చు... వైద్య సేవల అవసరమయ్యే రోగికి సకాలంలో అంబులెన్స్ లోనే ప్రాథమిక వైద్య సేవలు అందించి నిర్ణీత సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చే రోగుల నుండి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా విధులు నిర్వహిస్తున్న ఈ సర్వీసులకు గుర్తింపు అంతంత మాత్రమేనని చెప్పవచ్చు... ఎందుకంటే సుదూర ప్రాంతంలో గాయపడిన లేక అనారోగ్యం పాలైన క్షతగాత్రులు, రోగులను సమయంతో పని లేకుండా సాధ్యమైనంత మేర సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో చేర్చేందుకు వీరు అందిస్తున్న సేవలు కంటే ఆసుపత్రికి చేరిన తర్వాత వైద్యులు అందించే వైద్య సేవలను రోగితో సహా అందరూ కొనిపెడతారు. అయినప్పటికీ విధుల్లో పక్షపాతం చూపకుండా రోగులను ఆసుపత్రులకు చేర్చుతున్న ఈ అంబులెన్స్ సేవలపై **“ప్రభాతవార్త” ప్రత్యేక కథనం...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం సత్వర వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004వ సంవత్సరంలో అధికారం చేపట్టిన తర్వాత ఆరోగ్యశ్రీ తో పాటు 108 సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. పదేళ్లపాటు నిర్విఘ్నంగా ప్రజలకు సేవలందించిన తర్వాత తెలుగుదేశం హయాంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ వీటి సేవలు మాత్రం ఆగలేదు. తిరిగి 2019వ సంవత్సరంలో అధికారం చేపట్టిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కొనసాగించే విధంగా అంబులెన్సుల వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తూ దశలవారీగా జిల్లాలకు అదనపు అంబులెన్స్ లను సీఎం జగన్మోహన్ రెడ్డి అందజేశారు. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలో ప్రజల ప్రాణాలను కాపాడడంలో 108 అంబులెన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 108 అంబులెన్స్ లు 28 ఉండగా వీటిలో 70 మంది పైలెట్లు, 70 మంది ఈఎంటిలు పనిచేస్తున్నారు. అలాగే 104 అంబులెన్స్ లు 41 ఉంటే వీటిలో 44 మంది పైలెట్లు, 44 మంది డిఈఓలు పనిచేస్తున్నారు. అదేవిధంగా 19 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లు ఉండగా వీటిలో 21 మంది క్యాప్టెన్లు గర్భిణీలను సురక్షితంగా వారి ఇంటి వద్దకు చేర్చేందుకు సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ప్రధానంగా వైద్య సేవలు విషయానికి వస్తే ఈ అంబులెన్స్ పాత్ర కీలకమని చెప్పవచ్చు. రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్పితేనే వైద్యులు సైతం రోగికి అవసరమైన వైద్య సేవలు అందించగలుగుతారు. ఆ విషయానికి వస్తే ప్రతినిత్యం ఒక్కొక్క 108 అంబులెన్స్ సుమారు 400 కిలోమీటర్లు తిరుగుతూ ప్రతిరోజు 100 మంది వరకు క్షతగాత్రులు, రోగులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో తరలిస్తున్నాయి. అదేవిధంగా 104 అంబులెన్స్ సైతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తుంది. గ్రామ సచివాలయాల పరిధిలో నెలకు 26 రోజులపాటు ప్రజలకు ఉచితంగా వైద్యుల పర్యవేక్షణలో వైద్య చికిత్సలు నిర్వహించి అందుకు అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారు. మొత్తం 14 రకాల వైద్య సేవలు అందించే సమయంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎంఎల్ హెచ్ పి, ఆశ వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ సిబ్బంది, ఫార్మసిస్టులు ఆధ్వర్యంలో సచివాలయాలకు కేటాయించిన పాయింట్లలో రోగులకు వైద్య చికిత్సలు అందిస్తారు. అదేవిధంగా కాన్పు జరిగిన తర్వాత తల్లి బిడ్డను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా ఏలూరు జిల్లాలో ప్రతినెల సుమారు 800 మంది



బాలింతలను సురక్షితంగా వారికి గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. ఎంతో కీలకమైన కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాల కాలంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న 50 అంబులెన్సులు నిరంతరాయంగా తిరుగుతూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా 20252 మంది కోవిడ్ రోగులను సకాలంలో వైద్య సేవల కోసం కోవిడ్ ఆసుపత్రులకు తరలించి ప్రజల మన్ననలు పొందారు.

**–అందరి సమన్వయంతోనే సక్సెస్ సాధ్యం : జోనల్ మేనేజర్ గణేష్ :–**

ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలనే సంకల్పం అందరి సమన్వయంతోనే సాధ్యపడుతుందని 108, 104 అంబులెన్స్ సేవల జోనల్ మేనేజర్ కే. గణేష్ స్పష్టం చేశారు. దివంగత వైయస్సార్ ఏర్పాటు చేసిన ఈ అంబులెన్సులు వ్యవస్థ నేడు లక్షలాది మంది ప్రాణాలను కాపాడడంలో తమ వంతు భాగస్వామ్యం అయ్యాయన్నారు. గతంలో ఈ రెండు అంబులెన్సుల సేవలకు ఒక్కరినే పర్యవేక్షణకు నియమించామన్నారు. అయితే ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు అదనపు అంబులెన్స్ లను అధికంగా కేటాయించడంతో 108 అంబులెన్స్ సేవలకు డి.వెంకటేష్, 104 అంబులెన్స్ సేవలకు టీ.విజయబాబులను జిల్లా పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు. వీరు ప్రతిరోజు అంబులెన్స్ సేవలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ రోగులను మరియు క్షతగాత్రులను సకాలంలో సమీపంలోని ఆసుపత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ అంబులెన్స్ ల సేవలలో ఏమైనా లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని గణేష్ స్పష్టం చేశారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నేడు లక్కీ లేడీస్ మెగా కిట్టీ - వనితల హంగామా



తాడేపల్లిగూడెం,జూలై24,ప్రభాతవార్త : వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తాడేపల్లిగూడెం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ మంగళవారం లక్కీ లేడీస్ మెగా కిట్టీ వనితల హంగామా కార్యక్రమం జరగనుంది. చిన్నతాడేపల్లి రోడ్ లో గల యింకూలు నాగేశ్వరరావు కన్వెన్షన్ హాలులో ఈ హంగామా జరగనుంది. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేసారు. వాసవి వనిత క్లబ్ ఆలపాటి అచ్యుతలక్ష్మి, పొన్నగంటి స్వర్ణకాంతి, కొనకళ్ళ రాణి, నున్న శ్రీనాగలక్ష్మి, చొప్పెర్ల రుక్మిణి, మద్దుల కుమారి, కారుమూరి సునీత, కొండూరు పద్మలత, సమయమంతుల విశాలి ఈ కార్యక్రమం నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నారు. మోడ్రన్ అత్తగారు, ఓల్డ్ డేస్ కోడలు మధ్య అత్త కోడళ్ల పోటీ, ఎలిజబెత్ రాణి గెటప్ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేసారు. ప్రతి అరగంటలకు లక్కీ డిప్ తీసి బహుమతులు అందజేస్తామన్నారు. ఇవి కాకుండా స్పెషల్ మెగా లక్కీ డిప్స్ ఉంటాయన్నారు. గోల్డెన్, సిల్వర్, ఫర్నిచర్, శారీ, వర్క్ బ్లౌజ్ హ్యాపీ కార్యక్రమాలు ఉంటాయన్నారు. డీజే, డ్యాన్స్, వెల్‌కమ్ డ్రింక్, లంచ్, ఈవినంగ్ స్నాక్స్ ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేసారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ను, వైకాపా యువజన నాయకులు కొట్టు విశాల్ ను ఆహ్వానిస్తూ నిర్వాహకులు సోమవారం వారికి ఆహ్వాన పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారి నున్న బాలత్రిపుర సుందరరావు (సుందరం), ఆలపాటి కృష్ణకుమార్ (చిన్ని), కొండూరి శ్రీరంగనాయకులు తదితరులు పాల్గన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యతకే ప్రాధాన్యత : కలెక్టర్ వెంకటేష్

## -స్పందన కార్యక్రమం ద్వారా 213 అర్జీలు స్వీకరణ

**ప్రభాతవార్త–ఏలూరు :** స్పందనలో అందిన అర్జీల పరిష్కారంలో ఫిర్యాదుదారుల సంతృప్తిస్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలను జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్వో ఎవిఎస్ఎస్ మూర్తి, జడ్పి సిఇఓ రవికుమార్, ఆర్డిఓ కె.పెంచల కిషోర్, జేడి వ్యవసాయశాఖ రామకృష్ణలతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం 213 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి వాటి పరిష్కారం నిమిత్తం సంబంధిత జిల్లా అధికారులతో నేరుగా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఆదేశాలుజారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ అర్జీలను క్షుణంగా పరిశీలించి విచారించి తదుపరి పరిష్కరించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలతో అర్జీలను పరిష్కరిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. అర్జీలు పరిష్కారంలో రీఓపెనింగ్ లేకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రెవిన్యూ, పౌర సరఫరాలు, రీ సర్వే, భూ వివాదాలు, పోలీసు, నవరత్నాలు, హౌసింగ్ పట్టాల పంపిణీ, తదితర అంశాలపై స్పందనలో అర్జీలు స్వీకరించడం జరిగింది. సిసి రోడ్లు, డ్రైనేజీలు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించమని చాట్రాయి మండలం మర్లపాలెం కు చెందిన తాళ్ళూరి సర్వేశ్వరరావు స్పందనలో అర్జీ అందజేశారు. వైఎస్ఆర్ కాలనీలో డ్రైనేజీ నీరు, వర్షంనీరు, త్రాగునీటి బోరులోకి కలుస్తున్నాయని ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరుతూ



చింతలపూడి వైఎస్ఆర్ కాలనీకి చెందిన రెచ్చిగోపీనాథ్ కాలనీ వాసులతో కలిసి అర్జీ అందజేశారు. గ్రామ డ్రైనేజీ నీరు తమ పంటపొలాల్లోకి రావడం వలన పంట పొలాలకు నష్టం కలుగుతుందని డ్రైనేజీ నీరు పంటపొలాల్లోకి రాకుండా చర్యలుతీసుకోవాలని జంగారెడ్డిగూడెం వేగవరం గ్రామానికి చెందిన భీమవరపు సర్వేశ్వరరావు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు : జేడీ నెహ్రూబాబు




**ప్రభాతవార్త–ఏలూరు :** జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వరద ప్రభావిత గ్రామాలలో పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నెహ్రూబాబు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాలలోని పశువులకు, పెంపుడు జంతువులకు వాక్సిన్, వైద్య సహాయం, ఇమ్యూనిటి బూస్టర్స్, కాల్షియం టాబ్లెట్స్, మినరల్ మిక్చర్లు, డీ-వార్మింగ్ టాబ్లెట్స్, గొంతు వ్యాధి నివారణకు మందులు, గొర్రెలు, మేకలకు ఈటి వాక్సిన్ ఈ శిబిరాలలో అందిస్తారని, వరద సమయంలో పశువులను పరిరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కలిగిస్తారన్నారు. సోమవారం కుక్కునూరు, రుద్రంకోట, తిరుమలాపురం, వసంతవాడ గ్రామాలలో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మంగళవారం కూడా శిబిరం కొనసాగించి, ఆయా గ్రామాలలో నూరుశాతం పశువులకు వాక్సిన్, వైద్యం అందిస్తారన్నారు. అనంతరం ఇతర వరద ప్రభావిత గ్రామాలలో కూడా పశు వైద్య శిబిరాలు రెండు రోజుల చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అస్సిస్టెంట్ డైరెక్టర్ డా. సాయి బుచ్చారావు,



డా. లక్ష్మి ప్రసన్న, ఏవివి.సత్యనారాయణ, అచ్చుతరావు, వెటర్నరీ అసిస్టెంట్లు వైద్య శిబిరాలలో పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథ రాజు ను కలిసిన ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ



పెనుమంట్ర, జులై-24, ప్రభాతవార్త: మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ను గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏ ఈ పి సూర్యనారాయణ రాజు తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయం లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. మండల గ్రామీణ నీటి సరఫరా విభాగం బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ మండలంలో ఎలాంటి తాగునీటి సమస్య ఉన్న సకాలంలో స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి(వాసు రెడ్డి) ఉన్నారు.

## విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామననే నకిలీ ఏజెంట్ల మాయలో పడవద్దు : ఎస్పి ప్రశాంతి

**ప్రభాతవార్త-ఏలూరు :** విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హితవు పలికారు. ఒకవేళ ఎవరైనా విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబితే సంబంధిత అధికారులు సలహాలు తీసుకుని ముందుకు సాగాలని ఎస్పి సూచించారు. సోమవారం ఏలూరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ ప్రశాంతి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా ఎస్పీకి ఎక్కువగా వర కట్నం వేదింపులు, సరిహద్దుల తగాదాలు, సివిల్ వివాదలపై పిర్యాదులు అందజేశారు. ఈ విధంగా స్పందన కార్యక్రమానికి వచ్చిన సుమారు 35 ఫిర్యాదులపై సత్వరమే చట్ట ప్రకారం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని



సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఆదేశించారు. అదేవిధంగా జిల్లా నలుమూలల నుండి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్యసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో భోజన సదుపాయాలను ఎస్పీ ప్రశాంతి ఏర్పాటు చేశారు.

# మద్దిలో హుండీల లెక్కింపు



గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానం హుండీలను సోమవారం లెక్కించారు. 62 రోజులకు గాను 43లక్షల రెండు వేల తొమ్మిది రూపాయలు ఆదాయం లభించిందని, అన్నదాన హుండీ ద్వారా రూ.48,773లు, వెరసి రూ.43,50,782లు ఆదాయం వచ్చిందని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహనాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఏలూరు దేవాదాయ, ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి సీహెచ్.రంగారావు పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి సభ్యులు దండు వెంకటకృష్ణంరాజు, కర్పూరం రవి, బల్లే నాగలక్ష్మి, పాములపర్తి యువరాణి, జెట్టి దుర్గమ్మ, కరూర్ వైశ్యాబ్యాంకు సిబ్బంది సమక్షంలో ఈ లెక్కింపు జరిగింది.

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని

## విజయదుర్గమ్మవారి ఆలయంలో 30న చండీ హెూమం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీవిజయదుర్గమ్మ వారి ఆలయంలో ఈ నెల 30వ తేదిన సాయంత్రం 4 గంటలకు అధిక శ్రావణ మాసం మూలా నక్షత్రం పురస్కరించుకుని లోక కళ్యాణార్థం 5వ చండీ హెూమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కమిటి అధ్యక్షుడు మారిశశ్రీట్టి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత

**నిడమర్రు, జులై 24, ప్రభాతవార్త :** గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. సోమవారం ఉంగుటూరు మండలం చేబ్రోలులో రూ.26లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, అధికారులు ఉన్నారు.



## ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తాం...!

బుట్టాయగూడెం, జులై 24, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని టీడీపీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అన్నారు. బుట్టాయగూడెం మండలం కేఆర్.పురం గిరిజన కాలనీలో సోమవారం భవిష్యత్‌కు గ్యారంటీ మినీ మేనిఫెస్టో పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉన్నా వారందరికీ సంవత్సరానికి రూ.15వేలు, 18 నుంచి 59 ఏళ్ల లోపు మహిళలు ఎంత మంది ఉంటే అందరికీ నెలకు రూ.1500లు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు, ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ముందుకెళ్తామని, జగన్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకి ఓటేసి, చంద్రబాబును



ముఖ్యమంత్రిగా చేయాలని బొరగం శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, ఏలూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యంత్రప్రగడ శ్రీనివాస&, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, దెయ్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిడమర్రు మండలంలో వట్టి పవన్ పర్యటన

నిడమర్రు, జులై 24, ప్రభాతవార్త : నిడమర్రు మండలంలో మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ రాజకీయ వారసుడు వట్టి పవన్ సోమవారం పర్యటించారు. ప్రధానంగా నిడమర్రు, పెదనింద్రకొలను,దేవరగోపవరం, చిననింద్రకొలను, బైనేపల్లి, తోకలపల్లి గ్రామాల్లో ఆయన వట్టి వసంత్‌కుమార్ అభిమానులను కలిశారు. అందరికీ గౌరవం లభించే పార్టీలో చేరతానని వట్టి పవన్ ప్రకటించారు.ఆయన వెంట డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఎం.గోపాలకృష్ణ, నిడమర్రు మండల మాజీ వైస్ ఎంపీపీ నిమ్మల బాబూరావు, ముత్యాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## రచన రంగానికే అధ్యుడు గుర్రం జాషువా

భీమవరం జులై 24 ప్రభాతవార్త :మహాకవి జాషువా అంటరాని తనం నిర్మూలనపై తన కలంతో ఉద్యమించారని, గబ్బిలం, కిరదౌసి రచనలు యుగాంతం వరకు నిలిచిపోతాయని, ఒక ఉపాధ్యాయుడిగా, ఎమ్మెల్సీగా సమాజంలోని కుళ్ళును తన రచనలతో ఎండగట్టిన మహాకవి జాషువా అని పలువురు వక్తలు అన్నారు. జీటిపి మహిళా కళాశాల, శ్రీభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో జిల్లా సర్వోదయ మండలి, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మహాకవి జాషువా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ ధనలక్ష్మి, ఎంఈడి ప్రిన్సిపల్ పి జోహాన్న మాట్లాడుతూ ఆనాటి మహాకవుల కలల నుంచి జాలువారిన రచనల్లో సమాజ మనుగడకు ఉపయోగపడే విధంగా ఉండేవని, దురాచారాలను ఎండగడుతూ సమసమాజ స్థాపనకు తమ రచనలు ద్వారా జాతి చైతన్యానికి కృషి చేశారని, అటువంటి వారిలో గుర్రం జాషువా ఒకరని అన్నారు. తెలుగు అధ్యాపకులు కే నాగేశ్వరరావు గుర్రం



జాషువా జీవిత చరిత్రపై వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరంలో జాషువా సాహితీ సమితి చిరంజీవి సూర్యనారాయణ రాజు స్థాపించారని, జాషువాను భీమవరం కూడా తీసుకుని వచ్చారని, జాషువా పేరిట అనేక సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు జాషువా జీవిత చరిత్రపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

## శీ బండి ముత్యాలమ్మ హుండీ ఆదాయం 63 రోజులకి రూ 15,71,739

మొగల్తూరు జూలై 24 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండి ముత్యామ్మ వారి హుండీ సోమవారం భీమవరం దేవాదయ ధర్మశాఖ ఇన్ సెప్పక్ట్ ర్ వర్థినీడి వెంకటేశ్వరరావు ,ఆలయా ఇఒ దెందులూరి కృష్ణంరాజు ఆధ్వర్యంలో అమ్మవారి హుండీ లెక్కించగా 63 రోజుల కు రూ 15,71,739 వచ్చినట్లు తెలిపారు ఈ లెక్కింపులో ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# జంగారెడ్డిగూడెం డివైడర్లలో వీధిలైట్లు వెలిగేదెప్పుడో...?



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ పరిధిలోని ప్రధాన రహదార్లలోని డివైడర్లపై వీధిలైట్లలో సగానికిప ఐగా వెలకగపోవడంతో బాటసారులు రాత్రి సమయాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని, అన్ని వీధి లైట్లను వెలిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అంజదేశారు. ప్రజాసంఘాల తరపున సీఐటీయు పట్టణాధ్యక్షుడు పసల సూర్యారావు, పట్టణ పౌర సమాఖ్య నాయకులు వంగా గోపీ, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభానీలు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి ఎం.సోమేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఏలూరు జిల్లాలో జంగారెడ్డిగూడెం పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ రెవెన్యూ డివిజన్‌గా, మున్సిపాల్టీగా రూపొందిందని, స్థానిక ఏలూరు, కొవ్వూరు, అశ్వారావుపేట రోడ్లలోని డివైడర్ల మధ్యలో గత మొత్తం 60 లైట్లు ఒకవైపునే వెలుగుతున్నాయని వివరించారు. జంగారెడ్డిగూడెం పట్టణ రక్షణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం వీధిదీపాలు లేక సక్రమంగా పనిచేయలేని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. ఒక పక్క పన్నులు వసూళ్లలో ఉత్సాహం చూపించే పురపాలక సంఘం వారు ప్రజలందరికీ ఉపయోగపడే వీధిలైట్లను పట్టించుకోకపోవడం అన్యాయమని తెలిపారు. తక్షణం పురపాలక సంఘం వారు ప్రజలకు ఉపయోగపడే వీధి లైట్లను పునరుద్ధరించి, దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాహనదారుల అవస్థలు తీర్చిన ఆక్వా రైతులు

నిడమర్రు, జులై 24, ప్రభాతవార్త : నిడమర్రు - గణపవరం రహదారిపై ఏర్పడిన గుంతలతో ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతల్లో వర్షపు నీరు చేరి వాహనదారులను అవస్థలకు గురి చేస్తున్నాయి. ఈ రహదారిపై ఉన్నవి గుంతలో... రహదారో తెలియక పలువురు ఈ గుంతల్లో పడిన సందర్భాలు లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక ఆక్వా రైతులు జేసీబీ సాయంతో గుంతలను మట్టితో పూడ్చించారు. ఈ సందర్భంగా వారిని పలువురు వాహనదారులు అభినందించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను శాశ్వత ప్రాతిపదికన పూడ్చించాలని వాహనదారులు కోరుతున్నారు.



## మండవల్లిలో మెడికేర్ ఉచిత వైద్య శిబిరం

కైకలూరు జూలై 24 (ప్రభాతవార్త) మండల కేంద్రమైన మండవల్లి గ్రామంలో మెడికేర్ హాస్పటల్ వారు సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి 150 మంది పేషెంట్లకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరంలో మెడికేర్ వైద్య బృందం పేషెంట్లకు ఉచిత వైద్యపరీక్షలు చేసి ఈ సి జి ,బిపి పరీక్షలు, షుగరు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత బండారు నాగరాజును పలువురు అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మెండా జాన్సి, సురేష్ ల చేతుల మీదగా రోగులు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామననే నకిలీ ఏజెంట్ల మాయలో పడవద్దు : ఎస్పి ప్రశాంతి

ప్రభాతవార్త-ఏలూరు : విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హితవు పలికారు. ఒకవేళ ఎవరైనా విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబితే సంబంధిత అధికారులు సలహాలు తీసుకుని ముందుకు సాగాలని ఎస్పి సూచించారు. సోమవారం ఏలూరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ ప్రశాంతి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా ఎస్పీకి ఎక్కువగా వర కట్నం వేదింపులు, సరిహద్దుల తగాదాలు, సివిల్ వివాదలపై పిర్యాదులు అందజేశారు.



# వీఓఏల సమస్యలను పరిష్కరించాలి



నిడమర్రు, జులై 24, ప్రభాతవార్త : అపరిష్కృతంగా ఉన్న వీఆర్యేల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీఐటీయు జిల్లా నాయకురాలు షేక్ సుభాషిణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో సారిక లలిత కుమారి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ ద్వాక్రా యానిమేటర్లను, సీఏలను ప్రభుత్వం కొత్త రకమైన యాప్‌లు పెట్టి వెట్టిచాకిరి చేయించుకుంటుందని, కనీస వేతనం అమలు చేయకపోగా, ప్రభుత్వం వాగ్దానం చేసిన రూ.10వేలు కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేసి, సుప్రీంకోర్టు తీర్పు మేరకు రూ.18వేలు వేతనం ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీఎం, టి.నాగేశ్వరరావులకు వినతి పత్రాలు అందజేశారు. కాగా, సమావేశం అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సారిక లలితకుమారి, కార్యదర్శిగా అలుమోలు కిరణ్మయి, ఉపాధ్యక్షులుగా భలే భానుమతి, సహాయ కార్యదర్శిగా వగ్వాల అనిత, కోశాధికారిగా సీహెచ్.వెంకటలక్ష్మి, దేవుని విజయలక్ష్మి, చించినాడ వెంకటలక్ష్మి, కె.స్వరూప, రాధ, రాజ్యలక్ష్మి, నూతన మండల కమిటిగా ఎన్నికయ్యారు.

# రెడ్డి రాజుల వైభవం ప్రతి రెడ్డి సోదరుడు చూడాలి

## చలో కొండవీడు రెడ్డి బస్సుయాత్ర జయప్రదం చేయండి

పెనుమంట్ర, జూలై-24, ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రెడ్డి రాజుల వైభవం ప్రతి రెడ్డి సోదరుడు చూడాలని బస్సు యాత్ర తల పెట్టారని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సేవ సంఘము కార్యదర్శి గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సుయాత్ర ఈ నెల 28వ తేదీన తెల్లవారు జామున మార్టేరు గ్రామంలో ప్రారంభం అయ్యి తాడేపల్లిగూడెం ఏలూరు మీదుగా విజయవాడ కొండవీడు వెళుతుంది. ఈ యాత్రలో రెడ్ల కుల దైవం వేముల వారి పాలెం మూల గురవమ్మ తల్లి దర్శనం, మన రెడ్డి రాజుల వైభవ చిహ్నాలను ( శిథిలమైపోయిన కోట, దేవాలయాలు, బురుజులు, చెరువులు, మొదలైనవి ), రెడ్డి రాజుల వైభవాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపించే రెడ్డి రాజుల మ్యూజియం(అఖిలభారత రెడ్డి సంఘాల సమైక్య శ్రీశైలం వారు దాదాపు 12 కోట్ల వ్యయంతో నిర్మించినది). కోటప్పకొండ ఆలయం వద్ద నరసరావుపేట రెడ్డి సంఘం వారి ఆధ్వర్యంలో నడిపిస్తున్న రెడ్డి ఓల్డ్ ఏజ్ హెూమ్, కోటప్పకొండ ఆలయం దర్శనం, శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దర్శనం జరుగునని తెలిపారు.ఒక్కొక్కరికి గాను కేవలం రూ. 1500 రూపాయలు మాత్రమే( రెండు పూటల టిఫిన్ ఒక పూట భోజనం హైటెక్ బస్సు చార్జీలతో ) అవు తుందన్నారు. ప్రయాణకులను ఉత్సాహ పరచాలి అనే సదుద్దేశంతో లక్కీ డీప్ బహుమతులు కలవన్నారు. డ్రాలో గెలుపొందిన సోదరుడికి తను చెల్లించిన రూ. 1500 రూపాయలు తిరిగి ఇవ్వటం జరుగుతుందన్నారు. మరెన్నో ఆకర్షణ నియమైనా రూ. 500 రూపాయలు విలువ చేసే బహుమతులు కలవు, మరిన్ని వివరాలకు ద్వారంపూడి వేణుగోపాలకృష్ణారెడ్డి 94403 4593, కర్రి రామచంద్రారెడ్డి 94411 01900, అల్లం భాస్కర రెడ్డి 98498 17544 కొవ్వూరి అచ్చిరెడ్డి 98486 53173 ను సంప్రదించగలరు అని తెలిపారు.

# సి పి ఎం మోటారుసైకిల్ నిరసన ర్యాలీ

భీమవరం 24 జులై ప్రభాతవార్త :ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని, పాడైపోయిన రోడ్లను వెంటనే నిర్మించాలని సిపిఎం వీరవాసరం మండల కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం ఆధ్వర్యంలో కొణితివాడ నుండి వీరవాసరం మీదుగా భీమవరం కలెక్టరేట్ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, కలక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ నత్త రామేశ్వరం నుండి కవిటం వెళ్లే ఆర్ %డ% బి రోడ్డును నిర్మించే వరకు దశల వారీ ఉద్యమ చేపడతామని హెచ్చరించారు. నవుదూరు జంక్షన్ నుండి మడుగు పోలవరం వెళ్లే ఆర్ %డ% బి రోడ్డును తక్షణం స్పెషల్ గ్రాంటుతో, 23అడుగుల వెడల్పుతో వెంటనే నిర్మించాలన్నారు. 2018లో అప్పటి శాసన సభ్యులు అంజిబాబు గారు 7కోట్ల 50లక్షలతో రోడ్డును నిర్మించడానికి నిధులు మంజూరు చేసి, శంఖుస్థాపన కూడా చేసారని ఆయన గుర్తు చేసారు. కానీ నేటివరకు ఆ రోడ్డు నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామాలకు ప్రధాన రహదారిగా చుట్టుపక్కల మండలాల్లో గ్రామాలను కలిపేదిగా ఉన్న ఆర్ %డ% బి రోడ్డు చెరువులను తలపించేలా ఉందన్నారు. పెద్ద పెద్ద గోతులు ఏర్పడి , ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. 2022లో 22 ప్రమాదాలు జరిగి కాళ్ళు, చేతులు విరిగిపోయినవారు ఉన్నారన్నారు. నేటికీ సరైన వైద్యం చేయించుకోలేక అవస్థలు పడుతున్నవారు ఉన్నారన్నారు. ఈ రోడ్డులో వారానికి రెండు, మూడు ప్రమాదాలు జరుగుతున్నా పాలకులు ప్రజల ప్రాణాలను గాలికి వదిలేయడం నిజంగా బాధాకరమన్నారు. నిత్యం కాలేజీ బస్సులు,పెద్ద పెద్ద లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు, చేపల లారీలు, వేలాది మోటారు సైకిల్స్ తో రద్దీగా ఉంటున్న ఈ రోడువుపై వరుస ప్రమాదాలు భయాందోళనకు గురి చేస్తుందన్నారు. వర్షం వస్తే గోతులు ఎక్కడ ఉన్నాయో తెలీక, గోతుల లోతు తెలీక కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు, ఎంతోమంది పడిపోయి అవమానాలు పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం, అధికారులు తక్షణం



స్పందించి నత్త రామేశ్వరం నుండి కవిటం వెళ్లే రోడ్డును 23అడుగుల వెడల్పు పెంచుతూ నిర్మించాలని, ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేసారు. అనంతరం స్పందనలో ఆర్ %డ% బి ఈఈ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పోతుల మృత్యుంజయ, మండల కమిటీ సభ్యులు శ్యాంబాబు, పార్టీ సభ్యులు నారాయణ మూర్తి, బాబురావు, శ్రీను, కిలాడీ సత్యనారాయణ, త్రిమూర్తులు, సూర్యచంద్రరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# మ్యాత్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసాద్ కు డాక్టరేట్

భీమవరం జూలై 24: భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న టి ఆర్ కే డి వరప్రసాద్ కు ఆంధ్ర యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ లో పిహెచ్డి ప్రధానం చేసిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ చెప్పారు. సోమవరం కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నిషాంత్ వర్మ డాక్టర్ టీ ఆర్ కే డి వరప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతిరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధ్యాపకులు తమ కళాశాలలో ఉన్న వివిధ విభాగాల పరిశోధనా కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పరిశోధనలు చేయాలని ఆయన సూచించారు. నూతన విద్యా విధానంలో విద్యార్థులను మరింత గా తీర్చిదిద్దేందుకు అధ్యాపకులకు పిహెచ్డి ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన టి ఆర్ కె డి వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ టి లింగరాజు పర్యవేక్షణలో పేర్టర్బేషన్ ఎనాలసిస్ ఆన్ ఆన్ స్టడీ ఎంహెచ్డి ఫ్రీ కన్వెక్ష్న్ ఫ్లోస్ ఫాస్ట్ యాన్ ఇంక్లైన్డ్ పోరస్ ప్లేట్ విత్ కెమికల్ రియాక్షన్ అండ్ రేడియేషన్ అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను ఆంధ్ర యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమనిటీస్ హెడ్ డాక్టర్ డి వెంకటపతి రాజు మాట్లాడుతూ తమ మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్లో ప్రస్తుతం ఉన్న అధ్యాపకులు 90 శాతం మంది పైనే డాక్ట



రేట్ పొందారని ఇది విద్యాప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.

## ధ్యానం వలన మానసిక ప్రశాంతత

ఆగిరిపల్లి జూలై 24 ప్రభాతవార్త. : ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యము, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత జ్ఞాపక శక్తి అభివృద్ధి చెందుతాయని పిరమిడ్ మాస్టర్లు నాగరాజు విమలలు అన్నారు. పత్రీజీ ఆరాధన ఉత్సవం సందర్భంగా స్థానిక గరికపాటి ధ్యాన మందిరంలో సోమవారం మెడిటేషన్ క్లాస్ నిర్వహించారు. పిరమిడ్ శక్తి అద్భుత శక్తి అని ధ్యానం చేస్తే జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను సమర్థవంతంగా జి ఎదుర్కొంటామని అందరూ ధ్యానం చేయాలని, శాఖాహారమే యుక్తమని ఆయన ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## నరసాపురం కోర్టులో సమస్యలపై వినతి - జిల్లా న్యాయమూర్తి ని కలిసిన బార్ నేతలు

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం బార్ అసోసియేషన్ కు ఇటీవల ఎన్నికలు జరిగాయి. నూతన కార్యవర్గం నేతలు అధ్యక్ష కార్యదర్శులు జిల్లా న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్ ను సోమవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా నరసాపురం కోర్టులో నెలకొన్న సమస్యలపై ఆయనకు వివరించారు. మ్యాజిస్ట్రేట్ కోర్టులో సబ్ కోర్టులో అవసరమైన ఫర్నిచర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా న్యాయవాదులు పార్టీలు పెరిగినందున కుర్చీలు మంజూరు చేయాలని కోరారు. పలు సమస్యలను కూడా ఆయన దృష్టికి తేగా న్యాయమూర్తి తగిన హామీ ఇచ్చారని బార్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ బాబ్జి కుమార్ సిహెచ్ .అశోక్ న్యాయమూర్తి ని కలిసిన వారిలో ఉన్నారు.



## బాలికల హాస్టల్ తనిఖీ చేసిన ఎస్ఐ.

ఆగిరిపల్లి జూలై 24 ప్రభాతవార్త : ఆగిరిపల్లి లోని బాలికల వసతి గృహాన్ని సోమవారం స్థానిక ఎస్సై ఎన్ చంటిబాబు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలికలకు హాస్టల్ నందు, స్కూల్ నందు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే మహిళా పోలీసులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. విద్యార్థులు సురక్షితమైన ప్రదేశంలో నిద్రిస్తున్నారా ఏ విధమైన ఆహారం తీసుకుంటున్నారు అన్ని వివరాలు వాటిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏ ఎస్ ఐ తివిర్యా నాయక్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# మణిపూర్ మంటలు ఆపాలి అంటూ 28న శాంతి ర్యాలీ (యుపిఏ) యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్

జీలుగుమిల్లి, జూలై-24, ప్రభాతవార్త: మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు వెంటనే ఆపాలని యూపీఏ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోరింది. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సాధు సుందర్ సింగ్ చర్చిలో యూపీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యూపీఏ అధ్యక్షులు బి సాల్మన్ రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మణిపూర్ లో రెండు జాతుల మధ్య వివాదం సృష్టించి క్రైస్తవులపై దాడులు చేయటం దారుణం అన్నారు. ఈ దాడులు ఆపాలని యూపీఏ లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28 నా మండల కేంద్రంలో నిరసన శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి మండలంలో అన్ని క్రైస్తవ సంఘాలు, లౌకిక రాజ్యాంగ పరిరక్షకులు పెద్ద ఎత్తున పాల్గొని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం నిరీక్షణ రావు, గౌరవ సలహాదారు ఎన్వి అప్పారావు, ఎస్



సాల్మన్ రాజు, ఎస్ ఐజియాన్ కుమార్, యూపీఏ అడ్వైజర్ మర్రి జాన్ మోజేష్, పి పౌలు, వందవాసి డేవిడ్, గుర్రాల ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం లో జగన్ అన్న సురక్ష గ్రామసభ



లింగపాలెం ప్రభాతవార్త జూలై 24....గపాలెం మండలం రంగాపురం గ్రామ సచివాలయంలో సోమవారం సురక్ష కార్యక్రమం ఎంపీడీవో ఆశీర్వాదం ఆధ్వర్యంలో సోమవారం జరిగింది ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి గంగాధర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలుకోసం ఉచితంగా ప్రజలకు అందించడం జరుగుతుందని ఈ ఇది అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సెక్రటరీని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మండలపు సాయిబాబు జడ్పిటిసి వడ్ల ని హరినాథ రాజు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కొటారి మోహన్ రావు సొసైటీ చైర్ పర్సన్ రెడ్డిన శ్రీను మండల సచివాలయం కన్వీనర్ అన్నపనేని శాంతారావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ ఆంధ్రప్రదేశ్ లీడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు ఏపూరి సూరిబాబు కోటగిరి ధీరజ్ కృష్ణ ఇనుగంటి హరీష్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు

# కష్టపడి చదివే వారు తప్పక విజయం సాధిస్తారు...

## జిల్లా విద్యాశాఖ అధికారి పి శ్యాంసుందర్....

. లింగపాలెం ప్రభాతవార్త జూలై 24.... జిల్లా విద్యాశాఖ అధికారి పి . శ్యామ్ సుందర్ సోమవారం చింతలపూడిస్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ను సందర్శించారు ఈ సందర్భంగా డిఇఓ శ్యాంసుందర్ మాట్లాడుతూ కష్టపడి చదివేవారు తప్పక విజయం సాధిస్తారని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని విద్యార్థులకు తెలియజేశారు మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పాఠశాల యొక్క స్థితిగతులను మార్చివేసి అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించి పేద విద్యార్థులు విద్యాభ్యాసానికి ఎవరు ఇవ్వనంత ప్రాధాన్యత ఇచ్చారని తెలియజేశారు అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన ద్వారా విద్యార్థులు భవిష్యత్తుకు భరోసా కల్పించారని అన్నారు ఆంధ్రప్రదేశ్ లో ప్రతి విద్యార్థి అంతర జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించారని అన్నారు జగనన్న గోరుముద్ద అమ్మ ఒడి జగనన్న విద్యా దీవెన జగనన్న విద్యా వసతి జగనన్న విద్యా కానుక లాంటి ఎన్నో సౌకర్యాలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు విద్యార్థులకు అందిస్తున్నారని చెప్పారు కాబట్టి ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు విద్య అనే వృక్షం యొక్క వేర్లు చాలా చేదుగాను వంటి ఫలాలు చాలా మధురంగా ఉంటాయని తెలియజేశారు ఉపాధ్యాయులు తమలో అంతర్గతంగా ఉన్న శక్తి యుక్తులను వెలికి తీసి విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా ఉ



త్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు అంకితభావంతో విధులు నిర్వహించాలని ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సౌకర్యం విద్యార్థులు వినియోగించుకునేలాగా కృషి చేయాలని అన్నారు బడి బయట విద్యార్థులను 100? బడిలో చేర్పించే లా ప్రతి ఉ పాధ్యాయుడు కృషి చేయాలని ఆనందమైన ఆనందమయమైన బాల్యం అనుభవించే హక్కు ప్రతి విద్యార్థి పొందేలా కృషి చేయాలని తెలియజేశారు పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కనిపిస్తానని హామీ ఇచ్చారు ఇంగ్లీషుకు అధిక ప్రాధాన్యత నుంచి విద్యార్థులు అందర్నీ ఇంగ్లీషులో తగిన సామర్థ్యాలను సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధాన ఉ పాధ్యాయులు శ్రీ పూరేటి శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కూరగాయల సాగుపై అన్నదాత ఆసక్తి

చాట్రాయి, జులై 24, ప్రభాతవార్త : మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండలంలో కూరగాయలు సాగుపై అన్నదాతలు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మొక్కజొన్న, పొగాకు, పసుపు, పత్తి, వేరుశనగ ఈ పంటలను రైతులకు సాగు చేస్తూ ఉ ంటారు. కాని ఇటీవల కాలంలో కూరగాయలకు మంచి డిమాండ్ ఉండటంతో కూరగాయలు పండించాలి అనే ఆలోచన రైతుల్లో మొదలైంది. దీంతో కాకర, దొండ, బీర, వంగ, టమోటా మొదలు పంటలపై రైతన్నలు ఆసక్తి చూపిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం కూడా కూరగాయ గంటలకు రాయితీలు కల్పిస్తుండడంతో అన్నదాతల్లో మరింత మక్కువ చూపిస్తున్నారు. దీంతో రోజురోజుకీ కూరగాయల సాగు అధికంగా అవుతోంది. ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోండి: హేమ కూరగాయలు సాగుకు, పండ్ల తోటల, పూలతోటలు పెంపకానికి ఉద్యానవన శాఖ ద్వారా రాయితీలు ఇస్తున్నట్లు ఉద్యానవన శాఖ అధికారిని ఆర్. హేమ చెప్పారు. కూరగాయలు పండించే రైతులకు హైబ్రిడ్ విత్తనముల పథకంలో 3000 మరియు శాశ్వత పందిర్ల పథకంలో లక్ష రూపాయలు రాయితీ ఇస్తున్నట్లుఆమె వివరించారు. పండ్ల తోటలు విస్తీర్ణ పథకంలో భాగంగా మామిడి, జామ, నిమ్మ, జీడిమామిడి పంటలు వేసుకున్న రైతులకు మొక్కలకు మరియు ఎరువులకు మూడు సంవత్సరాలు నిర్వహణ నిమిత్తం 50% రాయితీ ఇస్తున్నామని తెలిపారు. అరటి, బొప్పాయి తోటలకు రెండు సంవత్సరాల నిర్వహణకు నిమిత్తం 50% రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా పూల తోటలు వేసుకునే రైతులకు పూల తోటల విస్తీర్ణం పథకం కింద ఒక ఎకనారుకు 16 వేల రూపాయలు రాయితీ అందిస్తున్నామని ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కూరగాయలు పళ్ళ తోటలో విస్తీర్ణం పెరగాల్సిన అవసరం



ఉందని మార్కెట్లో వీటికి డిమాండ్ ఎక్కువగా ఉందని ఆమె వివరించారు. ఈ సాగు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే తమని సంప్రదించాలని ఆమె కొరారు.

# వారం రోజులుగా వాన - చెరువులకు చుక్క నీరు వస్తే ఒట్టు

చాట్రాయి, జులై 24, ప్రభాతవార్త : గత వారం రోజుల నుండి ఎడతెరిపు లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ మండలంలో ఒక చెరువుకు చుక్క నీరు వచ్చిన దాఖలాలు లేవు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చిరుజల్లులు తప్పఒక రోజు కూడా భారీ వర్షం కురవకపోవడంతో మండలంలోని చెరువులన్నీ వెలవెలబోతున్నాయి. చాట్రాయి మండలం మెట్ట ప్రాంతం కావడంతో వర్షాధారం మీద ఎక్కువగా పంటలు సాగు చేస్తూ ఉంటారు. అంతేకాకుండా వ్యవసాయ బోరు మోటర్ ద్వారా పంటలు పండిస్తున్నారు. అయితే ఈ ఏడాది వర్షాలు అధికంగా లేకపోవడంతో చెరువుల్లో పుష్కలంగా నీరు రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ఈపాటికే వర్షాలు ముమ్మరంగా కురిసి చెరువులన్నీ కళకళలాడుతూ ఉండగా ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. బోర్లు ఆధారంతో కొన్ని గ్రామాల్లో నాట్లు సాగుతున్నప్పటికీ వేలాది ఎకరాల్లో రైతులు దుక్కులు దున్ని దిక్కులు చూస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వాన వల్ల భూమి నానటం తప్ప పంటలకు ఉపయోగపడేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ముమ్మరంగా కురిసి చెరువులకు నీరు వస్తేనే నాట్లు వేయాలని కొందరు రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కు మరో వారం రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పుచుండగా అన్నదాతలు ఆశతో ఎదురు చూపులు చూస్తున్నారు. వరుడు దేవుడు కరుణించి వర్షాలు గట్టిగా కురిపించాలని ఇప్పటికే అన్నదాతలు గ్రామ దేవతలను వేడుకుంటున్నారు. మండలంలో 12000 ఎకరాల వరకు వరి సాగు ఉండగా ఇప్పటివరకు 3000 ఎకరాలలో మాత్రమే వరి నాట్లు సాగినట్లు అధికారుల గణాంకాలు తెలియజేస్తున్నాయి. జులై నెలాఖరు వస్తున్నప్పటికీ నాట్లు సాగకపోవడంతో రైతులు బెంగ పెట్టుకున్నారు. పచ్చి రొట్టె ఎరువులు



ముదిరిపోతున్నాయని దమ్ము చేసేందుకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సర్ ఆర్థర్ కాటన్ కు ఘన నివాళి

పెనుమంట్ర, జూలై-24, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో సర్ అర్థర్ కాటన్ మహాసయుని వర్ధంతిని ఇరిగేషన్ సెక్షన్ అధికారులు ఆయన విగ్రహానికి పూలమాల అర్పించి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈఈ గుబ్బల జయశంకర్, డ్రైనేజీ ఏఈఈ కడలి ఈశ్వరి కాటన్ దొర ను ఉ ద్దేశించి మాట్లాడుతూ అపరభగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ దొర అని కొనియాడారు. విదేశీయుడైనప్పటికీ భారతదేశంపై మక్కువతో, తన సొంత దేశంగా భావించి ఆంధ్రప్రదేశ్లోని ఉ భయగోదావరి జిల్లాల భావితరాల కొరకు ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. త్రాగు, సాగునీరు ఒడిసి పట్టే క్రమంలో రవాణా సౌకర్యం లేని అననుకూల పరిస్థితులలో గుర్రంపై వందలాది కిలోమీటర్లు ప్రయాణించి క్షుణ్ణంగా పరిశీలించి ముందస్తుగా ధవళేశ్వరం బ్యారేజ్ నిర్మించి అపర భగీరథుడు అయ్యాడని అన్నారు. కాలువలను విభజించి, ఉభయ గోదావరి ప్రజల తలరాతను మార్చాడని అన్నారు. గోదావరి వాసుల గుండెచప్పుడు సర్ ఆర్థర్ కాటన్ అని, అంత గొప్ప మహనీయుని



స్మరించుకొని వర్ధంతి రోజున ఘనంగా నివాళులర్పించడం గొప్ప భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో లాక్ సూపరింటెండెంట్ వి.జోసెఫ్ మరియు కార్యాలయం సిబ్బంది కౌలురైతు, గుత్తుల సాల్మన్ దొర, వీరవల్లి రాంబాబులు స్మరించుకున్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని రాజుపాలెం గ్రామంలో కరెంట్ షాక్ గురై వ్యక్తి మరణించడం జరిగింది. మరణించిన వ్యక్తిని హుటా హుటు న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మండలంలోని పీకన్నాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఉన్న గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు కి విషయం తెలుసుకొని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి చేరుకుని డెడ్ బాడీని సందర్శించి మరణించినటువంటి వ్యక్తి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వెంట ద్వారకా తిరుమల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్న బాబు, ద్వారకా తిరుమల సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్,మండల వైస్సార్సీపీ పార్టీ కన్వీనర్ ప్రతాపనేని వాసు, పి కన్నాపురం సర్పంచ్ దాస రాంబాబు, సంద్రకుంట సర్పంచ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పౌర స్మృతి ప్రమాదకరం

తణుకు, అత్తిలి -ప్రభాత వార్త:మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న ఉమ్మడి పౌర స్మృతి అన్ని తరగతుల ప్రజలకు ప్రమాదమని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు అన్నారు. స్థానిక అమర వీరుల భవనం లో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన స్టడీ సర్కిల్ కి కామన మునిస్వామి అధ్యక్షతన జరిగింది. బాబురావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ. ప్రతాప్ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ది పోడానికే యూసీసీ తీసుకొస్తున్నారని విమర్శించారు. గత రెండు ఎన్నికలలో కూడా ఒకసారిగా మత దేశం లో ఉద్రేకాలు పేరుతో, పుల్వామా ఘటన పేరుతో అధికారం లోకి వచ్చిన సంగతి అందరికి తెలుసు అన్నారు.రేపు రానున్న 2024ఎన్ని కలలో కూడా ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ )తీసుకొచ్చి ప్రజలను విభజించి తద్వారా మళ్ళీ బీజేపీ గెలవాలని చూస్తున్నదని అన్నారు.ఇప్పటికే మహిళలు మీద ఉత్తర్ ప్రదేశ్ , మణిపూర్, గతంలో కర్ణాటక బీజేపీ పాలిత రాష్ట్రాలలో



మతోన్మాదులు సభ్య సమాజం తలదించు కోనేలా వ్యవహారిస్తూ న్న ప్రస్తుత పరిస్థితులలో యుసిసి ఎలా అమలు జరుగుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు పి. దక్షిణా మూర్తి, గుబ్బల గోపి, యన్. ఆదినారాయణ బాబు, వల్లూరి వెంకటేశ్వర రావు, గోవిందరాజు,నాగేంద్ర,అయ్యప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు విద్యాసంస్థలు బంద్ కు పిలుపునిచ్చిన టిఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్

ప్రభాతవార్త-ఏలూరు : విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 25వ తేదీన కేజీ నుంచి పీజీ వరకు అన్ని విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తామని టిఎన్ఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ తెలిపారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు భారీగా పెంచి వేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని, ప్రభుత్వ అనుమతిలేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలని డిమాండ్ చేశారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు తక్షణం విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. సంక్షేమ హాస్టల్స్ ను ఆధునికరించి మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, పి హెచ్ డి, విద్యార్థుల స్కాలర్ షిప్ లు, మెస్ ఫీజులను పెరిగిన ధరలకు అనుగుణంగా



తక్షణమే పెంచాలన్నారు. అద్దె భవనాల్లో నడుపుతున్న సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు సమకూర్చాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేసి చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యా సంస్థల బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రంలో జెఎల్, అసిస్టెంట్, టీచర్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకుంటే విద్యా వ్యవస్థ ఏ విధంగా మెరుగు పడుతుందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.అప్పలస్వామి మాట్లాడుతూ అమ్మ ఒడి పథకాన్ని జిల్లాలో 13 వేల మంది విద్యార్థులకు అందలేదన్నారు. అమ్మఒడి పథకం విద్యార్థులందరికీ ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు ప్రస్తుతం ఇస్తున్న మెస్ చార్జీలు 1600 రూపాయలు నుంచి 3000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా విధానం రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దీనివల్ల రాష్ట్రంలో 5250 స్కూలు మూతపడే ప్రమాదం ఉందన్నారు. ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పార్టీ పుస్తకాలు ఇచ్చి మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం



అత్తిలి - ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్న కాంటీన్ 314 వ రోజుకు చేరుకుంది. వర్రి శ్రీనివాస్ కుమారుడు సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిశెట్టి చంటి,ఆనాల ఆధినారాయణరావు,ఆల్తి సత్యనారాయణ, పోలిశెట్టి రంగారావు,దాసం బాబ్జి చేకూరి రవి , దాసరి నాగరాజు పూతినిడి శ్రీనివాస్,మన్యం దానయ్య,కాసా వీరభద్రుడు,ఆకుల మహేష్,బడేటి సర్వమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ద్వారకా తిరుమల ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు బొండాడ మోహిని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు. తలారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ చేరే లాగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధి చేపట్టాల్సిన అంశంవలపై అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.మండల అభివృద్ధి ఈ విషయంలో అన్ని విధాలా ముందుండి నడిపించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీపీ మోహిని మాట్లాడుతూ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేదలకు చేరే లాగా అన్ని చర్యలు తీసుకోవాలని గ్రామంలో జరిగే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వాటిపై వెంటనే తగిన



చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారాయన్, ఎమ్మార్వో సతీష్ ,రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అంబటి గాంధీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ,స్థానిక సొసైటీ చైర్మన్ గుర్రాల లక్ష్మణ్,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, మండల యువ నాయకుడు బొండాడ వెంకన్న బాబు,మండల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



టి. నర్సాపురం, జూలై-24, ప్రభాతవార్త: మండల కేంద్రం టీ నర్సాపురం గ్రామంలో ఓ యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం గ్రామంలోని ఇందిరా కాలనీకి చెందిన దొంత నాగేశ్వరరావు (36) సోమవారం గ్రామంలోని దేవరపల్లి సోమేశ్వరరావు పామాయిల్ తోటలో పామాయిల్ గెలలు గెడతో కోస్తూ ఉండగా అదుపు తప్పి గెడ విద్యుత్ వైరుకు తగలడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానిక ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామ పెద్దలు నాయుడు రామకృష్ణ గౌడ్, దేవరపల్లి సీతారామయ్య తదితరులు మృతిని కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

# చిన్న మామిడిపల్లి హైస్కూల్లో స్మార్ట్ టీవీ




ప్రభాతవార్త నరసాపురం : 31వార్డు లో శ్రీమతి నిప్పులేటి హైమవతి బాజ్జి మున్సిపల్ హైస్కూల్ నందు జగనన్న విద్యాభివృద్ధి కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు గారి చేతులు మీదుగా టీ.యి.పి ద్వారా విద్యా బోధనకు మరియు స్మార్ట్ టీవీ ప్రారంభోత్సవం చేశారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యా యిని బి సూర్యకుమారి వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి స్థల దాత నిప్పు లేటి ఉదయ్ మండేలా కొండల రాయుడు కడియం శ్రీరామ కృష్ణ గునిశెట్టి సత్యనారాయ ణగా, కలిగినేడి కుమార్ మరియు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు

# వరదముంపు ప్రాంతంలో రెండు నెలల ముందుస్తు రేషన్ పంపిణీ : డీఎస్ఓ వెల్లడి

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని వరదముంపు ప్రాంతాల్లో కుటుంబాలకు రెండు నెలల ముందస్తు రేషన్ అందించినట్లు సోమవారం జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్.రాజు తెలిపారు. ఇప్పటికే కోయిదా, కట్కూరు, కాచారం గ్రామాలకు చెందిన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా దాచారం, నెమలిపేటలోని ఆర్అండ్ఆర్ కాలనీలో పునరావాసం పొందుతున్న కుక్కునూరు మండలం గొమ్ముగూడెంకు చెందిన 287 కుటుంబాలకు, వేలేరుపాడు మండలానికి చెందిన రేపాకగొమ్ము కు చెందిన 183 కుటుంబాలకు సోమవారం రేషన్ అందించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా మిగిలివుంటే వారికి కూడ రేషన్ అందిస్తామని డిఎస్ఓ రాజు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

జీలుగుమిల్లి, జూలై-24, ప్రభాతవార్త: మండలం లోని దర్భగూడెం గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి పివిఎస్ నాయుడు, ఎంపీపీ కోర్స పోచమ్మ , సర్పంచ్ సున్నం ఉ షారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు వుంటే మండల అధికారుల వద్ద పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే సురక్ష ప్రోగ్రాం ద్వారా మండలంలోని అధికారులందరూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇక్కడే ఉంటారని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. తదుపరి సచివాలయ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రాఘవరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు , ఎంపీటీసీలు కంచర్ల సుధారాణి, సున్నం సురేష్, సచివాలయ కన్వీనర్ పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి, నాయకులు కొప్పుల చౌదర రెడ్డి, కుంజ చిన్న రాముడు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.




# ఘనంగా ఆర్థర్ కాటన్ జయంతి

కొయ్యలగూడెం, జూలై-22, ప్రభాతవార్త: సర్ ఆర్థర్ కాటన్ 124వ వర్ధంతి కార్యక్రమం కొయ్యలగూడెం పిడబ్ల్యుడి డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇరిగేషన్ శాఖ డిఈ రవీంద్రబాబు సర్పంచ్ ముప్పిడి విజయ కుమారితో కలసి కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాది రాష్ట్రాల పాలిట కాటన్ దొర అపర భగీరధుడిగా నిలిచారని నివాళులర్పించారు. బ్రిటిష్ సైనిక అధికారిగా పనిచేసినప్పటికీ భారతీయుల పట్ల ఏనాడు కాటన్దొర విద్వేష, వైషమ్యాలు కనబరచలేదన్నారు. వైఎస్ఆర్సిపి నేత మారిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు రాచూరి మాధన్, చిటికెన నాగార్జున, రసపుత్ర బాపూజీ, కె రాజకుమార్, ఎ రాంబాబు, వి అజయ్ కుమార్, పిండింటి రామకృష్ణ, వై లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# హర్మన్‌ప్రీత్ మ్యాచ్ ఫీజులో 75% కోత

## అంపైర్లను విమర్శించిన భారత్ మహిళా కెప్టెన్‌పై కఠిన చర్యలు తీసుకున్న ఐసిసి




**ముంబయి, జులై 24:** బంగ్లాదేశ్ మూడో వన్డేలో తనను ఎల్‌బిడబ్ల్యుగా ఔటిచ్చిన అంపైర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టిన భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకుంది. ఆ మ్యాచ్‌లో అంపైరింగ్ చెత్తగా ఉందంటూ బహిరంగంగా మాట్లాడటాన్ని తీవ్రంగా పరిగణించింది. హర్మన్ మ్యాచ్ ఫీజులో 75 శాతం కోత విధించింది. క్రమశిక్షణ ఉల్లంఘన కింద మూడు డీమెరిట్ పాయింట్లను భారత కెప్టెన్ ఖాతాలో జమచేస్తున్నట్లు ఐసిసి ప్రకటించింది. దాంతో ఆమెపై నిషేధం కత్తి వేలాడుతోంది. రాబోయే 24 నెలల్లో మరో డీమెరిట్ పాయింట్ హర్మన్ ఖాతాలో చేరితే ఒక టెస్టు మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా ఆమెపై నిషేధం వేటు పడుతుంది. ఇరు జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ టై అయింది. దాంతో మూడు వన్డేల సిరీస్‌ను ఇరు జట్టు పెంచుకున్నాయి. అయితే అంపైరింగ్ నాసిరకంగా ఉందని మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెజెంటేషన్ సెర్మనీలో హర్మన్ చెప్పడం చర్చనీయాంశమయింది. అలాగే ఇరు జట్ల క్రికెటర్లు ట్రోఫీతో ఫొటోలు దిగుతుండగా అంపైర్లను కూడా పిలవండి. వాళ్లు కూడా మీ జట్టులో భాగమే అంటూ బంగ్లాదేశ్ కెప్టెన్ నిగర్ సుల్తానాతో అనడం విమర్శలకు తావిచ్చింది. హర్మన్ మాటలకు నొచ్చుకున్న నిగర్ అసహనంతో తమ క్రికెటర్లను డ్రెస్సింగ్ రూమ్‌కి తీసుకెళ్లింది.

ఆట

# 146 యేళ్ల టెస్ట్ చరిత్రలో ఒకే ఒక్కడు



## రోహిత్ అరుదైన ఘనత!

**న్యూఢిల్లీ:** భారత కెప్టెన్ రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అదరగొట్టాడు. మొదటి టెస్టులో సెంచరీ, ఇప్పుడు రెండో టెస్టులోని రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ క్రమంలో అరుదైన ఘనత తను తన ఖాతాలో వేసుకున్నాడు. వరుసగా 30 ఇన్నింగ్స్‌ల్లో డబుల్ స్కోరు చేసిన తొలి బ్యాటర్గఆ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ జాబితాలో శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్దనె ఉండేవాడు. అతడు వరుసగా 29 ఇన్నింగ్స్‌ల్లో రెండంకెల స్కోరు నమోదు చేశాడు. ఇప్పుడా రికార్డును రోహిత్ అధిగమించాడు.

విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు రోహిత్ శర్మ డబ్ల్యుటిసి ఫైనల్, ఆసీస్‌తో బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ ఇలా వరుసగా టెస్టులు ఆడాడు. గత 30 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో అతడి స్కోర్లు 12, 161, 26, 66, 25, 49, 34, 30, 36, 12, 83, 21, 19, 59, 11, 127, 29, 15, 46, 120, 32, 12, 35, 15, 43, 103, 80 57 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, అయిదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాలను నిర్మిస్తున్నాడు. వీరిద్దరూ కలిసి విండీస్‌పై 466 పరుగులను జోడించారు. అంతర్జాతీయంగా ఇది మూడో అత్యధిక ఓపెనింగ్ పార్టనర్‌షిప్ కావడం విశేషం. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు గ్రేమస్మిత్, నీల్ మెకంజీ 2008లో బంగ్లాపై 479 పరుగులు జోడించారు. అత్యుత్తమ సగటుతో పరుగులు సాధిస్తున్న అయిదో ఓపెనర్‌గానూ రోహిత్ శర్మ నిలిచాడు.

టెస్టుల్లో కనీసం 1000కి పైగా పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా టాపర్ కావడం గమనార్హం. వెస్టిండీస్‌తో రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత్ కేవలం 24 ఓవర్లలోనే 181, 2 స్కోరు సాధించి డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ కూడా బజ్‌బాల్ క్రికెట్ బాటలోకి వచ్చిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడగా అభిమానులు మాత్రం అది బజ్‌బాల్‌కాదు ద్రవ్‌బాల్‌గా అభివర్ణించారు. కోచ్ మెక్‌కల్లమ్ మార్గనిర్దేశంలో ఇంగ్లాండ్ దూకుడుగా ఆడటంతో దానికి బజ్‌బాల్ క్రికెట్‌గా పేరొచ్చింది. అయితే భారత్ జట్టుకు ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉండటంతో విండీస్‌పై దూకుడైన ఇన్నింగ్స్‌ను అభిమానులు ద్రవ్‌బాల్‌గా పేర్కొంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెట్టారు.

# సిఎస్‌కె తదుపరి కెప్టెన్ అతనే

## -అంబటిరాయుడు



**న్యూఢిల్లీ:** చెన్నై సూపర్‌కింగ్స్ తదుపరి కెప్టెన్ రుతురాజ్‌గైక్వాడ్ అని ఆ జట్టు మాజీ ప్లేయర్, తెలుగు తేజం అంబటిరాయుడు అన్నాడు. ప్రస్తుత చెన్నై జట్టులో ధోనీ వారసుడిగా జట్టును నడిపించే సత్తా అతనికే ఉందని చెప్పాడు. అయితే ధోనీ మరో సీజన్ ఆడే అవకాశం ఉందని, ఆ తర్వాతనే రుతురాజ్ గైక్వాడ్‌కు సారథ్య బాధ్యతలు దక్కే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాయుడు సిఎస్‌కెకు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. నాకు తెలిసి ధోనీ భాయ్ మరో సీజన్ ఆడుతాడు. కాబట్టిచెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్తు సారథి ఎవరు? అనే చర్చ అనవసరం. కానీ ఫ్యూచర్‌లో చెన్నై సారథ్య పగ్గాలను రుతురాజ్ గైక్వాడ్ అందుకోవచ్చు. ఇప్పటికే ధోనీ కెప్టెన్సీలో అతను నాలుగు సీజన్లు ఆడాడు. దేశవాళీ టోర్నీల్లోను కెప్టెన్‌గా సత్తా చాటుతున్నాడు. అతనిలో అసాధారణమైన టాలెంట్ ఉంది. నాకు తెలిసి సిఎస్‌కెను మరో పదేళ్లపాటు నడిపించగల సత్తా రుతురాజ్ గైక్వాడ్‌కు మాత్రమే ఉంది. త్వరలోనే రుతురాజ్ గైక్వాడ్ టీమిండియా మూడు ఫార్మాట్ల ప్లేయర్‌గా ఎదుగుతాడు. రుతురాజ్ గైక్వాడ్‌లో నాయకత్వ లక్షణాలు ఉన్నాయని బిసిసిఐ కూడా గుర్తించింది. ఆసియా క్రీడల్లో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా సక్సెస్ అయితే, సిఎస్‌కె ఫ్యూచర్ కెప్టెన్ రేసులో మిగిలిన అందరినీ అతను దాటేస్తాడు అని రాయుడు అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్ పర్యటనకు ఎంపికైన రుతురాజ్ గైక్వాడ్ తుది జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు. బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌కే పరిమితమమయ్యాడు. పరిమిత ఓవర్ల సిరీస్‌లో అతనికి చోటు దక్కలేదు. అయితే ఆసియా గేమ్స్‌లో పాల్గొనే భారత జట్టుకు రుతురాజ్‌ను బిసిసిఐ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ఈ టోర్నీలో రుతురాజ్ సత్తా చాటితే ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ కూడా అందుకోనున్నాడు. భారత జట్టులో కూడా చోటు దక్కించుకోనున్నాడు. కుడిచేతి వాటం బ్యాటర్ కావడంతోనే రుతురాజ్ వెస్టిండీస్‌తో టీమిండియా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ధోనీకి బ్యాకప్ కెప్టెన్‌గా తీర్చిదిద్దాలని బెన్ స్టోక్స్‌ను కొనుగులో చేసినా ఐపిఎల్ 2023 సీజన్‌లో అతను అట్టర్‌ఫ్లాప్ అయ్యాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో రవీంద్రజడేజా కెప్టెన్సీ ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు. ఈ క్రమంలోనే రుతురాజ్ గైక్వాడ్ తదుపరి కెప్టెన్ అవుతాడనే ప్రచారం జరుగుతోంది.



# ఫ్లాట్ పిచ్‌పై 5 వికెట్లు తీయడం పట్ల సిరాజ్ స్పందన

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో రెండో టెస్టులో టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు తీయడం తెలిసిందే. ఒకప్పుడు వెస్టిండీస్‌లో పిచ్‌లు బౌలర్లకు స్వర్గధామం అనదగ్గ విధంగా ఉండేవి. ప్రస్తుతం కరీబియన్ దీవుల్లోని పిచ్‌లు జీవంలేక నిస్సారంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండో టెస్టుకు వేదికగా నిలుస్తున్న ట్రినిడాడ్ పిచ్ కూడా ఆ కోవలోకే వస్తుంది. అలాంటి ఫ్లాట్ పిచ్‌పై నిప్పులు చెరిగే బౌలింగ్ చేసిన హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్ సిరాజ్ విండీస్ లోయరార్డర్‌ను హడలెత్తించాడు. తన ప్రదర్శనపై సిరాజ్ సంతృప్తి వ్యక్తం చేశాడు. నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం సిరాజ్ మాట్లాడుతూ ఫ్లాట్‌గా ఉన్న పిచ్‌పై 5 వికెట్లు తీయడం చాలా కష్టం అని, అయితే తాను ఫిట్‌గా ఉండటంతో మరింత మెరుగ్గా బౌలింగ్ చేయగలిగానని వివరించాడు. తాను ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం ఫిట్‌నెస్ ట్రైనర్ సోహమ్ దేశాయ్ అని తెలిపాడు. తాను మ్యాచ్‌కు తగిన విధంగా ఫిట్‌గా ఉండేలా చూసుకునే బాధ్యత దేశాయ్‌దేనని సిరాజ్ పేర్కొన్నాడు. తాను విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడం వెనుక అతడి శ్రమ కూడా ఉందని తెలిపాడు. బౌలర్లకు సహకరించని పిచ్‌లపై బౌలింగ్ చేయడాన్ని తాను సవాల్‌గా భావిస్తానని, విండీస్‌పై వికెట్ టు వికెట్ బౌలింగ్ చేశానని, అది సత్ఫలితాలను ఇచ్చిందని సిరాజ్ వెల్లడించారు.

# రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఇషాంత్ కీలక వ్యాఖ్యలు!



**డొమినికా:** గతేడాది రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన రిషబ్ పంత్ వేగంగా కోలుకుంటున్నాడు. మెకాలికి శస్త్రచికిత్స అనంతరం సొంతంగా బరువులు ఎత్తడం, స్టిక్ అవసరం లేకుండా నడవడం చేస్తున్నాడు. ఈ వీడియోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే భారత జట్టులోకి పంత్ వస్తాడని అభిమానులు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో టీమిండియా సీనియర్ ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ ఇషాంత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇచ్చే ఐపిఎల్ సీజన్ నాటికి పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించి ఆడటం కష్టమేనని వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ వచ్చే ఐపిఎల్ సీజన్‌లో బరిలోకి దిగడం కష్టమే. ఎందుకంటే అతడికేమీ చిన్న గాయం కాలేదు. అదొక భారీ ప్రమాదం. అతడు కోలుకుని బ్యాటింగ్, వికెట్ కీపింగ్, పరుగెత్తడం అంతేలికేంకాదు. అయితే పంత్ రెండో సర్జరీకి వెళ్లకపోవడం మంచిదైంది. అలా జరిగి ఉంటే మరింత కాలం క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు కొద్దికొద్దిగా కోలుకుంటున్న పంత్ ప్రపంచకప్‌లో ఆడటం కష్టమే. వచ్చే ఏడాది జరగనున్న ఐపిఎల్ నాటికి ఫిట్‌నెస్ సాధిస్తే అద్భుతమే అవుతుంది అని ఇషాంత్ తెలిపాడు. రిషబ్‌పంత్ గాయపడటంతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను డేవిడ్ వార్నర్ నడిపించాడు. వార్నర్ ఫర్వాలేదనిపించినా ఆ జట్టు పేలవ ప్రదర్శనతో విమర్శలపాలైంది. దీంతో పాయింట్ల పట్టికలో ఢిల్లీ 9వ స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో వచ్చే ఏడాది కూడా పంత్ అందుబాటులోకి రాకపోతే ఢిల్లీకి కష్టాలు తప్పవు అంటూ అభిప్రాయడ్డాడు.

# ఇపిఎఫ్ఒ వడ్డీరేటు 8.15%

**న్యూఢిల్లీ, జులై 24:** ఉద్యోగుల నిధి ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీరేటు ఖరారైంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 8.15శాతం వడ్డీ ఇవ్వాలని సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ (సిబిటి) తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు ఇపిఎఫ్ఒ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీ ఇవ్వాలని ఈ యేడాది మార్చిలో ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ నిర్ణయం తీసుకుంది. 2021-22లో ఇచ్చిన 8.10శాతంతో పోలిస్తే ఇది 0.05శాతం అధికం. ఈ నిర్ణయాన్ని సిబిటి కేంద్ర ఆర్థిక శాఖకు పంపించింది. తాజాగా ఆర్థికశాఖ కూడా ఇందుకు అనుమతించడంతో వడ్డీరేటుపై ఇపిఎఫ్ఒ ప్రకటన చేసింది. కేంద్రం నుంచి ఆమోదం లభించడంతో ఇపిఎఫ్ఒ ఫీల్డ్ అధికారులు త్వరలోనే ఈ వడ్డీ మొత్తాన్ని కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. 2022 మార్చిలో ఇపిఎఫ్‌పై వడ్డీరేటును నాలుగు దశాబ్దాల కనిష్టస్థాయికి తగ్గించిన విషయం విదితమే. 8.5శాతంగా ఉన్న వడ్డీ రేటును 2021-22 యేడాదికి 8.1శాతానికి తగ్గించాఇంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం వడ్డీ ఇవ్వగా, ఆ తర్వాత 2021-22 యేడాదిదే అత్యంత తక్కువ వడ్డీరేటు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ వడ్డీరేటు 8.8శాతం ఉండగా, అప్పటి నుంచి ఒక్క యేడాది మినహా వడ్డీరేటు క్రమంగా తగ్గించారు. తాజాగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి వడ్డీరేటును స్వల్పంగా పెంచడం విశేషం.



# రుణ వసూళ్లలో సున్నితత్వం అవసరం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 24:** రుణాలు తిరిగి వసూలుచేసే విషయంలో రుణ గ్రహీతల పట్ల సున్నితంగా వ్యవహరించాలని బ్యాంకులకు సూచించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, ప్రైవేట్ రంగ బ్యాంకులకూ ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. పార్లమెంట్‌లో శూన్య గంటలో ఓ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు ఈ మేరకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. చిన్న మొత్తంలో రుణాలు తీసుకుని చెల్లించని వారి విషయంలో బ్యాంకులు కఠినంగా వ్యవహరిస్తున్నాయంటూ శివసేన ఎంపి ధైర్యశీల్ శంబాజీరావు లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో సమాధానం చెప్పాలన్నారు. దీనిపై మంత్రి కలగజేసుకుని ఇది చాలా సున్నితమైన అంశం. కొన్ని బ్యాంకులు రుణ వసూళ్ల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు అలా వ్యవహరించొద్దని చెప్పాం. రుణాన్ని తిరిగి వసూలు చేసే విషయంలో మానవత్వంతో సున్నితంగా వ్యవహరించాలని సూచించాం' అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవంత్ ఖరాడ్ సమాధానం ఇచ్చారు. రుణాలకు ఏ వడ్డీ విధించాలన్నది బ్యాంకు బోర్డులు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోబోదని చెప్పారు. పేదలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా పిఎం స్వనిధి యోజక పథకం కేంద్రం అమలుచేస్తోందని గుర్తు చేశారు.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, వడ్డీరేట్ల నిర్ణయంపై అంతర్జాతీయంగా కేంద్ర బ్యాంకులు ఈ వారంలోనే సమావేశం కానుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ముఖ్యంగా మన మార్కెట్లో ఐటిసి, రిలయన్స్, బ్యాంకు షేర్లలో అమ్మకాలు జోరందుకోవడంతో కూడా సూచీలు నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 299.48 పాయింట్లు క్షీణించి 66,384.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 72.65 పాయింట్లు క్షీణించి 19,672.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.82గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రాఅండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ వ్యాపార సంస్థ ఐటిసి తన హోటల్ వ్యాపారాన్ని వేరు చేస్తూ కొత్తగా ఐటిసి హోటల్స్ సంస్థను నెలకొల్పింది. ఈ మేరకు జులై 24 సోమవారం బోర్డు డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హోటళ్లు, హాస్పిటాలిటీ వ్యాపారాన్ని ఇకపై ఐటిసి హోటల్స్ లిమిటెడ్ పేరిట నిర్వహించనున్నారు. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా 70కిపైగా ప్రాంతాల్లో 120 హోటళ్లు ఉన్నాయి. వ్యాపార విభజన నేపథ్యంలో ఐటిసి షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

# పెరగనున్న నందిని పాల ధరలు

**బెంగళూరు, జులై 24:** కర్ణాటకలో పాల ధరలు ఆగస్టు 1 నుంచి పెరగనున్నాయి. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బృందం అండ్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మధ్య జరిగిన సమావేశం తర్వాత ప్రముఖ పాల బ్రాండ్ నందిని ధరలు లీటరుకు రూ.3 పెంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్పత్తి వ్యయం పెరుగుతున్న కారణంగా పాల ధరలను పెంచాల్సి వచ్చినట్లు కెఎంఎఫ్ ప్రతినిధి తెలిపారు. కెఎంఎఫ్ చైర్మన్ భీమా నాయక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రభుత్వానికి చేసిన అభ్యర్థనను ఆమోదించింది. కావున కొత్త ధరలు ఆగస్టు 1, 2023 నుంచి అమల్లోకి రానున్నాయి. ధరల పెరుగుదల కేవలం పాలకు మాత్రమే వర్తిస్తుందని, పెరుగు, ఇతర పాల పదార్థాలకు వర్తించే అవకాశం లేదని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో నందిని టోన్డ్ మిల్క్ ధర రూ.39గా ఉండగా, ఆగస్టునుంచి ఇది రూ.42కి చేరుతుంది. పాలపొడి ధరలు కూడా పెంచాలన్న బృందం విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలిసింది. ధరల పెరుగుదల వల్ల పాడి పరిశ్రమ కూడా అదనపు ఆదాయాన్ని పొందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా ఇది ప్రజలమీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందనేది తెలియాల్సి ఉంది.



# దివాలా కేసు ఎదుర్కొంటున్న కాఫీ డే

**బెంగళూరు, జులై 24:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ కాఫీ రిటైల్ చైన్ కేఫ్ కాఫీడే ఇబ్బందులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా సిద్ధార్థ కంపెనీ మరో చిక్కుల్లో పడింది. కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ పరిస్థితి 2019 నుంచి దిగజారింది. కేఫ్ కాఫీ డే చైన్ ఆపరేటర్ అయిన కాఫీ డే గ్లోబల్ కార్పొరేట్ దివాలా తీసినట్లుగా గత వారం అంగీకరించింది. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం ఇండస్ ఇండ్ బ్యాంకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేయడంతో ఇది జరిగినట్లు ఒక నివేదిక వెల్లడించింది. జనవరిలో సెబి నిధుల మళ్లింపుపై రూ.26 కోట్ల భారీ పెనాల్టీ విధించిన విషయం విదితమే. దివాలాకోర్టు బెంగళూరు బెంచ్ కార్పొరేట్ దివాలాకోసం కంపెనీని అంగీకరించింది. రెండు వారాల క్రితం కంపెనీ తన ఆర్థిక పరిస్థితి గురించి స్టాక్ మార్కెట్లకునివేదించింది. బ్యాంకులు, ఇతర రుణదాతలకు రూ.220,.48 కోట్లు బకాయిలు ఉన్నాయని పేర్కొంది. ఇందులో కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రూ.189.70 కోట్లు చెల్లించడంలో విఫలం కాగా, ఇదే సమయంలో కంపెనీ ఇప్పటి వరకు రూ.5.78 కోట్ల వడ్డీని చెల్లించలేకపోయింది. 2019లో దాని వ్యవస్థాపకుడు విజి సిద్ధార్థ మరణించినప్పటి నుంచి కంపెనీ ఇబ్బందుల్లో వ్యాపారాన్ని ముందుకు తీసుకెళుతోంది. అయినప్పటికీ కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఇప్పటికీ డిఫాల్ట్ నుంచి కోలుకోలేక పోయింది. తమ ఆస్తుల్లో కొన్నింటిని విక్రయించి రానున్న రోజుల్లో చెల్లింపులు చేస్తామని, బాకీ ఉన్న రుణాన్ని తగ్గించుకుంటామని కంపెనీ చెబుతోంది. అయితే దివాలాకు సంబంధించి ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.




# వాణిజ్యం

## జిఎంఆర్‌కు రూ.7,593కోట్ల స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ,జులై 24:** జిఎంఆర్ గ్రూప్‌నకు ఉత్తర ప్రదేశ్ నుంచి కీలక స్మార్ట్‌మీటర్ల ప్రాజెక్ట్ దక్కింది. జిఎంఆర్ పవర్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ అనుబంధ సంస్థ జిఎంఆర్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ రూ.7,593 కోట్ల విలువైన ఈ స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్‌ను దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల పునర్వ్యవస్థీకరణకార్యక్రమం కింద (ఆర్‌డిఎస్‌ఎస్) ఈ ప్రాజెక్ట్ లభించింది. ఇందులో భాగంగా మొత్తం 75.69 లక్షల ప్రీపెయిడ్ మీటర్లను జిఎంఆర్ గ్రూప్ అమర్చాల్సి ఉంటుంది. యుపిలోని దక్షిణాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్, పూర్వాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ డిస్కమ్‌ల పరిధిలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు జిఎంఆర్‌కు కాంట్రాక్టు దక్కింది. డిఎఫ్‌ఒఒటి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) ప్రాతిపాదికన ఈ ప్రాజెక్ట్ కింద వినియోగదారుల ఇళ్లకు ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లను అమర్చడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యతలు జిఎంఆర్ చూడాల్సి ఉంటుంది. ఈ రెండు డిస్కమ్‌ల పరిధిలో 22 జిల్లాలున్నాయి. అందులో వారణాసి, ప్రయగ్‌రాజ్, ఆగ్రా, మధుర, అలీగఢ్ వంటి కీలక ప్రదేశాలు ఉన్నాయి.

## మరో బ్యాంకు లైసెన్స్ రద్దు

**న్యూఢిల్లీ, జులై 24:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల మహారాష్ట్ర, కర్ణాటక బ్యాంకుల బ్యాంకింగ్ లైసెన్సులను రద్దు చేసినట్లు అధికారికంగా ప్రకటించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు తాజాగా ఉత్తరప్రదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న 'యునైటెడ్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంకు' లిమిటెడ్ బిజ్నోర్ లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది. నివేదిక ప్రకారం, 'యునైటెడ్ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ బిజ్నోర్' వద్ద తగినంత మూలధనం లేని కారణంగా లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు ప్రకటించింది. బ్యాంకు ప్రస్తుతం డిపాజిటర్లకు డబ్బు ఇచ్చే పరిస్థితిలో లేదని ఆర్‌బిఐ తెలిపింది. ఈ సమయంలో కస్టమర్లుతప్పకుండా ఆందోళన చెందే అవకాశం ఉంటుంది. కావున బ్యాంకింగ్ కార్యకలాపాలకు అనుమతిస్తే కస్టమర్ల మీద ప్రభావం చూపే అవకాశం లేదని సంబంధిత సంస్థ నివేదించింది. కాగా ఆర్‌బిఐ ఈ బ్యాంకులో ఎవరూ డిపాజిట్ చేయకూడదని సూచించింది. బ్యాంకు అందించిన డేటా ప్రకారం, ఇప్పటికి 99.98 శాతం మంది కస్టమర్లు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డిఐసిజిఐ) నుంచి తమ పూర్తి మొత్తం తీసుకునే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.